చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు







## నిత్యవసరాల ధరలను కట్టడి చేయాలి

ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

- వివరాలు 4 లో..

# కోర్టు తీర్పులను వక్రీకరించి గొడ్డలిపార్టీ కుట్రలు

- సుప్రీంకోర్టులో కూడా వారికి భంగపాటు తప్పలేదు
- విధ్వంసాలకు దిగి ఎన్నికలు అడ్డుకోవడమే వారి లక్ష్యం
- పొరుగు రాష్ట్రాల రౌడీలను తెప్పించి అల్లర్లు సృష్టించారు
- రాజకీయాల్లో జగన్‌లాంటి క్రిమినల్ లిటిగెంట్స్ ప్రమాదం
- వారి అరాచకాలను పార్టీ శ్రేణులు బలంగా తిప్పికొట్టాలి
- సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి
- చెప్పాం.. చేస్తున్నాం నినాదంతో ప్రజాక్షేత్రంలోకి వెళదాం
- రెబల్స్ పోటీ నుంచి తప్పుకోవాలి.. లేకుంటే సస్పెన్షన్ వేటు
- స్థానిక ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

2



విధ్వంసాలు సృష్టించి కోర్టులకు వెళ్లి స్థానిక ఎన్నికలను అడ్డు కోవడమే గొడ్డలి పార్టీ ఆలోచన అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టుకు వెళ్లినా వారి అభ్యర్థనను తిరస్కరించిందని తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై బుధవారం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోటీలో ఉన్న అభ్యర్థులతో సీఎం చంద్ర బాబు టెలికాన్ఫరెన్ నిర్వహించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై దిశా నిర్దేశం చేశారు. రాజకీయాల్లో జగన్‌లాంటి క్రిమినల్ లిటిగెంట్స్ ప్రమాదం. అలాంటి పాము రాజకీయంగా చచ్చేంత వరకూ పెద్ద కర్రతోనే కొట్టాలి. ఆ పార్టీ అరాచకాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చెప్పాం... చేస్తున్నాం ఇదీ స్థానిక ఎన్నికల్లో కూటమి నినాదం. ఇప్పటివరకు చేసిన సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రెబల్స్ నామినేషన్లను విత్ డ్రా చేయకుంటే పార్టీ నుంచి సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు.

## శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శం



- బాధితులకు భరోసాగా పోలీసు శాఖ నిలవాలి
- రాజకీయ ముసుగులో చేసే నేరాలపై ఉక్కుపాదం
- రప్పా రప్పా అంటూ రౌడీయిజం చేస్తే అణచివేయండి
- పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా నిలుస్తాం
- సంస్మరణ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ పోలీసు శాఖ దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాక్షించారు. మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించకూడదని, రాజకీయాలు నేరస్థులకు రక్షణ కల్పించకూడదని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే రౌడీలు, సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

5

### కలెక్టర్లు, ఎస్పీల నివేదికలు వచ్చాకే

## మున్సిపల్ ఎన్నికలపై ఉత్తర్వులు



- నేడు పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటాం
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ముందుకెళతాం
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ప్రకటన

8

## నామినేషన్ల గడువు పొడిగింపునకు సుప్రీంకోర్టు నిరాకరణ

- వైసీపీ పిటిషన్‌పై ఎస్ఈసీకి కీలక సూచనలు
- ఫిర్యాదు చేసిన చోట పరిశీలించి నిర్ణయం
- అభ్యర్థుల తుది జాబితా 25 వరకు వాయిదా
- 27న పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశం



7

### ఎస్ఈసీ నిర్ణయానికి

## కట్టుబడి ఉంటాం

8

- కూటమి పార్టీల తరపున ఉమ్మడి ప్రకటన
- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలే తమ అభిమతం
- కుట్రలతో ఎన్నికలు అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యం
- గత ప్రభుత్వంలో స్థానిక ఎన్నికల్లో ఏ విధంగా భయోత్పాతం సృష్టించారో ప్రజలందరూ చూశారు
- నాడు కేంద్రం ప్రత్యేక బలగాలతో భద్రత కల్పించింది
- నేడు ధర్మబద్ధంగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తుంటే... వైసీపీ వికృత రాజకీయం దమననీతికి నిదర్శనం



## మరోసారి బయటపడ్డ జగన్ క్రిమినల్ లిటిగెంట్ నైజం

- ఫేక్ సమాచారంతో వ్యవస్థలను తప్పుదారి పట్టిస్తోన్న వైసీపీ
- తానే విధ్వంసం సృష్టించి బాధితులుగా నమ్మించే ప్రయత్నం
- ఫిర్యాదు చేసిన 19 స్థానాలకు గాను మెజారిటీ మున్సిపాలిటీల్లో నామినేషన్లు దాఖలు చేసిన వైసీపీ

- వివరాలు 4 లో..

### సుప్రీంకోర్టు ఆదేశాలపై

## తాడేపల్లి ఫేక్ ఫ్యాక్టరీ ఫేక్ కథలు

- ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే పూర్తి అధికారం రాష్ట్ర ఎన్నికల అధికారిదేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది
- శాంతిభద్రతల సమస్య వల్ల నామినేషన్ వేయలేక పోయామని అందిన ఫిర్యాదులను పరిశీలించమన్న సుప్రీం
- ఫిర్యాదులపై కమిషన్ ఒక్కరోజులో నిర్ణయం తీసుకుని అవసరమైన చోట్ల ప్రక్రియను రెండు రోజులు పొడిగించవచ్చు
- సుప్రీంకోర్టు ప్రభుత్వంపై గానీ, కమిషన్‌పై గానీ ఎలాంటి ఆగ్రహం వ్యక్తం చేయలేదు, మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు
- 19 చోట్ల నామినేషన్లు వేయించాలని కోర్టు ఎక్కడా చెప్పలేదు.. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించమని మాత్రమే చెప్పింది

11

# కోర్టు తీర్పులను వక్రీకరించి గొడ్డలిపార్టీ కుట్రలు

- సుప్రీంకోర్టులో కూడా వారికి భంగపాటు తప్పలేదు
- విధ్వంసాలకు దిగి ఎన్నికలు అడ్డుకోవడమే వారి లక్ష్యం
- పొరుగు రాష్ట్రాల రౌడీలను తెప్పించి అల్లర్లు సృష్టించారు
- రాజకీయాల్లో జగన్‌లాంటి క్రిమినల్ లిటిగెంట్స్ ప్రమాదం
- వారి అరాచకాలను పార్టీ శ్రేణులు బలంగా తిప్పికొట్టాలి
- సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి
- చెప్పాం.. చేస్తున్నాం నినాదంతో ప్రజాక్షేత్రంలోకి వెళదాం
- రెబల్స్ పోటీ నుంచి తప్పుకోవాలి.. లేకుంటే సస్పెన్షన్ వేటు
- స్థానిక ఎన్నికలపై టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు




అమరావతి(చైతన్యరథం): విధ్వంసాలు సృష్టించి కోర్టులకు వెళ్లి స్థానికఎన్నికలను అడ్డుకోవడమే గొడ్డలి పార్టీలక్ష్యం అని సీఎం చంద్రబాబు విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై బుధవారం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోటీలో ఉన్న అభ్యర్థులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్ నిర్వహించారు. ప్రజల్లోకి వెళ్లి చేపట్టాల్సిన ప్రచారం, కూటమి పార్టీలతో సమన్వయం, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరు స్తున్నాం. చెప్పాం... చేస్తున్నాం. ఇదీ స్థానిక ఎన్నికల్లో కూటమి నినాదం. స్థానిక ఎన్నికల ద్వారా కూటమి పార్టీలు ప్రజల ఆశీర్వాదాన్ని మరోసారి పొందాలి. మనం ఇప్పటివరకు చేసిన సంక్షేమం-అభి వృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకోవాలి. టిక్కెట్లు దక్కించుకోలేని ఆశావహులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇస్తామని తెలిపారు. రెబల్స్ నామినేషన్లను విత్ డ్రా చేయకుంటే పార్టీ నుంచి సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు. జనసేన, బీజేపీ అధికా రిక అభ్యర్థులున్న చోట కూడా రెబల్స్ ఉండకుండా చూసుకోవాలి. మిత్రధర్మాన్ని పాటించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు సాఫీగా జరిగేలా చూడండి. మంచి అభ్యర్థులను... ప్రజలకు సేవ చేసే వారిని అభ్యర్థులుగా ఎంపిక చేయాలని కోరారు.

### ఎన్నికలు అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీ కుట్రలు

ప్రజాక్షేత్రంలోనూ...న్యాయస్థానాల్లోనూ గొడ్డలి పార్టీకి భంగ పాటు తప్పదు. ప్రజాస్వామ్యంపై గొడ్డలి పార్టీకి ఎలాంటి నమ్మకం లేదు. ఆ పార్టీది గొడ్డలిస్వామ్యమని చరిత్ర చెబుతోంది. 2019 ఎన్నికల్లో సింపతీ కోసం సొంత బాబాయ్ వైఎస్ వివేకాను బలి తీసుకున్నారు. సింపతీతో గెలుపొందారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ చేసిన అరాచకాలు ప్రజలందరికీ తెలుసు. నాడు ఆ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అధికారాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేసిందో అందరూ చూశారు. గొడ్డలి పార్టీ చేసిన పాపాలకు ప్రజలు కఠిన శిక్ష విధించారు. ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా 11 సీట్లతో సరిపెట్టారు. అధికారం కోల్పోయినప్పటి నుంచి అభివృ ద్దిని, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు తొలిరోజు నుంచి పని చేస్తూనే ఉంది. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల రిక్రూట్‌మెంట్ చేయాల నుకుంటే... దాన్ని అడ్డుకుంటూ 300 కేసులు వేశారు. అయినా దాన్ని ఛేదించి అద్భుతంగా డీఎస్సీని నిర్వహించాం. నిరుద్యో గులకు ఉద్యోగాలిచ్చాం. స్థానిక ఎన్నికల ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుంది. అయితే ఈ ఎన్నికల్లో గొడ్డలి పార్టీకి అభ్యర్థులే దొరకలేదు. అసలే ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయి దారుణ పరిస్థితుల్లో ఉన్న ఆ పార్టీ స్థానిక ఎన్నికల్లో ఓడిపోతే ఉనికే ఉండదు. ఆ భయంతో స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు 60 కేసులు వేసింది. బీసీ రిజర్వేషన్లు, ఎస్ఐఆర్ అంటూ కేసులేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నా... మనం వీలైనంత మేర న్యాయం చేయగలిగాం.. కానీ ఎన్నికలను ఆపలేకపోయారు. దీంతో ఎన్నిక లను అడ్డుకోవడానికి విధ్వంసాలకు దిగి రాష్ట్రవ్యాప్తంగా జరిగా యని ఫేక్ ప్రచారం చేసింది. వైసీపీ ఫిర్యాదు చేసిన 19 మున్సి పాలిటీల్లో 8 ఉమ్మడి కడప జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలే ఉన్నాయి. ఉమ్మడి కడప జిల్లాలో స్థానిక ఎన్నికలను అడ్డుకునేలా వైసీపీ కుట్రలు పన్నుతుందని ముందుగానే ఊహించాం. ఉమ్మడి కడప జిల్లా పరిధిలోని రాజంపేట, ఎర్రగుంట్ల, కడప, రాయచోటి, కమలాపురం, పులివెందుల, అలాగే ప్రొద్దుటూరు, మైదుకూరు ప్రాంతాలతో పుంగనూరు పుడింగి ప్రాతినిధ్యమున్న చోట్ల అలజ డులు సృష్టించింది. ఇదే అంశాన్ని బూచిగా చూపి స్థానిక ఎన్నిక లను అడ్డుకునేందుకు గొడ్డలి పార్టీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. అయితే సుప్రీంకోర్టు కూడా వారి అభ్యర్థనను తిరస్కరించింది. వారి అభ్యర్థనను కొన్ని ప్రాంతాలకే పరిమితం చేసింది. నామినేష న్ల విషయంలో నిర్ణయాధికారాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘానికే వది లేసింది. ఇలా ఉంటుంది గొడ్డలి పార్టీ తీరు అని ఎద్దేవా చేశారు.

### రాజకీయంగా చచ్చే వరకూ పెద్ద కర్రతోనే కొట్టాలి

ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడానికి... అభివృద్ధిని ఆపడానికి చేయాల్సిన పనులు చేస్తున్నారు.. కేసులతో బ్రేకులేస్తున్నారు. అమ రావతి, పోలవరం సహా వివిధ అంశాల్లో గొడ్డలి పార్టీ వైఖరి ఇప్పటికే తేటతెల్లంగా కన్పించింది. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందు కు కోర్టు కేసులతో బ్రేకులేసే మనస్తత్వమని జగన్ ఇప్పటికే చాటు కున్నాడు. తన సొంత వ్యవహారాల్లో కూడా జగన్ ఇదే స్ట్రాటజీని ఫాలో అయ్యాడు. ఇలాగే ప్రవర్తిస్తున్నాడు. అక్రమాస్తుల కేసులో విచారణ ముందుకు సాగకుండా కోర్టుల్లో రకరకాల పిటిషన్లు వేసి అడ్డుకున్నాడు. వివేకా హత్య కేసు సాగకుండా చెల్లి మీద ఆరోప ణలు చేయడమే కాకుండా సీబీఐ అధికారుల మీద కోర్టులకు వెళ్లారు. చివరికి తన సొంత చెల్లి షర్మిలతో ఆస్తి తగాదాలు వస్తే... దానిమీద కూడా ఎన్‌సీఎల్‌టీకి వెళ్లి ఆమెను రోడ్డున పడేశాడు. ఇప్పుడు మేనకోడలు పెళ్లి చేసుకోవడానికీ వీల్లేని విధంగా వ్య వహరించి అత్యంత క్రూరంగా వ్యవహరించారు. ఇలాంటి దుర్మార్గు డు ఐదేళ్లు సీఎంగా పని చేశాడంటేనే జుగుప్స కలుగుతుంది. అందుకే ఆ పాము రాజకీయంగా చచ్చేంత వరకూ పెద్ద కర్రతోనే కొట్టాలి. అందుకే స్థానిక ఎన్నికల్లో గొడ్డలి పార్టీ అరాచకాలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు బలంగా తిప్పి కొట్టాయి. రాజంపేట, ఎర్రగుంట్ల, కడప, రాయచోటి, కమలా పురం, పులివెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరుల్లో చెక్ చెప్పాం. దశాబ్దాలుగా పులి వెందుల సహా వివిధ ప్రాంతాల్లో జగన్ సహా ఆ పార్టీ నేతల అరాచకాలను ప్రతిఘటిస్తున్నామని తెలిపారు.

### పులివెందుల పునాదులు కదులుతున్నాయి

పునాదులుకదులుతుండడంతో జగన్ బెంగళూరు నుంచి పులివెందులకు పరుగులు పెట్టాడు. ఉమ్మడి కడప స్థానిక ఎన్నికల్లో పోటీకి నిరాకరిస్తున్న వైసీపీ ద్వితీయ శ్రేణి నేతలతో మంతనాలు జరపుతున్నాడు. ఉనికిని కాపాడుకోవడానికి... పట్టు ఉందని చెప్పుకోవ డానికి.. జగన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడు. దాంట్లో భాగంగానే పొరుగు రాష్ట్రాల రౌడీలతో ఈ విధ్వంసాలు... కేసులు... గొడవలు.. అల్లర్లు చేయిస్తు న్నాడు. జగన్‌కు.. గొడ్డలి పార్టీకి ప్రజలు బెదిరే రోజు లు పోయాయి... 30 ఏళ్ల తర్వాత పులివెందులలో ప్రజలకు స్వేచ్ఛ లభించింది. పులివెందులలో ప్రజా స్వామ్య పునరుద్ధరణ ఎప్పుడైతే జరిగిందో... జగన్ అరాచక సామ్రాజ్య పునాదులు కదిలాయి. ఇది ప్రజ లకు అర్థమైంది...గొడ్డలి పార్టీ నేతలకూ అర్థమైంది... స్థానిక ఎన్నికల ఫలితంతో అది మళ్లీ నిరూపితం కాబోతోందని స్పష్టం చేశారు.

---

## అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో భద్రపరచాలి

### బ్యాలెట్ బాక్సులపై ఎస్ఈసీ మార్గదర్శకాలు




అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సుల భద్రతపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలకమార్గదర్శకాలు జారీచేసింది. బ్యాలెట్ బాక్సులను అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచాలని స్పష్టంచేసింది.స్ట్రాంగ్‌రూమ్‌ల తాళాలకు అభ్యర్థులులేదా వారి ప్రతినిధులు సొంత సీల్స్‌వేసుకునే అవకాశం కల్పించింది. భద్రతను మరింతపటిష్టం చేసేందుకుడబుల్ లాక్‌విధానాన్ని అమలుచేయాలని సూచించి ంది. రెండుతాళాలను వేర్వేరు అధికారుల వద్దఉంచేలా ఏర్పాట్లుచేయనున్నారు. స్ట్రాంగ్ రూమ్‌లకు లోపలివలయంలో రాష్ట్రసాయుధ పోలీసులు,బయటి వలయంలో సివిల్‌పోలీ సులతో రెండంచెల భద్రత కల్పించనున్నా రు. బ్యాలెట్ బాక్సుల భద్రతపై ఎలాంటి అను మానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూమ్‌ల లోపల,ప్రవేశద్వారాల వద్ద, పరిసర ప్రాంతాల్లో 24గంటలపాటు సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయనున్నారు. స్ట్రాంగ్ రూమ్‌కు 100మీటర్ల పరిధిలో సీసీటీవీ ఫుటేజీను నిరంతరంపర్య వేక్షించేలా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. అభ్యర్థులు, వారి ప్రతినిధులు అక్కడినుంచి భద్రతా ఏర్పాట్లను పర్య వేక్షించుకోవచ్చు. స్ట్రాంగ్ రూమ్‌లను తెరవ డం,మూసివేయడం వంటిప్రక్రియలను అభ్య ర్థులులేదా వారిప్రతి నిధుల సమక్షంలోనే వీడియోగ్రఫీ రికార్డింగ్‌తో నిర్వహించాలి. విద్యుత్‌సరఫరాలో అంతరాయంకలగకుండా జనరేటర్లు,ఇన్వర్టర్లను సిద్ధంగాఉంచాలని సూచించింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శ కతను పెంచడం,బ్యాలెట్‌బాక్సుల భద్రతపై విశ్వాసం కల్పించడం ఈమార్గదర్శకాల ప్రధాన ఉద్దేశం.

## ఏపీ ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

## 2 గుర్తులను ఫ్రీజ్ చేస్తూ ఆదేశాలు



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో స్థానికసంస్థల ఎన్నికల ప్రక్రియ మొద లైన నేపథ్యంలో గుర్తులకు సంబంధించి ఎన్నికల సంఘం కీలకనిర్ణయం తీసు కుంది. గుర్తుల జాబితా నుంచి 'బకెట్', 'పెన్ స్టాండ్' గుర్తులను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. 'బకెట్', 'పెన్ స్టాండ్' గుర్తులు జనసేన అభ్యర్థుల గుర్తుల ను పోలి ఉండడంతో ఓటర్లు ఎటువంటి సంశయానికి లోనుకాకుండా ఉండేందుకు వీలుగా ఈ గుర్తులను ఎన్నికల గుర్తుల జాబితా నుంచి తొలగి స్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి వెల్లడించారు. ఈ మేరకు స్వతంత్ర అభ్యర్థులకు కేటా యించే ఉచిత గుర్తుల జాబితా నుంచి 'బకెట్', 'పెన్ స్టాండ్' గుర్తులను ఫ్రీజ్‌చేయనున్నట్లు తెలిపారు. ఇకపై ఎన్నికల్లో పోటీ చేసే ఏ అభ్యర్థికీ ఈ రెండు గుర్తులను కేటాయించ కూడ దని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

### ఈ పత్రాలు లేకున్నా నామినేషన్ దాఖలు

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కీలక విషయం వెల్లడిం చింది. నామినేషన్ దాఖలుచేసే సమయంలో కొన్ని పత్రాలు అవసరం లేదని ఎస్ఈసీ తెలిపింది. నామినేషన్లకు ఎన్‌వోసీ, నో డ్యూ సర్టి ఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొంది. మిగతా పత్రాలు మాత్రం ఇస్తే చాలని వివరించింది. ఎన్‌వోసీ కోసం నామినేషన్ ఆపొద్దని ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఎన్‌వోసీ నిబంధన.. స్థానిక సంస్థల ఎన్నికల చట్టంలో లేదని స్పష్టం చేసింది.

## విజయనగరం మున్సిపల్ ఎన్నికల రీ షెడ్యూల్

అమరావతి(చైతన్యరథం): విజయనగరం నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ తేదీని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) రీ-షెడ్యూల్ చేసింది. అక్టోబరు 28న జరగా ల్సిన పోలింగ్‌ను అక్టోబరు 29 గురువారానికి మార్చింది. ఆ రోజు ఉదయం 7నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల పోలింగ్ జరగ నుందని స్పష్టం చేసింది. రాష్ట్ర పండుగ విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతర (సిరి మాను ఉత్సవం) కారణంగా పోలింగ్ తేదీని మార్చినట్లు ఎస్ఈసీ వివరణ ఇచ్చింది. అక్టోబరు 26తొలేళ్ల ఉత్సవం, 27న సిరిమాను ఉత్సవానికి 4 నుంచి 5 లక్షల మంది భక్తులు వస్తారని జిల్లా యంత్రాంగం అంచనా వేస్తోంది. దీంతో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు, పండుగ బందోబస్తుకు సిబ్బందిని కేటా యించాల్సిన పరిస్థితి ఉందని ఎస్ఈసీకి వివరించింది. దాంతో ఎన్నికలను రీ షెడ్యూల్ చేసింది. ఇక అక్టోబరు 30న ఉదయం 8గంటల నుంచి యథా తథంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇక అవసరమైతే అక్టోబరు 30న రీ పోలింగ్ అవసరమైతే ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే అవకాశం ఉందని పేర్కొంది. అవి పూర్తయ్యే వరకు ఎన్నికల ఫలితాలు ప్రకటించకూడదని జిల్లా ఎన్నికల అధికారికి ఎస్ఈసీ స్పష్టంగా ఆదేశించింది. ఇతర పట్టణ స్థానిక సంస్థలతో పాటే అక్టోబరు 26న సాయంత్రం 5 గంటలకు విజయనగరం లోనూ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి తెరపడనుంది.

# జగనాసుర రక్తచరిత్ర



జాతరలో దున్నపోతులు, పొట్టేళ్లను నరికినట్టు... ఎన్నికల్లో ప్రత్యర్థులను కత్తులు, గొడ్డళ్లతో నరకడమే తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖర్‌రెడ్డి నుంచి జగన్‌రెడ్డి తీసుకున్న రాజకీయ వారసత్వం. మనకు బలం లేనప్పుడు భయపెట్టి, బెదిరించి, రిగ్గింగులు చేసి గెలవాలనేది రాజారెడ్డి రాజ్యాంగంలోని ముఖ్య సూత్రం. నాడు రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన ప్రతి ఎన్నికలో ఇదే అమలు చేశాడు. నేడు ఆ విధానాన్నే నమ్ముకుని జగన్‌రెడ్డి విధ్వంసాలు సృష్టిస్తున్నాడు. తాజాగా రాష్ట్రంలో జరుతున్న అల్లర్లను చూస్తే జగన్ అమలు చేస్తున్న విధానం అర్థమవుతుంది. బలం లేదు.. బరిలో నిలబడే అభ్యర్థి లేడు..ప్రజా బలం అంతకన్నా లేదు. ఇకేం చేస్తాడు కొడతారు కొట్టించుకుందాం అనే మాట్లాడుతాడు. తాత రాజారెడ్డి కాలం నుంచి నేటి వరకు ఎన్నికల సందర్భాల్లో జరిగిన కొన్ని ముఖ్యమైన సంఘటనలు.

- 1970, పులివెందుల పంచాయతీ ఎన్నికల సమయంలో రాజారెడ్డి ఘర్షణలు చేయడంతో పరిస్థితి అదుపు తప్పింది. పోలీ సులు కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో కొంతమంది మరణిం చారు.
- 1989, చిన్నముడియంలో ఓటు వేసి తిరిగి వస్తున్న ఎల్.వెంకట రమణారెడ్డిపై అక్రమ తుపాకులతో కాల్పులు జరిపి హత్య చేశారు. ఈ ఘటనకు వై.ఎస్.రాజారెడ్డి సహా పలువురిపై కేసు నమోదైంది.
- 1989 ఎన్నికలో జరిగిన అవమానానికి ప్రతీకారంగా గుండ్లకుంట శివారెడ్డిని హత్య చేయించారు.
- 1994, ధర్మవరం అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గుత్తా వెంకట నాయుడును పోటీ నుంచి తప్పుకోవాలని వై.ఎస్. రాజారెడ్డి బెదిరించారు. ఆయన తప్పుకోకపోవడంతో సూరీడు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.
- 1995, వేంపల్లి మండల పరిషత్ ఎన్నికల్లో పోలింగ్ బూత్ నుంచి టీడీపీ ఏజెంట్లపై దాడి చేశారు. తుపాకీ కాల్పులు జరిగ్గా నీలం సుబ్బన్న (52) మరణించారు. ఈ కేసులో వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రధాన నిందితుడు.
- 1996, లోక్‌సభ ఎన్నికల్లో లింగాల మండలం కర్ణ పాపాయపల్లెలో రిగ్గింగ్ చేశారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ తరపున వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, టీడీపీ తరపున కందుల రాజమోహన రెడ్డి పోటీ చేశారు. బోగస్ ఓటింగ్, ఎన్నికల అధికారులపై ఒత్తిడి తెచ్చి పోలింగ్ ఏజెంట్లను అడ్డుకుని వైఎస్ కెరీర్‌లోనే అత్యంత తక్కువ మెజారిటీ 5,445 ఓట్లతో విజయం సాధించారు.
- 2005, వేల్పుల సహకార సంఘ ఎన్నికలలో నామినేష న్లు వేయడానికి వెళు తున్న టీడీపీ నాయకులపై దాడికి యత్నించారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు గజ్జెల గంగిరెడ్డి, చప్పిడి రామకృష్ణారెడ్డి మరణించారు. ఆ హత్యలకు టీడీపీ నాయకులపై కేసు పెట్టి వేధించారు. టీడీపీ నాయకులు సతీష్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డిని ఆయుధాలతో వెంబడించారు. వారు తప్పించుకోగా.. రాంగోపాల్‌రెడ్డి ఇంటిని డైనమైట్లతో పేల్చి ఆస్తులు దోచుకున్నారు. నాగవర్ధన్‌రెడ్డి ఇంటిని దోచుకుని తగలబెట్టారు. టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి నిప్పంటించారు.
- 2019 ఎన్నికలకు ముందు రాజకీయ అడ్డంకిగా భావిం చి వై.ఎస్.వివేకానందరెడ్డిని హత్య చేయించారు. ఆ నిందను బీటెక్ రవిపై మోపేందుకు ప్రయత్నించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ చంద్రబాబు ఈ హత్య చేయించాడని ప్రచారం చేశారు.
- 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలు చేసుకునేం దుకు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. అరెస్టులు చేశారు. కిడ్నాపులు చేశారు. దాడులకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల కౌంటింగ్ కేంద్రాలపై దాడులు చేశారు. బ్యాలెట్ పేపర్లు ఎత్తుకెళ్లారు. రిగ్గింగులు చేసి ఓట్లు గుద్దుకున్నారు. టీడీపీ నాయకులకు చెందిన వరికుప్పలు తగల బెట్టి ఆస్తులు కూడా ధ్వంసం చేశారు. టీడీపీ కార్యాలయాలను ధ్వంసం చేశారు.
- 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మే 13న పల్నాడు, మాచర్ల, గురజాల, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు తదితర ప్రాంతాల్లో టీడీపీ శ్రేణులపై దాడులు చేశారు. వాహనాల ధ్వంసం, పోలింగ్‌కు ఆటంకం కలిగించారు. ఈవీఎంలు ధ్వంసం చేశారు. ఓటర్లపై చేయిచేసుకున్నారు.
- 2026 స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించ లేమని తెలిసి పుంగనూరు, రాయచోటి, తిరుపతి, పులివెందుల, దర్శి, తాడిపత్రిలో అల్లర్లు సృష్టించారు. నామినేషన్ల సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి భారీగా అనుచర ఘనంతో ర్యాలీలు నిర్వహిస్తూ పోలీసుల విధులకు ఆటంకం కలిగించారు. టీడీపీ శ్రేణులపై, పోలీస్ అధికారులపై దాడులు చేశారు. పోలీస్ వాహ నాలకు నిప్పటించి ధ్వంసం చేశారు. తమిళనాడు, కర్నాటక, పంజాబ్ రాష్ట్రాలను నుంచి గుండాలు, రౌడీలను తీసుకువచ్చి రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయనే సందేశాన్ని జాతీయ స్థాయిలో ప్రచారం చేసేలా కుట్రలు పన్నారు.

**కరెంట్ అనాలిసిస్**
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

- ప్రవీణ్ బోయ, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# నిత్యవసరాల ధరలను కట్టడి చేయాలి

- పండుగల వేళల్లోనూ ఫైన్ రకం బియ్యం
- పీఎం సూర్యఘర్ కనెక్షన్లు మరింత వేగవంతం
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి(చైతన్యరథం): ఎల్‌నినో ప్రభావంతో దేశ వ్యాప్తంగా ధరల పెరుగుదల కన్పిస్తోందని... ఆ ప్రభావం నిత్యవసరాలపై పడకుండా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్టీజీఎస్ సమీక్షలో భాగంగా వివిధ శాఖల పనితీరుపై బుధవారం సమీక్ష నిర్వహించారు. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బియ్యం, కందిపప్పు, ఉల్లి, వంటనూనె, పంచదార వంటి నిత్యవసరాల ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుబజార్లలో ప్రభుత్వం తరపున అందిస్తున్న బియ్యం అమ్మకాలపై ఆరా తీశారు. ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని... కొనుగోళ్లు బాగా జరుగుతున్నాయని అధికారులు వివరించారు. అలాగే దీపావళి, సంక్రాంతి వంటి పండుగల సమయంలో కూడా రైతుబజార్లలో తక్కువ ధరకు ఫైన్ రకం బియ్యాన్ని అందుబటులో ఉంచే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. అలాగే ఉల్లిపాయల సరఫరాను మరింత పెంచి సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



పీఎం సూర్యఘర్ కింద ఇళ్లపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటులో మరింత పురోగతి సాధించాలని, ప్రస్తుతం జాతీయ స్థాయిలో నాలుగో స్థానంలో ఉన్నామని... దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలన్నారు. లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇంకా తొమ్మిది లక్షల కనెక్షన్లను ఏర్పాటుచేయాలని... వీటిని వీలైనంత త్వరగా ఏర్పాటుచేసేలా కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. ఇసుక సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసు కోవాలని పాలనలో టెక్నాలజీని పూర్తిగా ఉపయోగిం చుకుని ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తక్షణమే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో మరింత మెరుగ్గా పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయిప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చెప్పాం... చేస్తున్నాం...



అభివృద్ధి- సంక్షేమం - సామాజిక న్యాయం - సుపరిపాలనకి చిరునామాగా చంద్రన్న సారథ్యంలో కూటమి ప్రభుత్వం

1. సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ - ఇప్పటికే రూ.లక్షా 50 వేల కోట్ల పంపిణీ
2. 26 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ - 20 లక్షల ఉద్యోగ అవకాశాలు
3. 34 శాతం పైగా బీసీలకు రిజర్వేషన్లు - సామరస్యం గా ఎస్సీ వర్గీకరణ - జీఓ 3 కన్నా ఆదివాసీ గిరిజనులకు మెరుగైన రిజర్వేషన్లు- మైనార్టీలకు 10 మున్సిపల్ ఛైర్మన్లు - మహిళలకు 60 శాతం పైగా మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు
4. పోలవరం - నదుల అనుసంధానంతో ఎల్‌నినో తీవ్రత తగ్గింపు - జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో ఇంటిం టికీ స్వచ్ఛమైన కొళాయి నీరు-అమృత్ ద్వారా పట్టణాల్లో ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్లు
5. సంపద సృష్టి - ఉద్యోగాలు - ఉపాధి కల్పనకు కేంద్రంగా ప్రజారాజధాని అమరావతి
6. విద్య, వైద్యరంగాల్లో విశేష సేవలు - ప్రగతి
7. శాంతిభద్రతల పరిరక్షణతో ప్రజల ధన, మాన, ప్రాణా లకు రక్షణ - డ్రగ్స్, గంజాపై ఉక్కుపాదం
8. శరవేగంగా రోడ్లు- పోర్టులు- ఎయిర్‌పోర్టులు- రైల్వే లైన్లు- గృహ నిర్మాణాలు
9. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు- కోస్తా అభివృద్ధికి కొత్త పుంతలు- రాయలసీమ రైజింగ్ (రూ.లక్ష కోట్లతో ఉద్యానవన హబ్)




### మరోసారి బయటపడ్డ

## జగన్ క్రిమినల్ లిటిగెంట్ నైజం

- ఫేక్ సమాచారంతో వ్యవస్థలను తప్పుదారి పట్టిస్తోన్న వైసీపీ
- తానే విధ్వంసం సృష్టించి బాధితులుగా నమ్మించే ప్రయత్నం
- ఫిర్యాదు చేసిన 19 స్థానాలకు గాను మెజారిటీ మున్సిపాలిటీల్లో నామినేషన్లు దాఖలు చేసిన వైసీపీ



- ఓటమి భయంతో ఎన్నికలకు దూరంగా ఉన్న మున్సిపాలిటీల్లోనూ హింస జరిగిందంటూ వక్రీకరణ
- నామినేషన్ల సమయాన్ని పొడిగించాలంటూ కోర్టుకు వైసీపీ ఇచ్చిన పిటిషన్‌లో 19 మున్సిపాలిటీల్లో 11 మున్సిపాలిటీల్లో నామినేషన్లు దాఖలు చేసిన వైసీపీ మేయర్, ఛైర్మన్ అభ్యర్థులు
- తిరుపతి, కడప కార్పొరేషన్లలో మేయర్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసిన వైసీపీ
- జమ్మలమడుగు, తాడిపత్రి, కనిగిరి, ప్రొద్దుటూరు, బద్వేల్, పులివెందుల, రాజంపేట, గుత్తి, దాచేపల్లి మున్సిపాలిటీలకు ఛైర్మన్ స్థానాలకు నామినేషన్లు వేసిన వైసీపీ
- 19 మున్సిపాలిటీలకు గానూ 13 మున్సిపాలిటీల్లో వార్డులకు నామినేషన్ల వేసిన వైసీపీ అభ్యర్థులు





టీడీపీ నేత కారుకు నిప్పు

- జమ్మలమడుగులో 32 వార్డులకు గాను 31, తాడిపత్రిలో 48 వార్డులకు 43, కనిగిరిలో 32 వార్డులకు 26, ప్రొద్దుటూరులో 52 వార్డులకు 38 వార్డుల్లో, బద్వేలులో 40 వార్డులకు 27, పులివెందులలో 40 వార్డులకు 20 వార్డుల్లో, తిరుపతి కార్పొరేష న్లలో 66 డివిజన్లకు 47 డివిజన్లకు వైసీపీ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు
- మైదుకూరు మున్సిపాలిటీలో నామినేషన్ పత్రాలను గుర్తుతెలియని వ్యక్తులు చించేయడంతో ఇప్పటికే ఎన్నికను వాయిదా వేసిన ఎస్‌ఈసీ
- కమలాపురం, యర్రగుంట్ల, గుత్తి, పిడుగురాళ్ల, గురజాల, దాచేపల్లి మున్సిపాలిటీల్లో పోటీకి ముందుకురాని వైసీపీ
- 6 మున్సిపాలిటీల్లో హింసాత్మక ఘటనలు లేకుండానే సాఫీగా జరిగిన నామినేషన్ల ప్రక్రియ
- పుంగనూరు, దర్శి, రాయచోటి, పులివెందుల, కడప మున్సిపాలిటీల్లో దాడులు, దౌర్జన్యాలకు పాల్పడిన వైసీపీ.
- పుంగనూరులో స్వయంగా ఎంపీ మిథున్‌రెడ్డి నేతృత్వంలో దాడులు
- రాయచోటిలో పంజాబ్ నుంచి మారణాయుధాలతో కూడిన అంతర్రాష్ట్ర ముఠాలను దించిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి
- దర్శిలో ఎస్‌ఐ తల పగలగొట్టిన వైసీపీ శ్రేణులు
- పులివెందులలో ఎంపీ అవినాష్‌రెడ్డి సారథ్యంలో పోలీసులపై రాళ్లదాడికి పాల్పడ్డ వైసీపీ
- కొన్ని మున్సిపాలిటీల్లో ఛైర్మన్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసిన వార్డులకు నామినేషన్లు వేయకుండా కూటమి ప్రభుత్వంపై వైసీపీ అర్థం లేని విమర్శలు
- ఓటమి భయంతో విధ్వంసం సృష్టించిన వైసీపీనే కోర్టుకు వెళ్లి డ్రామాలు చేస్తోందని నిర్ధారణ



- గురజాల మాల్యాద్రి,
ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

చైతన్యరథం

# శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శం

- బాధితులకు భరోసాగా పోలీసు శాఖ నిలవాలి
- రాజకీయ ముసుగులో చేసే నేరాలపై ఉక్కుపాదం
- రప్పా రప్పా అంటూ రౌడీయిజం చేస్తే అణచివేయండి
- పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా నిలుస్తాం
- సంస్మరణ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



మంగళగిరి(చైతన్యరథం): శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ పోలీసు శాఖ దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాక్షించారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలి.. బాధితులకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ ప్రతిఒక్కరూ ప్రశాంతంగా జీవనం సాగించే పరిస్థితులు కల్పించాలని పోలీస్ శాఖకు సూచించారు. మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమర వీరులకు నివాళులర్పించారు. అనంతరం పోలీసులను ఉద్దేశించి ప్రసంగించారు. ఖాకీ అంటే బాధ్యత.. పోలీసు అంటే భరోసా అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి పోలీసులే ధైర్యం, స్థైర్యమని పేర్కొన్నారు. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ముందుగా గుర్తుకొచ్చేది పోలీసులేనని చెప్పారు. ప్రజల ఇళ్లలో పండుగ వెలుగులు నింపేందుకు పోలీసులు తమ కుటుంబాల పండుగలకు దూరమవుతున్నారని తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆల యంలో శరన్నవరాత్రులు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దసరా ఉత్సవాలను అత్యంత ప్రశాం తంగా ప్రజలు నిర్వహించు కోవటంలో పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959 అక్టోబరు 21న లడఖ్ లో చైనా సైనికుల దాడిని తిప్పికొడుతూ 10 మంది పోలీసులు వీరమరణం పొందారని, వారి త్యాగానికి గుర్తుగా ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా నిర్వహిస్తున్నా మని తెలిపారు. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం కేవలం సానుభూతి కాదని, సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

## శాంతిభద్రతలతోనే పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్ పోలీసులకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడంలో, నక్సలిజాన్ని ఎదుర్కోవడంలో, మత కలహాలను అరికట్టడంలో పోలీసులు అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారని గుర్తుచేశారు. శాంతిభద్రతలు, అభివృద్ధి, ఉపాధి, ప్రజల సుఖసంతోషాలు పరస్పరం ముడిపడి ఉన్నాయని చెప్పారు. భద్రతపై నమ్మకం ఉన్న ప్రాంతాలకే పెట్టుబడులు వస్తాయని, పరిశ్రమలు ఏర్పాటై ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. అందుకే తాను అధికారంలో ఉన్నప్పుడల్లా శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. ఇటీవల ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దేశ భద్రతకు భంగం కలిగించే కుట్రలను ఛేదించి పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచిందని అభినందించారు. పోలీసు విధుల్లో ధైర్యంతో పాటు మానవత్వం కూడా అవసరమని సూచించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ప్రతిఒక్కరూ తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో వస్తారు.. కొందరు భయం, మరికొందరు కన్నీళ్లతో వస్తారని చెప్పారు. వారి సమస్యలను సానుభూతితో విని గౌరవంగా వ్యవహరించి సత్వర పరిష్కారం చూపాలని కోరారు. పోలీసుల తక్షణ స్పందన ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించకూడదని, రాజకీయాలు నేరస్థులకు రక్షణ కల్పించకూడదని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే రౌడీలు, సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారి పై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తం

నేరాలకు పాల్పడే పద్ధతులు మారుతున్నందున దర్యాప్తు విధానాల్లోనూ మార్పులు రావాలని సూచించారు. ఒక్క ఫోన్‌కాల్, లింక్, సందేశంతో జీవితకాలం కష్టపడి సంపాదించిన సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకున్న వారు సైతం ఈ మోసాలకు బలి అవుతున్నారని తెలిపారు. నేరాలను ఛేదించడం పోలీసుల సమర్థతకు నిదర్శనమైతే, అవి జరగకుండా నివారించడం అత్యుత్తమ పోలిసింగ్‌కు నిదర్శనమని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను గుర్తించ డంతో పాటు డేటా విశ్లేషణతో వాటి వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీయాలని సూచించారు. డ్రోన్ల వినియోగాన్ని నిఘా సహా వివిధ అవసరాలకు విస్త రించాలని చెప్పారు. ఏఐ లాంటి సాంకేతి కతను ఉప యోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో ఏపీ పోలీసులే అగ్రగాములనే గుర్తింపు దేశవ్యాప్తంగా రావాలని ఆకాంక్షించారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్య సాధన లో పోలీసుల పాత్రకీలకమని పేర్కొన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్‌బృందం చేస్తున్న కృషిని అభినందించారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా మహిళలకు భద్రత కల్పించలేకపోతే ప్రయోజనం లేదని అన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే నేరస్థులు భయపడే పరిస్థితి తీసుకురావాలని సూచించారు.

## పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలని చెప్పారు. తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని, శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పోలీసుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని హామీ ఇచ్చారు. అమరుల త్యాగాలకు ఘనమైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తదితరులు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం షహీద్ పుస్తక్ టోలీ, అమరులు వారు పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు సంస్మరణ నిధికి సీఎం విరాళం అందించారు. పోలీసు శాఖలోని వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించి ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ పరికరాలు, ఆక్టోపస్ సహా ఇతర విభాగాల ఆధునిక ఆయుధాల వినియోగం గురించి అడిగి తెలుసుకున్నారు. నిఘా వ్యవస్థలో డ్రోన్ల వినియోగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు.





చైతన్యరథం










## పోలీసు అమరవీరుల దినోత్సవంలో

# ప్రదర్శనను తిలకించిన సీఎం చంద్రబాబు



మంగళగిరి ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో బుధవారం నిర్వ హించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమర వీరులకు నివాళులర్పించారు. అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళు లర్పించారు. పోలీసు శాఖలోని వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ పరికరాలు, ఆక్టోపస్ సహా ఇతర విభాగాల ఆధునిక ఆయుధాల వినియోగం గురించి అడిగి తెలు సుకున్నారు. నిఘా వ్యవస్థలో డ్రోన్ల వినియోగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు.

























# మంగళగిరి టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు

- పార్టీలో చేరిన గుంటూరు పార్లమెంట్ వైసీపీ ఉపాధ్యక్షుడు వడ్డేశ్వరపు రజనీకాంత్
- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి లోకేష్
- కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు



అమరావతి(చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. దుగ్గిరాల మండలం చిలువూరుకు చెందిన వైసీపీ సీనియర్ నేత, గుంటూరు పార్లమెంట్ వైసీపీ ఉపాధ్యక్షుడు, దుగ్గిరాల మాజీ ఎంపీపీ వడ్డేశ్వరపు రజనీకాంత్ బుధవారం మంత్రి నారా లోకేష్ సమ క్షంలో టీడీపీలో చేరారు. రజనీకాంత్‌తోపాటు మరో 25 కుటుంబాలకు చెందిన వారు టీడీపీలో చేరారు. ఉండవల్లి నివా సంలో వారికి పసుపు కండువాలు కప్పి మంత్రి లోకేష్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లా డుతూ మనందరం ఒక కుటుంబం. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పద్ధతి ప్రకారం నెరవేరుస్తున్నాం. మంగళగిరి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజీ, ఆసుపత్రి నిర్మాణంతోపాటు కమ్యూనిటీ భవనాలు, పార్కులు, అంగన్‌వాడీ




భవనాలు, లైబ్రరీలు, స్మశానాలు అభివృద్ధి చేస్తున్నాం. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి చేస్తున్నాం. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. 2024 ఎన్నికల కంటే స్థానిక ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ రావాలి. కూటమి అభ్యర్థులను గెలిపించాలి. అందరం ఎన్డీయే పక్షాన నిలబడాలి. అదే మనకు శ్రీరామరక్ష. అప్పుడే మనం అనుకున్న అభివృద్ధి సాధ్యం. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. శాంతియుత వాతావరణంలో స్థానిక ఎన్నికలకు వెళదాం. కలిసికట్టుగా పనిచేద్దాం. గతంలో పదేళ్లు ఒకరికి అవకాశం ఇచ్చారు. రెండున్నే ండ్లు నాకు ఇచ్చారు. అప్పటికీ, ఇప్పటికీ జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుని స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి. మీకు అందుబాటులో ఉండి అహర్నిశలు పనిచేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిలువూరు గ్రామ టీడీపీ అధ్యక్షుడు తోటకూర సీతారామయ్య, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మాజీ



జెడ్పీటీసీ యాళ్ల జయలక్ష్మి, టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ చిలువూరి ఏసుపాదం, దుగ్గిరాల మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పినపాటి కరుణాకర్, యూనిట్ ఇన్‌ఛార్జ్ చిలువూరి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.




# నామినేషన్ల గడువు పొడిగింపునకు సుప్రీంకోర్టు నిరాకరణ

- వైసీపీ పిటిషన్‌పై ఎస్ఈసీకి కీలక సూచనలు
- 25 లోగా అభ్యర్థుల తుది జాబితా ప్రకటన
- 27న పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశం

ఢిల్లీ: ఏపీలోని మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలుకు గడువు పొడిగించాలన్న వైసీపీ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 19 చోట్ల తమను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని ఆ పార్టీ తన పిటిషన్ పేర్కొంది. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం నామినేషన్ల గడువు మొత్తంగా వాయిదాకు, పొడిగింపునకు నిరాకరించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకు న్నారని ఫిర్యాదు చేసిన చోటే పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది. నామినేషన్లపై ఇప్పటికే ఫిర్యాదులు అందిన చోటే ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నామినేషన్లకు అవకాశం కల్పిస్తే జిల్లా కలెక్టర్ వద్ద కూడా దాఖలుకు పరిశీలించాలని, దీనిపై గురువారం లోపు నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీకి సూచించింది. మరోవైపు అభ్యర్థుల తుది జాబితా ప్రకటన గడువును ఈనెల 25 వరకు సుప్రీంకోర్టు పొడిగించింది. తమ ఆదేశాలపై తీసుకున్న చర్యలపై ఈనెల 27న నివేదిక సమర్పించాలని ఆదేశించింది. మరోవైపు విచారణ సందర్భంగా



వైకాపా ఎంపీలు, నేతలు పలుచోట్ల వ్యవహరించిన తీరును రాష్ట్ర ఎన్నికల సంఘం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నామినేషన్ కేంద్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన అనుచరులు చేసిన ఆరాచకాలను వివరించారు. నామినేషన్ కేంద్రంలో ఉన్న వారిని కారుతో ఢీకొట్టించిన అంశాన్ని కోర్టు దృష్టికి తీసు కెళ్లారు. ఈనెల 15, 16వ తేదీల్లో దురుద్దేశంతో తీవ్ర హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారని.. రాజకీయ కుట్రకు తెరలేపారని ఎస్ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా తెలిపారు. వైసీపీ అరాచకంతో భద్రత మధ్య ప్రజలను తరలించాల్సి వచ్చిందన్నారు. పంజాబ్‌లోని పఠాన్ కోట్ ప్రాంతం నుంచి మార ణాయుధాలతో దుండగులను వైసీపీ దిగుమతి చేసుకుందని.. వారిని పోలీసులు అరెస్ట్ చేశారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పంజాబ్ నుంచి వచ్చిన అంతర్రాష్ట్ర ముఠాల దగ్గర ఆయుధాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం ఎక్కడా రాజీ పడలేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.

# ఎస్ఈసీ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం

- కూటమి పార్టీల తరపున ఉమ్మడి ప్రకటన
- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలే తమ అభిమతం
- కుట్రలతో ఎన్నికలు అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యం
- గత ప్రభుత్వంలో స్థానిక ఎన్నికల్లో ఏ విధంగా భయోత్పాతం సృష్టించారో ప్రజలందరూ చూశారు
- నాడు కేంద్రం ప్రత్యేక బలగాలతో భద్రత కల్పించింది
- నేడు ధర్మబద్ధంగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తుంటే... వైసీపీ వికృత రాజకీయం దమననీతికి నిదర్శనం



అమరావతి(చైతన్యరథం): స్థానిక ఎన్నికలపై ఎస్ఈసీ నిర్ణయా నికి కట్టుబడి ఉంటామని కూటమి పార్టీ ఉమ్మడి ప్రకటన చేసింది. ఈ మేరకు టీడీపీ అధినేత– సీఎం చంద్రబాబు, జనసేన అధినేత –డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేరుతో ఒక ప్రకటన విడుదల చేసింది. కుట్రలతో ఎన్నికలను అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యమని పేర్కొంది. 2024 ఎన్నికల్లో రాష్ట్ర పునర్నిర్మాణం అనే నినాదంతో ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు ఆశీర్వ దించి పాలనా బాధ్యతను కూటమికి అప్పగించారు. రెండేళ్లుగా సంక్షేమ, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం. ప్రజలకు భరోసాను, నమ్మకాన్ని, వారు ప్రశాంతంగా జీవించే పరిస్థితి కల్పించాం. ఈ సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చాయి. స్థానిక సంస్థల బలోపేతం తోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి అని కూటమి భావిస్తోంది. సకాలంలో ఎన్నికలు జరిగితేనే మనకు 16వ ఆర్థిక సంఘం, కేంద్రం నిధులు పొందే అవకాశం ఉంది. అందువల్ల నిర్దేశిత గడువులోగా ఎన్నిక లు నిర్వహించుకుని స్వపరిపాలనతో అభివృద్ధి పనులు చేయాలని సంకల్పించాం. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై ఏ మాత్రం బాధ్యత లేని వైసీపీ తొలిరోజు నుంచి ఎన్నికలు అడ్డుకోవాలని కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. ఇప్పటివరకు 59 సార్లు వివిధ కోర్టుల్లో పిటిషన్లు వేసి ఎన్నికలు ఆపడానికి అనేక ప్రయత్నాలు చేసింది. అన్ని అడ్డంకులు తొలగిపోయి ఎన్నికలు జరుగుతున్న తరుణంలో వైసీపీ పలు చోట్ల హింసను ప్రేరేపించింది. పోలీ సులపై దాడులకు తెగబడింది. ప్రజల కోసం నిర్మించిన రహదా రులను తవ్వేసింది. ఎన్నికలను అడ్డకోవడానికి కుటిల వైసీపీ ఇంకా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఎన్నికలు పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా జరగాలన్నదే కూటమి ప్రభుత్వం నిశ్చయం. ఈ సందర్భంగా వైసీపీ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను కూడా గుర్తు చేసుకోవాలి. ఆనాడు రాష్ట్రంలో అల్లకల్లోలంతో, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ప్రతిపక్షాలు నామినేషన్లు కూడా వేయకుండా భయోత్పాతం సృష్టిం చి అదే విజయంగా విర్రవీగింది. నాటి బలవంతపు ఏకగ్రీవాలపై, ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలపై అప్పటి ఎస్ఈసీ స్వయంగా కేంద్రానికి లేఖ రాయడం గమనార్హం. తనకు భద్రత కల్పించాలని నాటి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ చేసుకున్న వినతితో కేంద్రం ప్రత్యేక బలగాలతో భద్రత కల్పించింది. నేడు ధర్మబద్ధంగా స్థానిక ఎన్ని కలు నిర్వహిస్తుంటే... వైసీపీ వికృత రాజకీయంతో ఈ ఎన్నికలను అడ్డుకోవాలని శతవిధాలా ప్రయత్నం చేయడం ఆ పార్టీ దమననీతిని వెల్లడిస్తోంది. కూటమిలోని తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలకు ప్రజాస్వామ్యంపై అచంచల విశ్వాసం ఉంది. ఎన్నికలు నీతిగా, నిజాయితీగా, శాంతియుతంగా జరగడా నికి మా వంతు సహకారం అందజేస్తాం. అండగా నిలుస్తాం. ఈ క్రమంలో ఎస్ఈసీ తీసుకునే ఏ నిర్ణయాన్ని అయినా గౌరవిస్తామని తెలియజేస్తు న్నాం. రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరగాలి...మంచి నాయకులను ప్రజలను ఎన్నుకోవాలి....ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు అందాలి అన్నదే కూటమి లక్ష్యమని ఆ ప్రకటనలో పేర్కొంది.

### కలెక్టర్లు, ఎస్పీల నివేదికలు వచ్చాకే

## మున్సిపల్ ఎన్నికలపై ఉత్తర్వులు

- నేడు పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటాం
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ముందుకెళతాం
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ప్రకటన



అమరావతి(చైతన్యరథం): పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రి యపై రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీల నుంచి నివేదికలు వచ్చాక పరిశీలించి గురువారం నిర్ణయం తీసుకుం టామని ఎన్నికల ప్రధానాధి కారి అనిల్ చంద్ర పునేఠా ప్రకటిం చారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ముందు కెళ్లనున్నట్లు తెలిపారు. అప్పటివరకు మున్సిపల్ ఎన్నికల తదుపరి ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసి నట్లు పేర్కొన్నారు.ఏపీలోని మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలుకు గడువు పొడిగించాలన్న వైసీపీ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. తమ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని ఆ పార్టీ తన పిటిషన్ పేర్కొంది. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం.. నామినేషన్ల గడువు మొత్తంగా వాయిదాకు, పొడి గింపునకు నిరాకరించింది. నామి నేషన్ల దాఖలును అడ్డుకున్నారని ఫిర్యాదు చేసిన చోటే పరి శీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది. దీనిపై గురువారంలోపు నిర్ణయం తీసుకోవా లని సూచించింది. ఈ నేపథ్యంలోనే 100 చోట్ల ఎన్నికల తదుపరి ప్రక్రి యను నిలిపి వేస్తూ నిర్ణయం తీసు కుంది. కలెక్టర్లు, ఎస్పీల నుంచి నివేదికలు వచ్చాక గురువారం దీనిపై నిర్ణయం తీసుకోనుంది. కాగా సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ఎన్ని కల సంఘం బుధవారం ఉదయం ఏడు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలను తప్పకుండా అమలు చేస్తామని, ఈ విషయంలో అధికారులు కూడా అప్రమ త్తంగా వ్యవహరించాలని సూచించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని దిశా నిర్దేశం చేశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు తగిన రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించారు.

## ఆళ్లగడ్డ మున్సిపాలిటీ టీడీపీ కైవసం

ఆళ్లగడ్డ(చైతన్యరథం): స్థానిక ఎన్నికలు జరగకముందే నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ టీడీపీ కైవసం చేసు కుంది. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అభ్యర్థి షేక్ అనీషా(టీడీపీ) ఏకగ్రీకవంగా ఎన్నికయ్యారు. ఆళ్లగడ్డ మున్సిపా లిటీలో ఉన్న 32 వార్డులు కూడా ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధి కారులు ప్రకటించారు. టీడీపీ 22, వైసీపీ 8, జనసేన 2 వార్డు లు కైవసం చేసుకున్నాయి.



# స్థానిక సంస్థల్లో నూరు శాతం విజయమే లక్ష్యం

- జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి జెండా ఎగరాలి
- గెలిపిస్తే గ్రామస్థాయి వరకు 'ట్రిపుల్ ఇంజిన్' అభివృద్ధి
- కూటమి అభివృద్ధి, సంక్షేమాన్ని గడపగడపకూ తీసుకెళ్లాలి
- పశ్చిమ గోదావరి జిల్లా శ్రేణులకు ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి దిశానిర్దేశం



పాలకొల్లు/నరసాపురం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో పశ్చిమ గోదావరి జిల్లాలో నూరు శాతం స్థానాలను కూటమి కైవసం చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుధవారం ఆయన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ భాష్యం రామకృష్ణ పలువురితో కలిసి విడివిడిగా పాలకొల్లు, నరసాపురం, ఆచంట, తణుకు, తాడేపల్లి గూడెం నియోజకవర్గాల్లో పర్యటించారు. కూటమి తరపున పోటీ చేసే ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు కండువాలు కప్పిన మంత్రి గొట్టిపాటి వారిని అభినందించారు. స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకూ తీసుకెళ్లి ప్రజల మద్దతు కూడగట్టాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై స్థానిక నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే క్షేత్ర స్థాయిలో మరింత వేగవంతమైన అభివృద్ధికి అవకాశం లభిస్తుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానిక సంస్థల్లోనూ కూటమి నాయకత్వం ఉంటే 'ట్రిపుల్ ఇంజిన్' తరహాలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు వేగంగా ప్రజలకు చేరుతాయని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారానికి స్థానిక సంస్థల పాత్ర కీలకమని గొట్టిపాటి వెల్లడించారు. అమరావతి రాజధాని నుంచి మారుమూల గ్రామాల వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరిస్తూనే, కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని మంత్రి గొట్టిపాటి చెప్పారు. అభివృద్ధిని అడ్డుకునే వైసీపీ నుంచి వచ్చే గొడ్డలి పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే రాష్ట్రంతో పాటు స్థానికంగా కూడా అభివృద్ధి దెబ్బతింటుందని ఆయన వ్యాఖ్యానించారు.

**వెలిగొండలో నిమ్మల కృషి అభినందనీయం**

వెలిగొండ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తయ్యేందుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేసిన కృషిని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. నెలకు మూడుసార్లు వెలిగొండ వెళ్లి ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించేవారన్నారు. నిర్వాసితుల పరిహారం అంశంపైనా ముఖ్యమంత్రి చంద్రబాబుతో నిమ్మల మాట్లాడి సుమారు 40 రోజుల్లోనే రూ.950 కోట్ల మేర పరిహారం అందేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. అదే విధంగా గ్రామాలు ఖాళీ చేస్తున్న వెలిగొండ నిర్వాసితులకు నెల రోజులకు సరిపడా నిత్యావసరాలను కూడా అందించారని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో కూటమికి బలమైన ప్రజాబలం ఉందన్నారు. వీటన్నింటినీ స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయంగా మార్చాలని ఆయన కోరారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. ప్రతి ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని గ్రామస్థాయి నుంచి పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ఎంపీలు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు

- జగన్ బెంగళూరు ప్యాలెస్‌లో ఉంటూ రాష్ట్రంలో అల్లర్లకు వ్యూహాలు రచిస్తున్నారు
- ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులదే ఘన విజయం
- రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



అమరావతి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో గొడ్డలి పార్టీ గొడవలు సృష్టించి, దౌర్జన్యాలకు పాల్పడి రాజకీయ లబ్ధి పొందడానికి కుట్రలు చేస్తోందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రశాంతంగా నామినేషన్లు జరుగుతుంటే కేవలం రెండు ప్రాంతాల్లోనే గొడవలు ఎందుకు జరుగుతున్నాయి ఆయన సందేహం వ్యక్తం చేశారు. దీని వెనుక జగన్ కుట్ర ఉందనే అనుమానాలు బలపడుతున్నా యని ఆరోపించారు.

జగన్ బెంగళూ రులో ఉంటూ రాష్ట్రంలో అల్లర్లకు పథక రచన చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ వీడియో బైట్ విడుదల చేశారు.

**వైసీపీ ఎంపీలే వీధి రౌడీల్లా ప్రవరిస్తే ఎలా?**

'కడప జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు మారణాయుధాలతో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించిన ఘటనను చూశాం. వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాల్సింది పోయి భయభ్రాం తులకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం సరికాదు. బెంగళూరు ప్యాలెస్ నుంచి జగన్ ఇస్తున్న ఆదేశాల మేరకే ఇదంతా జరుగుతోందా అనే ప్రశ్నలకు వైసీపీ సమాధానం చెప్పాలి. ప్రజాస్వామ్యం లో దౌర్జన్యాలకు, హింసకు తావులేదు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే వాతావర ణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీకి ఉంది. కొన్ని ప్రాంతాల్లో వైసీపీ నేతలు పనిగట్టుకుని ఎన్నికల్లో హింస,దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు.

పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి వందలాది మందితో నామినేషన్ల కేంద్రం దగ్గరకు వెళ్లి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారు. మరోవైపు ఎంపీ మిథున్‌రెడ్డి తన కార్లను టీడీపీ కార్యకర్తలు, పోలీసులపై నాయకులు, కార్యకర్తలపైకి ఎక్కించారు. స్వయంగా వైసీపీ ఎంపీలే వీధి రౌడీల్లా వ్యవహరిస్తుంటే వారిని కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి, పోలీసు శాఖకు లేదా? చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకుంటే తప్పేంటి?" అని శ్రీనివాసులు ప్రశ్నించారు.

**బెదిరింపులు, దాడులు ఇంకా ఎన్నేళ్లు జగన్ రెడ్డి?**

'రాష్ట్రంలో ఏదో జరిగిపోతోందంటూ జగన్, ఆయన అనుచరులు, వారి మీడియా పనిగట్టుకుని దుష్ప్రచారం చేయడం విడ్డూరంగా ఉంది. జగన్‌ను ఒక్కటే అడుగుతున్నా.. నువ్వు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను నామినేషన్లు కూడా వేయనివ్వకుండా అడ్డుకున్నది వాస్తవం కాదా? నామినేషన్లు వేసిన అభ్యర్థులపై అక్రమ కేసులు పెట్టేందుకు వారి ఇళ్లల్లో మద్యం, గంజాయి పెట్టలేదా? ఒకవైపు నేరచరిత్ర ఉన్నవారిని ప్రోత్సహిస్తూ, మరోవైపు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, ఇంకోవైపు శాంతి గురించి మాట్లాడితే ప్రజలు ఎలా నమ్ముతారు? తప్పు చేస్తూ శాంతి మంత్రం జపించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే! ప్రజాస్వామ్యంలో దౌర్జన్యాలకు తావులేదు. ఎవరైనా సరే చట్టాన్ని గౌరవించాల్సిందే! జగన్ నాయకత్వంలో ఆ పార్టీ నాయకులు నడుస్తున్న తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో ఇలాంటి దౌర్జన్యాలు, బెదిరింపులు చెల్లవు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎవరినైనా సరే చట్టప్రకారం ఎదుర్కొంటాం. ప్రజాస్వామ్యంలో గెలవాలంటే ప్రజల విశ్వాసం, ప్రజల మద్దతు ఉండాలి. అంతేకానీ బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలతో రాజకీయాలు చేయలేరు. రేపటి కౌంటింగ్‌లో ప్రజల తీర్పు ఏంటో స్పష్టంగా బయటపడుతుంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు ఉంటుంది." అని శ్రీనివాసులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పకుండా అమలు చేయాలి

- ఏడు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా
- ఎన్నికల ప్రక్రియలో అవాంఛనీయ ఘటనలకు తావివ్వ కూడదు
- ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల సమయంలో అభ్యర్థులకు తగిన రక్షణ కల్పించాలి
- ఎన్‌వోసీ, నో డ్యూ సర్టిఫికెట్లు తప్పనిసరి కాదని స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): సుప్రీంకోర్టు ఆదేశాలను తు.చ. తప్పకుండా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, అనంతపురం, ప్రకాశం, పల్నాడు, మార్కాపురం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం న్యాయవాది అందించిన సమాచారం ప్రకారం.. సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వుల కాపీ ఇంకా రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందాల్సి ఉందని, ఉత్తర్వులు అందిన వెంటనే తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ విషయంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. సమావేశంలో ఎస్ఈసీ కార్యదర్శి డాక్టర్ ఎ.మల్లికార్జున, ఏడీజీపీ ఎస్.మధుసూధనరెడ్డి, ఐజీ బి. రాజకుమారి తదితరులు పాల్గొన్నారు. కోర్టు ఉత్తర్వులు అందిన తర్వాత, అధికారుల నివేదికల ఆధారంగా తగిన నిర్ణయం తీసుకుంటామని, ప్రస్తుతానికి 7 జిల్లాల్లోని 19 మున్సిపాలిటీలు మినహా మిగిలిన అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

మున్సిపల్ సంస్థల ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న ఘటనలు.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లు, ఎస్పీలను ఎస్ఈసీ ఆదేశించారు. నామినేషన్ల సమర్పణ సమయంలో అభ్యర్థులకు తగిన రక్షణ కల్పించాలని పోలీసు శాఖను కోరారు. ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

**ఎన్‌వోసీ, నో డ్యూ సర్టిఫికెట్లపై స్పష్టత:** ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ల సమయంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, నో డ్యూ సర్టిఫికెట్ సమర్పించాలంటూ కొన్నిచోట్ల నిబంధనలు విధిస్తున్నట్లు రాజకీయ పార్టీలు తెలపగా.. ఎస్ఈసీ దీనిపై స్పష్టతనిచ్చింది. నామినేషన్‌కు ఎన్‌వోసీ, నో డ్యూ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలనే నిబంధన ఎన్నికల నియమావళిలో లేదని తేల్చిచెప్పింది. నిబంధనలకు విరుద్ధంగా అదనపు షరతులు విధించకుండా అర్హులైన అభ్యర్థులు సజావుగా నామినేషన్లు దాఖలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

# సుప్రీంకోర్టు ఆదేశాలను వక్రీకరిస్తున్న గొడ్డలి పార్టీ

- జగన్ సాక్షి మీడియా సుప్రీంకోర్టు తీర్పు వైసీపీకి అనుకూలంగా వచ్చినట్లు వక్రీకరించి చిత్రీకరించడం వారి దివాళాకోరు రాజకీయానికి నిదర్శనం
- 19 మున్సిపాలిటీల్లో నామినేషన్ల గడువు పెంచలేదని, ఎలాంటి బ్లాంకెట్ ఆర్డర్ ఇవ్వలేదని తేల్చిచెప్పిన జస్టిస్ బాగ్చీ
- హింస, అక్రమాలపై ఆధారాలతో ఇచ్చే ఫిర్యాదులను మాత్రమే పరిశీలించి ఎస్ఈసీ ప్రత్యేకంగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశం
- జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు నామినేషన్లు తీసుకోవాలన్న ఆలోచనను తోసిపుచ్చి, తుది నిర్ణయం ఎస్ఈసీ పరిధిలోనిదేనని స్పష్టం చేసిన సుప్రీం
- ఎమ్మెల్సీ వర్ల రామయ్య

మంగళగిరి (చైతన్యరథం): 'కుక్కతోక వంకర... దాన్ని ఎవరూ సరిచేయలేరు' అనే సామెత జగన్మోహన్ రెడ్డి పార్టీకి సరిగ్గా సరిపోతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్సీ వర్ల రామయ్య వ్యాఖ్యానించారు. నిజాలు మాట్లాడటం, వాస్తవాలను ఒప్పుకోవడం గొడ్డలి పార్టీకి అస్సలు చేతకాదని, కుక్కతోకను ఎలాగైతే నిటారుగా చేయలేమో వైసీపీ నాయకుల వంకర బుద్ధులను కూడా ఎవరూ మార్చలేరని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సాక్షాత్తు దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఉదయమే స్పష్టమైన ఆదేశాలు, డైరెక్షన్స్ ఇచ్చిందని గుర్తు చేశారు. "కోర్టుకు వెళ్లింది వాళ్లే... మాకు అది కావాలి, ఇది కావాలి అని పిటిషన్లు వేసింది వాళ్లే. తీరా గౌరవ సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇస్తే, వీళ్ల సొంత పత్రిక 'సాక్షి'లో మాత్రం దానికి పూర్తి వక్రభాష్యం చెప్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సుప్రీం కోర్టు ఆదేశించింది ఒకటి అయితే వీళ్లు పత్రికల్లో, మీడియాలో రాసేది మరొకటి. న్యాయస్థానాల ఆదేశాలను సైతం వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూడటం పచ్చి బరితెగింపు అని ఆయన నిప్పులు చెరిగారు. ఎక్కడికక్కడ పచ్చి అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టడం, తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూడటమే జగన్ పార్టీ నైజమని విమర్శించారు. నేరుగా, ధర్మబద్ధంగా వెళ్లడం వీరికి చేతకాదని... దొడ్డి దారి, దొంగ దారి, తప్పుడు దారి, అవినీతి దారి, అరాచకపు దారినే నమ్ముకుని గొడ్డలి పార్టీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఇంత చండాలమైన, నీచమైన రాజకీయాలు చేయడం సిగ్గుచేటని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వైసీపీ ఆడుతున్న ఈ కపట నాటకాలకు తగిన గుణపాఠం తప్పదని రామయ్య హెచ్చరించారు.



19 మున్సిపాలిటీల్లో నామినేషన్ల గడువు పెంచలేదని తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు

దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై వైసీపీ, ఆ పార్టీ సొంత పత్రిక 'సాక్షి' పనిగట్టుకుని చేస్తున్న అసత్య ప్రచారాలను, వక్రభాష్యాలను రామయ్య తీవ్రంగా ఖండించారు. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సైతం అత్యంత తీవ్రంగా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ ప్రచారం చేస్తున్న అబద్ధాలు, వాటి వెనుక ఉన్న అసలు వాస్తవాలను ఎండగట్టారు. రాష్ట్రంలోని 19 మున్సిపాలిటీల్లో నామినేషన్ల గడువు పెంచాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని సాక్షిలో ప్రచారం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ పచ్చి అబద్ధం. సుప్రీంకోర్టు అలాంటి 'బ్లాంకెట్ ఆర్డర్' (మొత్తం ఎన్నికల ప్రక్రియ నిలిపివేత లేదా గడువు పెంపు ఉత్తర్వులు) ఇవ్వలేదు. "మేము ఎటువంటి ఎన్నికల ప్రక్రియను ఆపడం లేదు, గడువును పెంచే ఉత్తర్వులు ఇవ్వడం లేదని గౌరవ న్యాయమూర్తి జస్టిస్ బాగ్చీ స్పష్టంగా తేల్చి చెప్పారు. ఎవరైనా అభ్యర్థులు అక్రమాలు, హింస కారణంగా నామినేషన్ వేయలేకపోయామని తగిన ఆధారాలతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే... ఆ ఫిర్యాదులను మాత్రమే పరిశీలించి చట్టప్రకారం నిర్ణయం తీసుకోమని మాత్రమే సుప్రీం కోర్టు చెప్పింది. కోర్టు చెప్పింది ఇదైతే, 'సాక్షి'లో మాత్రం 19 మున్సిపాలిటీల్లో గడువు పెంచారని రాయడం పచ్చి బరితెగింపు. బుర్ర, ఆలోచన ఉన్నవారెవరైనా సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఇలా వక్రీకరిస్తారా? అని రామయ్య నిలదీశారు. జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లే నేరుగా అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని సాక్షిలో విస్తృతంగా తప్పుడు కథనాలు అల్లుతున్నారు. అసలు వాస్తవం కలెక్టర్లు నేరుగా నామినేషన్లు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఎలాంటి డైరెక్షన్ ఇవ్వలేదు. గతంలో వైసీపీ హైకోర్టులో ఇదే అభ్యర్థన చేయగా, హైకోర్టు దాన్ని పూర్తిగా తోసిపుచ్చింది. ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా ఎన్నికల ప్రక్రియ అంతా రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘం అధికార పరిధిలోనే ఉండాలని స్పష్టం చేసింది. కలెక్టర్లు తీసుకోవాలా లేక ఎవరైనా మంత్రులు కూర్చొని తీసుకోవాలా అనే నిర్ణయాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు, ఆ వ్యవహారం పూర్తిగా ఈసీ పరిధిలోనిది. వాస్తవాలు ఇలా ఉంటే, కలెక్టర్లు తీసుకోవాలని కోర్టు చెప్పిందంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి జగన్ రెడ్డి పార్టీకి సిగ్గనిపించడం లేదా? న్యాయస్థానాలు చెప్పిన విషయాలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తూ, పత్రికాముఖంగా ప్రజలను మోసం చేయడం ఎంత చండాలమైన రాజకీయం అని రామయ్య ప్రశ్నించారు. రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయస్థానాలను సైతం అగౌరవపరుస్తూ సాగిస్తున్న ఈ దుష్ప్రచారానికి జగన్‌మోహన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

**తప్పుడు ప్రచారాలతో ప్రజలను, సొంత అభ్యర్థులనే మభ్యపెడుతున్న జగన్ రెడ్డి**

ఈ నెల 23, 25 వరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించవద్దని, ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని సుప్రీం కోర్టు ఆదేశించిందని సాక్షిలో విస్తృతంగా కథనాలు అల్లారు. ఇందులో పూర్తి నిజం లేదు, విషయాన్ని వక్రీకరించారు. జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ రద్దు కాకుండా చూస్తూ... నామినేషన్ల సమయంలో అక్రమాలు జరిగాయని ఈరోజు అభ్యర్థుల నుంచి వచ్చిన నిర్దిష్ట ఫిర్యాదులను రాష్ట్ర ఎన్నికల సంఘం పరిశీలించి నిర్ణయం తీసుకునేంతవరకు మాత్రమే తుది జాబితా ప్రచురణను తాత్కాలికంగా ఆపమని కోర్టు చెప్పింది. ఎన్నికల సంఘం పరిశీలనకు సమయం ఇవ్వడానికి చేసిన ఒక ప్రతిపాదన మాత్రమే ఇది. అంతే తప్ప ఎన్నికల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు లేదు, ఎన్నికలను ఆపలేదు. కానీ జగన్‌మోహన్ రెడ్డి, ఆయన సాక్షి పత్రిక, ఛానల్ మాత్రం ఎన్నికలన్నీ ఆగిపోయినట్లు ప్రజలను, పోటీ చేయాలనుకున్న అమాయక వైకాపా అభ్యర్థులనే మభ్యపెడుతూ దుర్మార్గానికి ఒడిగడుతున్నారు. నామినేషన్ల గడువుపై స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈరోజే నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిందని ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా సందర్భాన్ని మార్చి ప్రచారం చేస్తున్న పచ్చి మోసం. తాము ప్రతికూల పరిస్థితులు, హింసను ఎదుర్కొన్నామని ఆధారాలతో ఫిర్యాదు చేసిన నిర్దిష్ట అభ్యర్థుల దరఖాస్తులను మాత్రమే పరిశీలించి, అవసరమైతే ఆయా నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా తగిన నిర్ణయం తీసుకునే వెసులుబాటు మాత్రమే ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ఇచ్చింది. అందరికీ నామినేషన్ల గడువు పెంచాలని కోర్టు ఎక్కడా చెప్పలేదు. ఎన్నికల కమిషన్ విధులకు ఆటంకం కలిగించే ఉద్దేశం మాకు లేదు. నామినేషన్ల చివరి తేదీని మార్చేలా ఎలాంటి బ్లాంకెట్ ఆర్డర్ ఇవ్వబోవడం లేదని న్యాయమూర్తి స్పష్టంగా తేల్చి చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం అనేది స్వయంప్రతిపత్తి కలిగిన రాజ్యాంగబద్ధ సంస్థ అని, వారి అధికారాల్లో కోర్టులు నేరుగా జోక్యం చేసుకోబోవని సుప్రీం కోర్టు ధర్మాసనం తేల్చి చెప్పినా... సాక్షి పత్రిక మాత్రం వక్రభాష్యాలతో తప్పుడు రాతలు రాస్తోందని రామయ్య మండిపడ్డారు. "ఇంత స్పష్టంగా సుప్రీంకోర్టు చెబితే, ఈ పనికిమాలిన చెత్త పత్రికతో ప్రజలను మోసం చేయడం న్యాయమా? సాక్షాత్తు ఎపెక్స్ కోర్టు ఆదేశాలనే వక్రీకరించడం మిస్టర్ జగన్‌మోహన్ రెడ్డికి తగునా?" అని నిలదీశారు. తప్పుడు మార్గాలు, మోసపూరిత ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని వర్ల రామయ్య హెచ్చరించారు.

**సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరిస్తూ 'సాక్షి'లో పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు**

దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన స్పష్టమైన ఉత్తర్వులను తమకు అనుకూలంగా మార్చుకుని, వక్రీకరిస్తూ 'సాక్షి' ఛానల్, పత్రిక ద్వారా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న వైసీపీ వైఖరిని ఎమ్మెల్సీ రామయ్య తీవ్రంగా ఎండగట్టారు. అసలు సుప్రీంకోర్టు ఏం చెప్పిందో, సాక్షిలో జగన్ బృందం ఎంతటి తప్పుడు రాతలు రాయిస్తోందో ఆయన పూసగుచ్చినట్లు వివరించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఏదైతే నామినేషన్ల గడువును నిర్ణయించిందో, అదే చెల్లుబాటు అవుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ నామినేషన్ల గడువును పెంచేది లేదని కోర్టు తేల్చి చెప్పింది. మొత్తం ఎన్నికల ప్రక్రియలో, ఎన్నికల సమగ్ర షెడ్యూల్‌లో కోర్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోబోవని సుప్రీం కోర్టు ధర్మాసనం ఖరాఖండీగా స్పష్టం చేసింది. ఎన్నికల సంఘాన్ని కోర్టు ఏమాత్రం తప్పుపట్టలేదని ప్రజలంతా గమనించాలని రామయ్య పేర్కొన్నారు. మూకుమ్మడిగా అందరికీ ఊరట ఇవ్వలేదని, కేవలం శాంతిభద్రతల సమస్యలు, అక్రమాలు లేదా హింస కారణంగా నామినేషన్ వేయలేకపోయామని రికార్డెడ్‌గా, నిర్దిష్ట ఆధారాలతో వచ్చిన ఫిర్యాదులను మాత్రమే పరిశీలించాల్సిందిగా పేర్కొంది. వాటిని కూడా రెండు రోజుల్లో, ఒక్కో ఫిర్యాదును విడివిడిగా సునిశితంగా పరిశీలించి తగిన సముచిత నిర్ణయం తీసుకునే బాధ్యతను పూర్తిగా రాష్ట్ర ఎన్నికల సంఘం విచక్షణకు వదిలేసింది తప్ప సుప్రీంకోర్టు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు. సుప్రీం కోర్టు ధర్మాసనం ఇంత స్పష్టంగా ఆదేశాలిస్తే... ఏదో ఘనకార్యం జరిగిపోయినట్లు, కోర్టు తమకే అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు ఆ చెత్త ఛానల్‌లో, చెత్త పత్రికలో కథనాలు అల్లుతారా? ఇది పచ్చి వక్రీకరణ కాదా? ప్రజలను, చివరకు మీ పార్టీని నమ్ముకున్న అమాయక అభ్యర్థులను నిలువునా నట్టేట్లో ముంచుతూ తప్పుదోవ పట్టించడం జగన్‌మోహన్ రెడ్డి గారూ మీకు న్యాయమా? ధర్మమా? అని వర్ల రామయ్య నిలదీశారు. సాక్షి ఛానల్, వైసీపీ నాయకులు చెప్పే అభూత కల్పనలను, వక్రభాష్యాలను రాష్ట్ర ప్రజలెవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని, న్యాయవ్యవస్థ ఆదేశాలను సైతం అబద్ధాలతో బురదజల్లాలని చూస్తున్న జగన్మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని రామయ్య అన్నారు.

# జగన్ ఆదేశాలతోనే వైసీపీ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు

- ఎంపీగా ఉన్న అవినాష్, మిథున్ రెడ్డిలకు వందల మందిని నామినేషన్ కేంద్రాలకు తీసుకురాకూడదనే విషయం తెలియదా
- మానవత విలువలు మరిచి సొంత మేనకోడలు పెళ్లికి జగన్ అడ్డుపడటం సిగ్గుచేటు
- మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో జరిగే అల్లర్లకు కర్త, కర్మ, క్రియ వైఎస్ జగన్మోహన్ రెడ్డేనని ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత ఆరోపించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వైసీపీ పార్టీ రాష్ట్రంలో దౌర్జన్యాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అధినేత బెంగళూరులో ఉంటూ పొరుగు రాష్ట్రాల నుంచి గ్యాంగ్‌స్టర్లను తీసుకొచ్చి కూటమి నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతుంటే కేవలం రెండు ప్రాంతాల్లోనే గొడవలు ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఎక్కడో అశాంతి నెలకొన్నట్టు చిత్రీకరించి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నేతలు చేసే రాజకీయాలకు, వారి తప్పుడు ప్రచారాలకు ప్రజలు



భయపడే రోజులు పోయాయని స్పష్టం చేశారు.

**గంజాయి, గ్రాడ్యుయేషన్ బ్యాచ్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి**

"ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ కేంద్రంలోకి ముగ్గురికే అనుమతి. కానీ వైసీపీ ఎంపీలైన అవినాష్ రెడ్డి, మిథున్ రెడ్డి మాత్రం వందల మందిని తీసుకొస్తారు. అడ్డుతగిలిన పోలీసులపై దాడులకు పాల్పడతారు. బీర్ బాటిళ్లు, రాళ్లు, కర్రలు, హాకీ స్టిక్స్, ఇనుప రాడ్లతో అధికారులను ప్రజలను బెదిరిస్తారు. ఎంపీగా ఉన్న వీళ్లకు ఎన్నికల నియమావళి తెలియదా? బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం ఇష్టం లేకనే గొడవలు సృష్టిస్తున్నారు. ఇవి గంజాయి బ్యాచ్‌కు, గ్రాడ్యుయేషన్ బ్యాచ్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలుగా మారాయి. ప్రజల మద్దతు కూటమి పార్టీలకే ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ పోటీ చేసే హక్కు ఉంది. బడుగు బలహీనవర్గాలకు, బీసీలకు, మహిళలకు, యువతకు కూటమి రాజకీయ అవకాశాలు కల్పిస్తుంటే వారిని లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటం ఎంతవరకు సమంజసం? ముఖ్యంగా బీసీలు ఎక్కడ పోటీచేస్తున్నారో అక్కడ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తిగా ఆ పార్టీని దూరం పెట్టడం ఖాయం. వైసీపీ హయాంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగినప్పుడు ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులను అనేక రకాలుగా ఇబ్బందిపెట్టారు. డిస్క్వాలిఫై చేసేందుకు వాళ్ల ఇళ్లలో మందు, గంజాయి దొంగతనంగా పెట్టించి అక్రమ కేసులు పెట్టించారు. నామినేషన్ వేయకుండా అడ్డుకోవడం చేశారు. నేడు ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో గెలవాల్సింది దౌర్జన్యం, బెదిరింపులతో కాదు, అభివృద్ధి సంక్షేమంతో ప్రజల మనసులు విశ్వాసం గెలుచుకోవాలి. ఈ సత్యాన్ని వైసీపీ నాయకులు ఇప్పటికైనా గుర్తెరగాలి' అని సుజాత హితవు పలికారు.

# జగన్ బెంగళూరు నుంచి సూచనలు ఇస్తే
# కింది నాయకులు గొడవలు సృష్టిస్తున్నారు

- కూటమి ప్రభుత్వం రౌడీజాన్ని సహించదు
- చట్టం ప్రకారం వెంటనే చర్యలు
- ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారమే అధికారులు వ్యవహరిస్తున్నారు
- చంద్రబాబునాయుడు పాలనలో పోలీసు వ్యవస్థ బలంగా పనిచేస్తోంది
- 'చెప్పింది చేస్తాం' నినాదంతో కూటమి ముందుకు వెళ్తోంది
- టీడీపీ నేత ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ



మంగళగిరి (చైతన్యరథం): 'రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా, నిజాయితీగా, పారదర్శకంగా జరుగుతున్నాయి. చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా ముందుకు వెళ్తోంది. ప్రజలు దీన్ని స్వయంగా గమనిస్తున్నారు' అని టీడీపీ నేత ఎస్‌వీఎస్‌ఎన్ వర్మ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తప్పుడు ఆరోపణలు, కుట్రపూరిత ప్రచారాలు రాజకీయాల్లో మొట్టమొదటిసారిగా ఒక సంస్కృతిగా మారాయి. గత ఐదేళ్లలో ఇదే పద్ధతి కనిపించింది. ఇవాళ చంద్రబాబు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, అవసరమైతే ఓసీ కోటా నుంచి కూడా కేటాయించి బీసీలను బలోపేతం చేయాలని ముందుకు వస్తే జగన్మోహన్ రెడ్డి అడ్డుపడుతున్నారు. ఎన్టీఆర్ బీసీలను రాజకీయాల్లోకి తీసుకొచ్చినట్లే, ఇవాళ చంద్రబాబునాయుడు కూడా బీసీల హక్కుల కోసం పోరాడుతున్నారు. దాన్ని న్యాయపరంగా అడ్డుకోవాలని కోర్టుల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్నాయి. నామినేషన్లు ఎంతో శాంతియుతంగా సాగుతున్నాయి. అయినా వైసీపీ ఛానళ్లు ఒక్కోచోట జరిగిన సంఘటనలను తిరగేసి తిరగేసి చూపిస్తూ, "రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు" అనే తప్పుడు కథనాన్ని నిర్మిస్తున్నాయి. ప్రజలు తమ ప్రాంతాల్లో ఏం జరుగుతోందో స్వయంగా చూస్తున్నారు. గతంలో వైసీపీ పాలనలో ఇళ్లలో గంజాయి ప్యాకెట్లు పెట్టి, మందు పెట్టి, తప్పుడు కేసులు పెట్టి బెదిరించి నామినేషన్లు వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తెచ్చిన చరిత్ర ఉంది. అసలు ఎన్నికలు పెట్టాలనే ఆలోచనే జగన్మోహన్ రెడ్డికి లేదు. చంద్రబాబునాయుడు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండాలని నమ్ముతారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జిల్లా పరిషత్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తారు. రాజ్యాంగం ఇచ్చిన అధికారాలను గ్రామాలకు అందించాలనే దృక్పథం వారిది. మాచర్లలో వైసీపీ 36కి 36 నామినేషన్లు వేసింది. అదే మాచర్లలో గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నామినేషన్ వేయడానికి వెళ్లినప్పుడు బొండా ఉమా, బుద్ధ వెంకన్నని కొట్టడం, కార్ల అద్దాలు పగలగొట్టడం, రాళ్లతో దాడి చేయడం జరిగింది. ఇవాళ అదే ప్రాంతంలో వైసీపీకి శాంతియుతంగా నామినేషన్ వేసుకునే అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ సంస్కృతి. ప్రజాస్వామ్యంలో నిలబడాలనుకునే వారందరికీ స్వేచ్ఛగా నామినేషన్ వేసుకునే హక్కు, తగిన భద్రత ఉండాలి. అది చంద్రబాబు నమ్మకం. నిన్న నగరి ప్రాంతంలో రోజా పోలీసు అధికారిపై దాడి చేసి, గుండెల మీద చేయి పెట్టి నెట్టివేసిన దృశ్యాన్ని అందరూ చూశారు. ఎన్నికల సమయంలో కలెక్టర్‌కు అనేక బాధ్యతలు, ఒత్తిళ్లు ఉంటాయి. ఆయన రమ్మన్నప్పుడు వేచి ఉండాలి. అలా కాకుండా పోలీసు అధికారిపై రౌడీజం చేయడం ఏ సంస్కృతి? మహిళా నాయకులే ఇలా ప్రవర్తిస్తే మిగతా నాయకులు ఎలా ఉంటారో ప్రజలు అర్థం చేసుకోవాలి. కూటమి ప్రభుత్వం రౌడీయిజాన్ని సహించదు. ఎవరు చేసినా చట్టం ప్రకారం వెంటనే చర్యలు తీసుకుంటుంది. ఎన్నికల కమిషన్ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. అభ్యర్థితో కలిపి 3-4 మంది మాత్రమే లోపలికి వెళ్లవచ్చు. 50 మీటర్ల గీత వరకు మాత్రమే గుంపు ఉండాలి. దాన్ని అతిక్రమించి దౌర్జన్యంగా లోపలికి చొచ్చుకెళ్లడం ఎన్నికల కమిషన్ నిబంధనలకు వ్యతిరేకం. ఆ నిబంధనల ప్రకారమే అధికారులు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల కమిషన్ నియంత్రణలోనే అధికారులంతా పనిచేస్తున్నారు. వైసీపీ పార్టీ గతంలో చేసిన దాడులు, బెదిరింపులు, తప్పుడు కేసులు, గంజాయి కేసులు, నామినేషన్ నిరోధాలు ప్రజలకు బాగా గుర్తు. ఇవాళ వారు తమ ఛానళ్ల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని కించపరచాలని ప్రయత్నిస్తున్నారు. కానీ ప్రజలు వాస్తవాన్ని చూస్తున్నారు. చంద్రబాబు పాలనలో పోలీసు వ్యవస్థ బలంగా పనిచేస్తోంది. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కడైనా గొడవలు సృష్టించాలని ప్రయత్నించినా, చట్టం తన పని చేస్తోంది.' అన్నారు.

జగన్మోహన్ రెడ్డి బెంగళూరులో ఉండి సూచనలు ఇస్తే కింది స్థాయి నాయకులు అదే ప్రకారం గొడవలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నారు. అది వారి పార్టీ సంస్కృతి. తెలుగుదేశం పార్టీ సంస్కృతి భిన్నం. చంద్రబాబునాయుడు ఎప్పుడూ గొడవలకు దూరంగా ఉండాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు వెళ్లాలని చెబుతారు. అదే విధానంలో కార్యకర్తలు పనిచేస్తున్నారు. ఈరోజు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎంతో గొప్పగా, శాంతియుతంగా జరుగుతున్నాయి. "చెప్పింది చేస్తాం" అనే కూటమి నినాదం ప్రకారం ప్రజలు ఏకమవుతున్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం త్వరలోనే మరిన్ని విజయాలు సాధిస్తుందని వర్మ చెప్పారు.

## సుప్రీం ఆదేశాలపై
# తాడేపల్లి ఫేక్ ఫ్యాక్టరీ ఫేక్ కథలు

### టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు



మంగళగిరి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సాక్షి మీడియాలో వస్తున్న భిన్న కథనాలను వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ కేసు విచారణలో సుప్రీంకోర్టు ఏ ఒక్క రాజకీయ పార్టీని గానీ, ప్రభుత్వాన్ని గానీ, లేదా రాష్ట్ర ఎన్నికల యంత్రాంగాన్ని గానీ ప్రత్యేకంగా తప్పుపట్టడం గానీ, ఎలాంటి ప్రతికూల వ్యాఖ్యలు చేయడం గానీ చేయలేదని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో మీడియాలో వస్తున్న అపోహలను ఎవరూ విశ్వసించవద్దని కోరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'లా అండ్ ఆర్డర్ సమస్యల వల్ల, భయానక వాతావరణం కారణంగా తాము నామినేషన్ వేయలేకపోయామని అభ్యర్థులు నేరుగా రాష్ట్ర ఎన్నికల అధికారికి ఇచ్చిన ఫిర్యాదులను మాత్రమే సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకుంది. ప్రజాస్వామ్యంలో పోటీచేసే ప్రాథమిక హక్కును కాపాడటానికి, కేవలం అటువంటి బాధితులకు మరో అవకాశం కల్పించాలనే సదుద్దేశంతోనే ఈ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రమంతటా కాకుండా ఎక్కడైతే శాంతిభద్రతల సమస్యలతో నామినేషన్ వేయలేకపోయామని ఫిర్యాదులు అందాయో.. వాటిని మాత్రమే పరిశీలించి, అవసరమైనచోట ఎన్నికల ప్రక్రియ తేదీని రెండు రోజులు పొడిగించాలని కోర్టు స్పష్టం చేసింది. అర్హులైన అభ్యర్థులు ప్రశాంతంగా, ఎలాంటి భయభ్రాంతులు లేకుండా నామినేషన్లు దాఖలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తిని సుప్రీంకోర్టు పూర్తిగా గౌరవించింది. ఎన్నికల అధికారిని గానీ, వారి యంత్రాంగాన్ని గానీ ఎలాంటి ఆక్షేపణ చేయకపోగా.. అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయి ఆధారాలతో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకునే సర్వాధికారాలు రాష్ట్ర ఎన్నికల అధికారికే ఉన్నాయని స్పష్టం చేసింది. రాజకీయ ప్రయోజనాల కోసం కోర్టు తీర్పును వైసీపీ వారు తమకు నచ్చినట్లు వక్రీకరించడం సరికాదు' అన్నారు.

'ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో నామినేషన్ల తుది జాబితా ప్రకటనకు చివరి రోజైన నేపథ్యంలో సుప్రీంకోర్టు వెలువరించిన ఆదేశాలను గౌరవిస్తున్నాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ప్రశాంతమైన, పారదర్శకమైన వాతావరణంలో జరగడం అత్యంత కీలకమని సుప్రీం స్పష్టం చేసింది. ఎన్నికలను నిష్పాక్షికంగా నిర్వహించే విషయంలో రాష్ట్ర ఎన్నికల అధికారికి పూర్తి స్వేచ్ఛ, అధికారాలు ఉన్నాయని ధర్మాసనం పునరుద్ఘాటించింది. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు, బెదిరింపులు, అడ్డంకుల వల్ల నామినేషన్లు వేయలేకపోయామని ఇప్పటికే అనేకమంది అభ్యర్థులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. వాటితో పాటు ఆధారాలను నిష్పక్షపాతంగా పరిశీలించి.. శాంతిభద్రతల లోపం కారణంగానే నామినేషన్ వేయలేకపోయారని నిర్ధారణకు వస్తే, బాధిత అభ్యర్థులకు మళ్లీ నామినేషన్ వేసే వెసులుబాటు కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఫిర్యాదులపై కేవలం ఒక్క రోజు వ్యవధిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారి నిర్ణయం తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. ఎక్కడైతే అభ్యర్థులు మళ్లీ నామినేషన్లు వేసేందుకు అర్హత సాధిస్తారో, ఆయా ప్రాంతాల్లో నామినేషన్ల తుది జాబితా ప్రకటన తేదీని మరో రెండు రోజుల పాటు పొడిగించాలని ఆదేశించింది. శాంతిభద్రతల సమస్య ఎవరి వల్ల వచ్చింది అనే రాజకీయ అంశాల జోలికి వెళ్లకుండా, కేవలం ఎన్నికల వ్యవస్థ పవిత్రతను, అభ్యర్థుల ప్రాథమిక హక్కులను కాపాడే ఉద్దేశంతోనే సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అభ్యర్థుల నుంచి అందిన ఫిర్యాదులు, ఆధారాల మెరిట్స్ ప్రకారం స్వతంత్ర నిర్ణయం తీసుకునే సర్వాధికారాలను రాష్ట్ర ఎన్నికల అధికారికి అప్పగించింది.' అని వెంకటేశ్వర్లు వివరించారు.

**సుప్రీంకోర్టు ఆదేశాలను రాజకీయం చేయొద్దు.. తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నాం**

'సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా వైసీపీ నాయకులు కావాలని రాజకీయం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టించేలా భిన్న భాష్యాలు చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. న్యాయస్థానం ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలను వక్రీకరించి ప్రచారం చేయడం సరికాదు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వ్యవహారాల్లో నేరుగా జోక్యం చేసుకోవడం లేదని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత, దానికి అవసరమైన పూర్తి అధికారాలు, స్వేచ్ఛ రాష్ట్ర ఎన్నికల అధికారికే ఉన్నాయని న్యాయస్థానం పునరుద్ఘాటించింది. 19 ప్రాంతాల్లో మళ్లీ నామినేషన్లు వేయించాలని కోర్టు చెప్పిందంటూ, అలాగే ఏపీ ప్రభుత్వంపైనా, ఎన్నికల కమిషన్‌పైనా సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదు. సుప్రీంకోర్టు ఎలాంటి నిర్దిష్ట సంఖ్యను గానీ, ఫలానా నియోజకవర్గాలను గానీ ప్రస్తావించలేదు. ఎవరి తప్పిదం వల్ల జరిగిందనే అంశంపై కూడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. శాంతిభద్రతల సమస్యల వల్ల నామినేషన్లు వేయలేకపోయామని ఇప్పటివరకు ఎవరైతే ఫిర్యాదులు ఇచ్చారో, ఆ ఫిర్యాదులు, ఆధారాలను పరిశీలించి నిర్ణయం తీసుకునే బాధ్యతను మాత్రమే ఎన్నికల అధికారికి అప్పగించారు. 19 చోట్ల సమస్యలు ఉన్నాయని ప్రచారం జరుగుతున్నప్పటికీ, అందులో 8 ఒక్క కడప జిల్లాలోనే ఉన్నాయని చెబుతున్నారు. అయితే, ఈ శాంతిభద్రతల సమస్యలకు ఫలానా పార్టీ లేదా ఫలానా వ్యక్తి బాధ్యులని సుప్రీంకోర్టు ఎక్కడా పేర్కొనలేదు. అసలు ఆ విషయం కోర్టు విచారణ పరిధిలోని అంశమే కాదు. గత 2021 నాటి స్థానిక సంస్థల ఎన్నికల నాటి పరిస్థితులను, అరాచకాలను ఒక్కసారి గుర్తుచేసుకుంటే.. ఆనాటితో పోలిస్తే నేడు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ప్రశాంతమైన వాతావరణంలో జరుగుతున్నాయి. వైసీపీ ప్రతి చిన్న విషయాన్ని రాజకీయం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని, ఎన్నికల కమిషన్ తనకున్న పూర్తి అధికారాలతో నిష్పాక్షికంగా నిర్ణయం తీసుకుని ఎన్నికల ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకెళ్తుంది' అని పోసాని వివరించారు.

# మచిలీపట్నం 60 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేయాలి

- విబేధాలకు తావులేకుండా స్థానిక ఎన్నికల్లో పని చేయాలి
- మనం చేసిన మంచిని, చేయబోయే అభివృద్ధిని ప్రతి గడపకూ చేరుద్దాం
- సమన్వయంతో బందరు గడ్డపై కూటమి జెండా ఎగరేద్దాం: మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): చారిత్రక మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి జెండాను రెపరెపలాడించడమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ పని చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నంలోని వేడుక ఫంక్షన్ హాల్‌లో కూటమి బలపరిచిన అభ్యర్థుల పరిచయ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, బీజేపీ నాయకుడు పంతం గజేంద్ర, మచిలీపట్నం మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ... 'సుదీర్ఘ చర్చలు, సమన్వయం అనంతరం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా అబ్దుల్ అబీదాను కూటమి తరపున అధికారికంగా ప్రకటించాం. రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సంయుక్తంగా చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. స్థానికంగా ఉన్న 60 డివిజన్ల నాయకులను, కూటమి భాగస్వామ్య పక్షాలను సంప్రదించి ఏకాగ్రీవంగా అబీదా పేరును ఖరారు చేశాం' అని స్పష్టం చేశారు. దేశంలోనే రెండవ అతి పురాతన మున్సిపాలిటీగా చరిత్రకెక్కిన మచిలీపట్నాన్ని గతేడాది కార్పొరేషన్‌గా తీర్చిదిద్దింది. రాబోయే రోజుల్లో 15వ ఆర్థిక సంఘం నిధులు, కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం, హ్యామ్ ఫండ్స్ ద్వారా కార్పొరేషన్‌కు కోట్లాది రూపాయల నిధులను అదనంగా తీసుకువచ్చి మౌలిక వసతులు కల్పిస్తున్నాం. పోలింగ్ తేదీ నాటికి ప్రచారానికి కేవలం నాలుగున్నర రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నందున, నాయకులంతా ఏమాత్రం అలసత్వం వహించకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పెద్ద నగరాలతో పోలిస్తే ఇక్కడ ఒక్కో డివిజన్ పరిధిలో 2000 నుండి 3000 వరకు మాత్రమే ఓట్లు ఉన్నందున ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలవడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లకు నమ్మకం కలిగించడం ముఖ్యమని, ఏ సమస్య వచ్చినా మేమున్నామనే ధైర్యాన్ని ప్రతి ఇంటికీ వెళ్లి కల్పించాలని నాయకులకు కూటమి పార్టీల నేతలు దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికల్లో కూటమిలోని మూడు పార్టీలు స్నేహపూర్వక వాతావరణంలో పోటీ చేస్తున్నాయి. డివిజన్ల వారీగా అభ్యర్థులు ఎవరైనా సరే మిగిలిన రెండు పార్టీల నేతలు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు.

తెలుగుదేశం అభ్యర్థి ఉన్నచోట జనసేన, బీజేపీ నాయకులు గెలుపు కోసం కృషి చేయాలి. జనసేన పోటీ చేసేచోట టీడీపీ, బీజేపీ కేడర్ వెన్నంటి నిలవాలి. బీజేపీ బరిలో ఉన్న స్థానాల్లో టీడీపీ, జనసేన శ్రేణులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. ఇదే సమయంలో పార్టీల నిర్ణయానికి వ్యతిరేకంగా పనిచేసినా, కోవర్టు రాజకీయాలకు పాల్పడినా వారిపై సీరియస్ చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లకు గాను అన్నిటినీ కైవసం చేసుకుని... ఈ విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, బీజేపీ నేతలకు కానుకగా అందిస్తామని నేతలు ధీమా వ్యక్తం చేశారు. సమిష్టి కృషితో మచిలీపట్నం కార్పొరేషన్‌పై కూటమి జెండా ఎగురవేద్దామని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.

# నెల్లూరులో కుదిరిన సయోధ్య

- 58 డివిజన్లలో టీడీపీ అభ్యర్థులు
- జనసేన, బీజేపీలకు 14 డివిజన్లు ఖరారు
- త్రిశూల వ్యూహంతో సమర శంఖం

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చింది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సిటీ ఎమ్మెల్యే, మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్రలతో జరిపిన చర్చలు సఫలీకృతమయ్యాయి. సిటీ, రూరల్‌లో జనసేనకు నాలుగు, బీజేపీకి మూడు చొప్పున మొత్తం 14 డివిజన్లు కేటాయించారు. మిగిలిన 58 డివిజన్లలో టీడీపీ అభ్యర్థులు బరిలో నిలిచారు.సీట్ల సర్దుబాటు పూర్తవడంతో కూటమి అభ్యర్థులు ఎన్నికల సమరానికి సిద్ధమవుతున్నారు. సమన్వయంతో ప్రచారం నిర్వహించి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇవ్వాలని త్రిశూల వ్యూహంతో ముందుకు సాగుతున్నారు.





# బంగాళాఖాతంలో అల్పపీడనం ముప్పు

### వచ్చే వారంలో కోస్తాంధ్రలో భారీ వర్షాలు

అమరావతి (చైతన్యరథం): ఉత్తర అండమాన్ సముద్రంలోకి ప్రవేశించనున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శుక్రవారం నాటికి ఆగ్నేయ, దానిని ఆనుకుని ఉన్న తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ అల్పపీడనం వాయవ్య దిశగా కదులుతూ ఆ తదుపరి మూడు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో రాబోయే వారంలో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆదివారం నుంచి మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు నిర్ణయించిన సమయానికి వెనక్కి తిరిగి రావాలని సూచించారు. గురువారం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరింది.

# వైసీపీకి భారీ షాక్



### టీడీపీలోకి మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వందలాది కుటుంబాలు

సాలూరు/పాచిపెంట (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, పాచిపెంట మండలాల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పలువురు వైసీపీ మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఆ పార్టీని వీడి తెలుగుదేశంలో చేరారు. రాష్ట్ర మంత్రి సంధ్యారాణి సమక్షంలో వీరంతా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. సాలూరు మండలం కారసువలస పంచాయతీ మాజీ సర్పంచ్ ఒంటి లక్ష్మీతో కలిసి గాడివలస గ్రామానికి చెందిన 150 మంది గిరిజనులు, అన్నంరాజువలస పంచాయతీ పందిరిమామిడివలస గ్రామం నుంచి 200 మంది గిరిజనులు టీడీపీలో చేరారు. పాచిపెంట మండలం పనుకువలస పంచాయతీ మాజీ సర్పంచ్ ఆత్మకూరు ఏడుకొండలు, పాచిపెంట మాజీ ఎంపీటీసీ దండి ఏడుకొండలు, కేసలి పంచాయతీ నుంచి ఆకుల వసంతరావు, 40 కుటుంబాలు, పద్మాపురం పంచాయతీ మాజీ సర్పంచ్ బద్నాన వీరయ్య తమ కుటుంబాలతో వైసీపీని వీడి సైకిల్ ఎక్కారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు మంత్రి సంధ్యారాణి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆమె భరోసానిచ్చారు.

## గోపాలరావు కుటుంబానికి ప్రభుత్వపరంగా న్యాయం జరిగేలా కృషి చేస్తాం: కొమ్మారెడ్డి కిరణ్



తాడేపల్లి (చైతన్యరథం): తాడేపల్లి మండలం చిర్రావూరు గ్రామంలో రైతు గోపాలరావుకు చెందిన పశువుల పాకలో జరిగిన అగ్నిప్రమాదంలో ఒక గేదె మృతి చెందగా మరో 7 నుంచి 10 గేదెల వరకు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ ఘటనలో సుమారు రూ.15 లక్షల మేర నష్టం వాటిల్లినట్టు అంచనా. ఈ ఘటనపై టీడీపీ తాడేపల్లి మండల మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ స్పందిస్తూ... పశువుల పెంపకంపై ఎంతో మక్కువతో జీవనం సాగిస్తున్న రైతు గోపాలరావుకు ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమన్నారు. ఉన్నత జాతుల గేదెలు, ఆవులను వివిధ ప్రాంతాల నుంచి తీసుకొచ్చి ఎంతో శ్రద్ధగా పెంచుకుంటున్న రైతు కుటుంబం అగ్ని ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిందని పేర్కొన్నారు. మంత్రి లోకేష్ ఆదేశాలతో రూ50వేలు ఆర్థిక సాయం అందించారు. పశువులే జీవనాధారంగా ఉన్న గోపాలరావు కుటుంబానికి జరిగిన నష్టాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని కిరణ్ తెలిపారు. ప్రభుత్వపరంగా తగిన సహాయం అందేలా కృషి చేస్తామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ చిర్రావూరు గ్రామ శాఖ అధ్యక్షుడు కాసరగడ్డ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మక్కపాటి వెంకట కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి కొంకా మునలయ్య, వెలువోలు సుబ్బారావు, లింగాల వీరయ్య, నల్లిబోయిన శ్రీనివాసరావు, వీరిశెట్టి బాజీ, వెలువోలు సతీష్, దావులూరు అనిల్, పరిమిశెట్టి రోహిణి, దేవభక్తుని శ్రీనివాస్, జెట్టి రవి, కాటూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

## ఆత్మకూరు మున్సిపాలిటీ అభ్యర్థులకు బి-ఫారాలు అందజేత: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు (చైతన్యరథం): ఆత్మకూరు నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల సందడి జోరందుకుంది. ఇందులో భాగంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ అభ్యర్థులకు అధికారికంగా బి-ఫారాలను అందజేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 28 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థికి ఆయన స్వయంగా బి-ఫారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలను కూటమి నాయకులు, కార్యకర్తలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. కూటమిలోని అన్ని పార్టీల శ్రేణులు సమన్వయంతో, పరస్పర సహకారంతో ముందుకు సాగి క్షేత్రస్థాయిలో ప్రతి గడపకూ వెళ్లి కూటమి అభ్యర్థుల విజయానికి శ్రమించాలని పిలుపునిచ్చారు. ఆత్మకూరు పట్టణ సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అభ్యర్థులు పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని చూరగొనేలా ప్రతి అభ్యర్థి ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఎన్నికల వేళ నాయకులు, కార్యకర్తలు ఐక్యత ప్రదర్శించాలని, ఎలాంటి వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా ఉమ్మడి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధే ప్రధాన అజెండాగా సాగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ముఖ్య నేతలు, వార్డు అభ్యర్థులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతోనే గ్రామ స్వరాజ్యం

## టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో పంచాయతీరాజ్ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎన్డీయే కూటమి అభ్యర్థులనే ప్రజలు ఆశీర్వదించాలని టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేష్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఒకవైపు కూటమి ప్రభుత్వం, మరోవైపు గతంలో గ్రామీణ వ్యవస్థను సర్వనాశనం చేసిన వైసీపీ పోటీపడుతున్న వేళ, ఎవరికి ఓటెయ్యాలి? ఎందుకు ఓటెయ్యాలి? అన్న స్పష్టత ప్రజలకు ఇవ్వాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఉన్న నాటి నుంచే చంద్రబాబు రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రభుత్వ భవనాల నిర్మాణం, మహిళా సాధికారతకు బాటలు వేసిన చారిత్రాత్మక డ్వాక్రా వ్యవస్థ ద్వారా గ్రామ సీమల రూపురేఖలను సమూలంగా మార్చారు అని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు 2014-19, 2024-26 మధ్య ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో రూ.38,852 కోట్లతో ఏకంగా 77వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, బ్లాక్‌టాప్ రోడ్ల నిర్మాణం రికార్డు స్థాయిలో పూర్తయింది. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో గ్రామీణ రోడ్ల నిర్మాణం కేవలం 884 కిలోమీటర్లకే పరిమితమైంది. అధికారమూ, అవకాశమూ చేతిలో ఉన్నప్పుడు గ్రామాల మౌలిక వసతులపై కనీస శ్రద్ధ పెట్టని జగన్మోహన్ రెడ్డికి నేడు ఓట్లు అడిగే హక్కు ఎక్కడుంది? అధికారంలో ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిన వైసీపీ, నేడు ప్రతిపక్షంలో ఉండి కనీసం శాసనసభకు వెళ్లి ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం కూడా చేయలేకపోతోందని రాజేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శాసనసభను సైతం బహిష్కరించే నిర్వాకపు పార్టీని గ్రామీణ ప్రజలు అసలు పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరమే లేదని, నైతికత కోల్పోయిన వైసీపీని తిరస్కరించి, పల్లెల పునర్నిర్మాణం కోసం ఎన్డీయే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**పల్లెల నిధులను కొల్లగొట్టిన వైసీపీకి ఓట్లు అడిగే నైతికత లేదు**

గ్రామాల్లో ఎన్నికలు జరుగుతున్న ఈ సమయంలో ఎవరికి ఓటు వేయాలి? ఎందుకు వేయాలి? అన్న పూర్తి స్పష్టత ప్రజలకు ఉండాలి. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో గ్రామాలు నిధులు లేక అల్లాడిపోతే, కూటమి ప్రభుత్వం రాగానే పల్లెలకు ప్రాణం పోశామని రాజేష్ స్పష్టం చేశారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన దాదాపు రూ.4,200 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే విడుదల చేసి, పంచాయతీరాజ్ వ్యవస్థకు జవసత్వాలు అందించింది. మైకు దొరికినప్పుడల్లా 'వార్డు మెంబర్ నుంచి సీఎం వరకు 97 శాతం మనవాళ్లే' అని గొప్పలు చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి పాలనలో... ఆయన పార్టీ నుంచే ఎన్నికైన సర్పంచులు, ఎంపీటీసీలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్‌ను ఎందుకు ముట్టడించాల్సి వచ్చింది? పంచాయతీరాజ్ కమిషనర్‌ను ఎందుకు ఘెరావ్ చేశారు? రూ.9,600 కోట్ల కేంద్ర ఆర్థిక సంఘం నిధులను జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తే ప్రజల ముందు డిఫాల్టర్లుగా మిగిలిపోతున్నామని వైసీపీ సర్పంచులే స్వయంగా ధర్నాలు చేసిన దుస్థితి ఆ రోజుల్లో కనిపించింది. గ్రామాల నిధులు కాజేసి, సొంత ప్రజాప్రతినిధులనే రోడ్డుపై నిలబెట్టిన జగన్‌కు నేడు ఓట్లు అడిగే నైతికత ఉందా? వైసీపీ హయాంలో కేంద్ర నిధులను దారి మళ్లించడమే కాకుండా, స్టేట్ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి పంచాయతీరాజ్ శాఖకు కనీస కేటాయింపులు కూడా చేయలేదు. కానీ మన కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా 'పల్లె పండుగ 3.0'ను ఘనంగా ప్రారంభించాం.

రూ.11,085 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుడితే అందులో సుమారు రూ.5,600 కోట్లకు పైగా నిధులను రాష్ట్ర బడ్జెట్ (కన్సాలిడేటెడ్ ఫండ్) నుంచే నేరుగా కేటాయించాం. నాడు ప్రజల ముక్కుపిండి పన్నులు వసూలు చేసి కూడా గ్రామాలకు పైసా విదల్చని వైసీపీ నాయకులు నేడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు? దీనికి ప్రజల ముందు వైసీపీ సమాధానం చెప్పి తీరాలి. 2014-19, 2024-26 మధ్యకాలంలో టీడీపీ, కూటమి ప్రభుత్వంలో రూ.38,852 కోట్ల భారీ వ్యయంతో ఏకంగా 77,083 గ్రామీణ సీసీ రోడ్లు, బీటీ రోడ్లను నిర్మించాం. దీనికి నా సొంత గ్రామమే ప్రత్యక్ష నిదర్శనం.

మా వేమూరు నియోజకవర్గం చుండూరు మండలంలోని వేడపాలెం గ్రామంలో 2014-19 మధ్య నా సతీమణి శ్రీదేవి ఎంపీటీసీగా సేవలందించారు. ఆ సమయంలో నాటి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు సహకారంతో రూ.98.5 లక్షల నిధులు మంజూరు చేయించి మా దళితవాడలో ఒక్క గజం కూడా మట్టి రోడ్డు మిగలకుండా ప్రైవేటు రోడ్లను సైతం పంచాయతీ రికార్డుల్లో చేర్పించి పూర్తిస్థాయిలో సీసీ రోడ్లుగా మార్చాం. మరి 2019-24 మధ్య వైసీపీ పాలనలో అదే గ్రామంలో ఒక్క రోడ్డునైనా సీసీ రోడ్డుగా మార్చారా? అని సవాల్ విసురుతున్నాం. చేతిలో అధికారమున్నా గ్రామాల గొంతు కోసి, పంచాయతీ నిధులను దోచుకుని, నేడు కనీసం శాసనసభకు కూడా వచ్చే ధైర్యం లేని వైసీపీ నాయకులను ప్రజలు ఎందుకు నమ్మాలి? గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసం కోసం, పల్లెల పునర్నిర్మాణం కోసం ఎన్డీయే కూటమి అభ్యర్థులను ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని రాజేష్ ప్రజలకు పిలుపునిచ్చారు.

**పల్లెల ప్రగతి కూటమితోనే సాధ్యం.. వైసీపీకి ఓట్లు అడిగే నైతికత లేదు**



గ్రామసీమల రూపురేఖలను మార్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఘనతలను, గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రాజేష్ గణాంకాలతో సహా ఎండగట్టారు. పల్లెల్లో రోడ్డు కనెక్టివిటీ అంటే గ్రామం లోపల మాత్రమే కాదు.. గ్రామం నుంచి మండలానికి, మండలం నుంచి పట్టణానికి, పట్టణం నుంచి జిల్లా కేంద్రానికి, అక్కడి నుంచి రాష్ట్ర రాజధాని దాకా సమగ్ర రోడ్ కనెక్టివిటీ నెట్‌వర్క్‌ను నిర్మించిన చరిత్ర నారా చంద్రబాబుది. అందుకే ఎన్డీయే కూటమిగా మేము సూటిగా ప్రజల కళ్లలోకి చూసి ఓటు అడిగే నైతికతతో ముందుకు వెళ్తున్నాం. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ఐదేళ్లలో ఏం చేసింది? అప్పుడు ఉన్న బడ్జెట్టే ఇప్పుడూ ఉంది, అప్పుడున్న అధికార యంత్రాంగమే ఇప్పుడూ ఉంది. కానీ చేయడానికి సంకల్పం లేని పాలకుడు ఆ రోజున ఉండబట్టే గ్రామీణ మౌలిక వసతులు పూర్తిగా నాశనమ య్యాయని మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పవన్‌కల్యాణ్ బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామాల ముఖచిత్రం మారింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.4,500 కోట్ల ప్రతిపాదనతో మొదలుపెట్టి కేంద్ర, రాష్ట్ర సమన్వయంతో ఏకంగా రూ.10,500 కోట్ల వ్యయంతో 30వేల పనులకు శ్రీకారం చుట్టాం. పల్లె పండుగ 3.0లో రూ.110 కోట్లతో 1,000 కి.మీ. మేజిక్ డ్రైన్ల నిర్మాణానికి పూనుకున్నామని వివరించారు. గిరిజనుల కష్టాలు తీర్చి రాష్ట్రాన్ని 'డోలీ రహిత ఆంధ్రప్రదేశ్'గా మార్చే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్‌ను అమలు చేస్తూ ఇంటి వద్దకే పౌర సేవలు అందిస్తున్నాం. గత ఐదేళ్లలో గ్రామ పంచాయతీల ఖాతాల్లోని రూ.9,600 కోట్ల కేంద్ర ఆర్థిక సంఘం నిధులను జగన్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తే, సొంత పార్టీ సర్పంచులే రోడ్డెక్కి ధర్నాలు చేసిన చరిత్ర వైసీపీది.

**గ్రామీణ వికాసానికి కూటమి ప్రభుత్వమే శ్రీరామరక్ష**

పారదర్శకత, జవాబుదారీతనంతో గ్రామాల అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానిది. గతంలో వైసీపీ పాలనలో అట్టడుగున పడిపోయిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థను స్వల్ప కాలంలోనే దేశంలో అగ్రస్థానంలో నిలిపామని స్పష్టం చేశారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో గత జగన్మోహన్ రెడ్డి పాలనలో దేశంలోనే చిట్టచివరి స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్, కూటమి ప్రభుత్వ నిరంతర కృషితో నేడు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

కేంద్ర పంచాయతీరాజ్ శాఖ రూపొందించిన నివేదిక ప్రకారం 'జవాబుదారీతనం' విభాగంలో గతంలో అట్టడుగున ఉన్న ఆంధ్రప్రదేశ్, నేడు దేశంలోనే 6వ స్థానానికి ఎగబాకింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక జాతీయ పంచాయతీరాజ్ అవార్డుల్లో ఏపీ ఏకంగా 5 అవార్డులను కైవసం చేసుకుంది. ఎస్ఎన్ఏ స్పర్శ్ చెల్లింపు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసిన తొలి రాష్ట్రాల్లో ఏపీ ముందుండటం వల్ల 'సాస్కీ' పథకం కింద రాష్ట్రానికి రూ.250 కోట్ల అదనపు నిధులు లభించాయి. అలాగే 'స్వర్ణ పోర్టల్' ద్వారా అత్యంత పారదర్శకంగా రూ.1,618 కోట్ల పన్నుల వసూళ్లు సాధించాం.

గతంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులుగా ఉన్న చట్టాన్ని కూటమి ప్రభుత్వం సవరించింది. డెమోగ్రాఫిక్ మేనేజ్‌మెంట్‌ను దృష్టిలో పెట్టుకుని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేలా చట్ట సవరణ చేసి ప్రజాస్వామ్య అవకాశాలను విస్తరించాం. సూపర్ ఎల్-నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగం ఇబ్బందుల్లో పడి, గ్రామీణ ఉపాధిపై ప్రభావం పడుతున్న తరుణంలో పేదలకు ప్రభుత్వం దన్నుగా నిలిచింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా రూ.30,000 కోట్ల విలువైన జల్ జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేశాం. తద్వారా రాష్ట్రంలో మిగిలిపోయిన ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి అందించేందుకు మార్గం సుగమం చేశామన్నారు.

**రూ.16వేల కోట్ల కేంద్ర నిధులు రాకుండా అడ్డుకున్న కుట్ర వైసీపీది**

రాష్ట్రానికి కేంద్రం నుంచి దక్కాల్సిన రూ.16వేల కోట్ల నిధులు రాకుండా ఎన్నికలను అడ్డుకోవాలని వైసీపీ చూస్తే... ఆ కుట్రలను ఛేదించి ఎన్నికలు నిర్వహిస్తున్న ప్రజాస్వామ్య ప్రభుత్వం ఎన్డీయే కూటమి అని రాజేష్ స్పష్టం చేశారు. ప్రజల పట్ల నిరంతరం జవాబుదారీతనంతో పనిచేసే ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి, ప్రజలకు దక్కాల్సిన రూ.16వేల కోట్ల అభివృద్ధి నిధులను అడ్డుకోవాలని చూసిన విధ్వంసకర వైసీపీకి మధ్య ఉన్న తేడాను ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు. పట్టణ, గ్రామీణ పౌర సమాజం అంతా ఏకతాటిపై నిలిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థాయిల్లో, అన్ని స్థానాల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాజేష్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజాక్షేత్రంలోను, న్యాయస్థానాల్లోను గొడ్డలి పార్టీకి భంగపాటు

- సొంత జిల్లాలోనే దందాగిరి చేయిస్తూ పెడబొబ్బలు పెడుతున్నారు
- సుప్రీంకోర్టు తీర్పులకూ వక్రభాష్యాలు చెప్తారా
- ఓటమి భయంతోనే జగన్‌రెడ్డి అరాచకాలు
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు, మేయర్, చైర్మన్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ అంతటా ప్రశాంతంగా సాగుతుంటే జగన్మోహన్ రెడ్డి తన సొంత ఉమ్మడి కడప జిల్లాలోనే రౌడీయిజం, దందాగిరి చేయిస్తూ పెడబొబ్బలు పెడుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'వైసీపీ నేతలు నామినేషన్లు వేయడానికి వెళ్తున్నారా లేక యుద్ధానికి వెళ్తున్నారా? మీ నామినేషన్ పత్రాలను మీరే చింపేసుకుని, విధుల్లో ఉన్న పోలీసులపై దాడులు చేస్తారా? మహిళా కానిస్టేబుళ్లపై దాడులకు తెగబడతారా? పోలీసుల రక్తం కళ్లచూసే దుర్మార్గానికి ఒడిగడతారా? ఈ అరాచకాల ద్వారా జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? 'వై నాట్ 175' అంటూ విర్రవీగితే ప్రజలు ఛీత్కరించి కేవలం 11సీట్లకే పరిమితం చేశారు. అయినా జగన్ తీరు మారలేదు. కనీసం అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం కూడా ఆయనకు లేదు. మొదటి ఏడాదిన్నర కాలం మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపట్టకుండా, సంతకాల ఉద్యమాల పేరుతో కాలయాపన చేస్తూ కుట్రలు పన్నారు. నిరుద్యోగులకు మేలు చేసే మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి ఏకంగా 300 కోర్టు కేసులు వేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కుతంత్రాలు చేసినా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పట్టుదలతో 16వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించారు. దీనిపై కూడా ధర్నాలు, రాస్తారోకోలు చేసి, చివరకు టీచర్లపై దాడులకు దిగి పలాయనం చిత్తగించారు. జగన్‌కు ప్రజాస్వామ్యం అన్నా, ఎన్నికలన్నా ఎంత చిత్తశుద్ధి ఉందో మొన్నటి పర్యటనే నిదర్శనం. 24 గంటల కోసం వచ్చి, మూడు గంటల ప్రెస్‌మీట్ పెట్టి, గవర్నర్‌కు, ఎస్ఈసీకి వినతిపత్రాలు ఇచ్చి వెంటనే బెంగళూరు ప్యాలెస్‌కు పారిపోయారు. ఇక్కడ కార్యకర్తలను, నాయకులను గొడవల్లోకి నెట్టి, తాను మాత్రం ప్యాలెస్‌లో కూర్చొని కుట్రలు పన్నుతున్నారు. వైసీపీ రాజకీయ పతనం ఏ స్థాయికి చేరిందంటే, తన సొంత ఇలాకా అయిన పులివెందులలో కూడా స్థానిక నాయకులను, కింది స్థాయి కార్యకర్తలను 'దయచేసి నామినేషన్లు వేయండి' అని బతిమాలు కోవాల్సిన దుస్థితికి గొడ్డళ్ల పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి దిగజారారు. వైసీపీ శ్రేణులు ఇప్పటికైనా జగన్ మోసపూరిత విధానాలను, కుట్రలను గుర్తించి ఆలోచన చేయాలి' అని ఉమా పిలుపునిచ్చారు.

### ఓటమి భయంతోనే జగన్ అంతర్రాష్ట్ర ముఠాలతో దాడులు

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఘోరంగా తిరస్కరిస్తారనే ముందస్తు భయంతోనే గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంతర్రాష్ట్ర ముఠాలను రంగంలోకి దించి అరాచకాలు సృష్టిస్తున్నారని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన స్పష్టమైన తీర్పును కూడా సాక్షి మీడియాలో వక్రీకరిస్తూ జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. స్థానిక ఎన్నికల అధికారులకు గానీ, రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) గానీ ఎలాంటి అధికారిక ఫిర్యాదులు ఇవ్వకుండా.. హైకోర్టు, సుప్రీంకోర్టు చుట్టూ తిరుగుతూ కాలయాపన చేశారు. 'ఫిర్యాదులు ఉంటే ఎన్నికల సంఘానికి ఇవ్వండి, వారు పరిశీలించి చట్టప్రకారం న్యాయం చేస్తారు' అని సుప్రీంకోర్టు స్పష్టం చేస్తే.. దానికి కూడా వక్రభాష్యాలు చెబుతూ ప్రభుత్వంపై నెపం నెట్టాలని చూడడం సిగ్గుచేటు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు స్వయంగా నామినేషన్ పత్రాలు చింపేసుకుని, కర్రలు, ఇనుప రాడ్లతో రౌడీయిజం చేశారు. దర్శి నియోజకవర్గంలో మహిళా కానిస్టేబుల్ మీద, పోలీసు అధికారుల మీద ఏ



విధంగా దాడులకు తెగబడ్డారో ఉన్నతాధికారులే స్వయంగా ఆధారాలతో సహా బయటపెట్టారు. తమపై ఎవరో దాడి చేశారంటూ అబద్ధాలు అల్లుకుని ఢిల్లీ దాకా వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీల్లోనే విధ్వంసాలు జరిగాయి తప్ప రాష్ట్రంలో ఇంకెక్కడా ఇలాంటి ఘటనలు జరగలేదు. జగన్ తన గుండెల మీద చేయి వేసుకుని సమాధానం చెప్పాలి. గతంలో పుంగనూరులో పఠాన్‌కోట్ నుంచి వచ్చిన సంఘ విద్రోహ శక్తులను, అంతర్రాష్ట్ర ముఠాలను పెట్టి దాడులు చేయించి అభాసుపాలైన చరిత్ర జగన్‌ది. ఇప్పుడు కూడా కత్తులు, కర్రలు, కటార్లతో పోలీసుల మీద రాళ్ళు రువ్వుతూ, కార్లను తగలబెడుతూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. వీరు నామినేషన్లు వేయడానికి వస్తున్నారా లేక యుద్ధం చేయడానికి వస్తున్నారా? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 'చెప్పాం.. చేస్తున్నాం' అన్న నినాదంతో ప్రజా సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తోంది. ఈ వాస్తవాలను కరపత్రాల రూపంలో ప్రతి ఇంటికీ ధైర్యంగా తీసుకెళ్తున్నాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదల కోసం ఏకంగా 76వేల కోట్ల రూపాయలతో పెన్షన్ల పంపిణీ. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా ప్రతి ఒక్కరికీ వర్తింపు. అన్నదాత సుఖీభవ, పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, 'స్త్రీ శక్తి' ద్వారా ఇప్పటికే మహిళలకు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు విజయవంతంగా సాగుతున్నాయి. కూటమి తరపున విద్యావంతులు, ఉన్నత విలువలున్న బీసీ సోదరులు, మహిళా ప్రతినిధులకు అత్యధికంగా టిక్కెట్లు కేటాయించి ప్రజాక్షేత్రంలో నిలబెట్టాం. గంజాయి బ్యాచ్, దౌర్జన్యాలు చేసే 'రప్పా రప్పా బ్యాచ్' తమకు వద్దని, చెప్పింది చేసి చూపిస్తున్న విద్యావంతులైన కూటమి అభ్యర్థులకే ఓటేస్తామని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. ప్రజల నుంచి వస్తున్న ఈ తిరుగులేని ఆదరణను ఓర్వలేక, ఏడవలేకనే జగన్మోహన్ రెడ్డి తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ఈ కుట్రలు, కుతంత్రాలకు తెరలేపారని దేవినేని ఉమా స్పష్టం చేశారు.

### నామినేషన్లు చింపుకుని డ్రామాలు.. పట్టిసీమ నీళ్లు తాగుతూనే చంద్రబాబుపై విషం కక్కుతారా?

రాష్ట్రంలో మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ అంతటా ప్రశాంతంగా సాగుతుంటే కేవలం ఓటమి భయంతోనే జగన్మోహన్ రెడ్డి తన సొంత జిల్లాలో గొడవలు సృష్టించి అభాసుపాలయ్యారని ఉమా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉమ్మడి కడప జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీలైన రాజంపేట, ఎర్రగుంట్ల, కడప, రాయచోటి, కమలా పురం, పులివెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరుతో పాటు పుంగనూరులోనే ఈ విధ్వంసాలకు తెరలేపారు. ఎన్నికల్లో పోటీచేస్తే ప్రజలు చిత్తుగా ఓడిస్తారని తెలిసి, 'మమ్మల్ని నామినేషన్లు వేయనివ్వలేదు' అనే సాకు వెతుక్కోవడానికే వైసీపీ నేతలు కుట్రపన్నారు. తమ నామినేషన్ పత్రాలను తామే చింపుకుని, కత్తులు, కర్రలతో గూండాలను దింపి, సొంత కార్లను తగలబెట్టుకుంటూ రాష్ట్రంపై బురదజల్లుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు అంతా ప్రశాంతంగా నామినేషన్లు వేసుకుంటున్నారు. ఎక్కడా లేని అభ్యంతరం ఒక్క 'గొడ్డలి పార్టీ', 'రప్పా రప్పా బ్యాచ్', 'గంజాయి బ్యాచ్'కి మాత్రమే ఎందుకు వస్తోంది? పోలీసులు, ఎన్నికల సంఘం పారదర్శకంగా పనిచేస్తుంటే, హైకోర్టులో మొట్టికాయలు పడ్డాక సుప్రీంకోర్టులో చెప్పుకోవడానికే ఈ కృత్రిమ అరాచకాలు సృష్టించి మీడియాలో వక్రభాష్యాలు ప్రచారం చేస్తున్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చొని జగన్ తాగేది, స్నానం చేసేది, బ్యారేజీ ఎక్కితే చూసేది చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన పట్టిసీమ గోదావరి నీళ్లే. 'పట్టిసీమ దండగ, పంపులు పీకేస్తా' అన్న జగన్‌కు దేవుడు రాసిన స్క్రిప్ట్ ఇది. విజనరీ చంద్రబాబు కేవలం ఐదు నెలల్లోనే పట్టిసీమ పూర్తిచేసి ఇప్పటివరకు 500 టీఎంసీల గోదావరి జలాలను తరలించారు. ఎల్-నినో పరిస్థితుల్లోనూ ఈ ఏడాది 65 టీఎంసీలు తరలించి 13లక్షల ఎకరాల కృష్ణా డెల్టా రైతాంగాన్ని, విజయవాడ, గుంటూరు నగరాల తాగునీటి అవసరాలను ఆదుకున్నారు. అలాంటి ప్రాజెక్టును అవహేళన చేసిన జగన్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు ఉందా? పట్టిసీమ వల్ల మిగిలిన నీటితో హంద్రీ-నీవా, గాలేరు-నగరి, ముచ్చుమర్రి, మల్యాల ద్వారా గండికోటకు తరలించి కుప్పం, హిందూపూర్, మడకశిర దాకా రాయలసీమ తాగునీటి కష్టాలను తీర్చిన ఘనత చంద్రబాబుది. అటు పురుషోత్తపట్నం ద్వారా 30టీఎంసీలు తరలించి పిఠాపురం ఆయకట్టుతో పాటు ఏలేరు, కణితి రిజర్వాయర్ల ద్వారా విశాఖ నగరానికి తాగునీరు అందించారు. విశాఖలో నీళ్లు లేవని మొన్న జగన్ ప్రెస్‌మీట్ పెట్టి చొక్కా, లాగు ఊడేలా మాట్లాడితే.. 24 గంటల్లోనే వానదేవుడు కరుణించి రిజర్వాయర్లను నింపాడు. ఐదేళ్లు తెరలు కట్టుకుని పరిపాలన చేసి, అమరావతి రైతులను వేధించినందుకే ప్రజలు జగన్‌ను 11 సీట్లకు పరిమితం చేశారు. 28 నెలలుగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేని జగన్, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను చూసి వణికిపోతున్నారు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మాని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను ఎదుర్కోవాలని ఉమా హితవు పలికారు.

### అమరావతి, పోలవరం పరుగులు చూసి జగన్‌లో అసూయ.. స్థానిక ఎన్నికల్లో 'రప్పా రప్పా భూతాన్ని' భూస్థాపితం చేయాలి

రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్ట్, రాజధాని అమరావతి నిర్మాణాలు శరవేగంగా సాగుతుంటే, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఎంపీలు, ఎమ్మెల్యేలను అడ్డంపెట్టుకుని రాష్ట్రంలో రక్తచరిత్ర సృష్టించే కుట్రలు చేస్తున్నారని ఉమా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో టీడీపీ హయాంలో 72% పూర్తయిన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కించింది. డయాఫ్రమ్ వాల్ పూర్తయి, ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు పరుగులు తీస్తున్నాయి. వచ్చే ఏడాది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఫేజ్-1 పోలవరాన్ని జాతికి అంకితం చేయబోతున్నాం. రాజధాని అమరావతిలో 30 వేల నుంచి 40వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు, ఐకానిక్ భవనాలు, ఎన్జీవో భవనాలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లు పూర్తయి మంత్రులు, జడ్జిల క్వార్టర్లు తుదిదశకు చేరాయి. ఈ అద్భుత ప్రగతిని చూడటానికి జగన్‌కు కళ్లు లేవు, అటువైపు వెళ్లడానికి మనసొప్పదు. సొంత బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డిని చంపించి, ఆ రోజు మా చేతిలో గొడ్డలి పెట్టి 'నారాసుర రక్త చరిత్ర' అంటూ సానుభూతితో 151 సీట్లు గెలిచారు. చివరికి పాపం పండి ప్రజలు 151లోంచి '5' తీసేసి 11 సీట్లకు పరిమితం చేశారు. అయినా జగన్‌లో మార్పు రాలేదు. ఉమ్మడి కడప జిల్లాలోని 8మున్సిపాలిటీలతో పాటు దర్శి, పల్నాడు, పుంగనూరుల్లో ఎంపీలు మిథున్ రెడ్డి, అవినాష్ రెడ్డిలను ముందుపెట్టి తామే దాడులు చేయించి, మళ్లీ సాక్షి పత్రిక, టీవీల్లో 'నారాసుర రక్తచరిత్ర' అని హెడ్డింగులు పెట్టి ప్రజలను మోసం చేయాలని బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని కుట్రలు పన్నుతున్నారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే జగన్ ఏకైక పని. డీఎస్సీపై 300 కేసులు వేశారు, సర్వేలపై కేసులు వేశారు, చివరకు తామే నామినేషన్లు చింపుకుని కోర్టులకు వెళ్తున్నారు. కోర్టులో వేసే పిటిషన్లకు, వీరు బయట చేసే రచ్చకు సంబంధమే ఉండదు. సీబీఐ, ఈడీ అక్రమాస్తుల కేసుల్లో ముద్దాయిగా నిలబడాల్సిన జగన్.. డిశ్చార్జ్ పిటిషన్లు, చట్టంలోని లొసుగులతో కాలయాపన చేస్తూ, ప్రెస్ మీట్లలో కోర్టులనే నిందించే స్థాయికి దిగజారారు. తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో కూడా పోటీ చేయడానికి నాయకులు ముందుకు రాకపోతే, స్థానిక కార్యకర్తలను, నాయకులను బతిమాలుకోవాల్సిన దయనీయ స్థితికి వైసీపీ చేరుకుంది. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలి అన్నట్లుగా.. ప్రజలు 11 సీట్లతో వైసీపీ అనే 'రప్పా రప్పా భూతాన్ని' సీసాలో బంధించారు. ఆ భూతం ఇప్పుడు సీసాలో పైకి కిందికి కదులుతోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిరడాగా పెట్టి, ఆ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయాలి. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ, మంత్రి నారా లోకేష్ సమష్టి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం 'చెప్పాం.. చేస్తున్నాం' అంటూ పేదలకు దాదాపు రూ.1.5 లక్షల కోట్ల సంక్షేమం, రూ.2 లక్షల కోట్ల అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోంది. ఈ సుపరిపాలన చూసి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమన్వయంతో కష్టపడి స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతానికి పైగా స్థానాలను గెలుచుకుని చారిత్రక విజయాన్ని సాధించాలని దేవినేని ఉమా పిలుపునిచ్చారు.

### ప్యాలెస్‌లో చెల్లి పెళ్లికి చోటివ్వని జగన్‌కు ప్రజల గురించి మాట్లాడే అర్హత ఉందా?

ఎన్నికల బరిలో నిలబడలేక పోలీసులపై దాడులు చేస్తూ, సొంతంగా నామినేషన్ పత్రాలు చింపుకుని ప్రభుత్వంపై బురదజల్లే దుర్నీతికి వైసీపీ పాల్పడుతోందని ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారి స్వయంగా వివరించిన వివరాలు, మహిళా కానిస్టేబుల్‌పై విసిరిన రాళ్లు, కానిస్టేబుల్ తల పగిలి రక్తం కారిన దృశ్యాలు సాక్ష్యాలుగా నిలిచాయి. ఇవన్నీ ఒక్క దర్శిలోనే కాదు.. పులివెందులలోనూ జరిగాయి. గతంలో మిథున్ రెడ్డి పోలీసు బలగాలను అడ్డం పెట్టుకుని టీడీపీ కార్యకర్తలను, నాయకులను వాహనాలతో తొక్కించిన ఘోరాన్ని ప్రజలు చూశారు. ఉమ్మడి కడప జిల్లాలోని 8 మున్సిపాలిటీల్లో నామినేషన్లు వేయకుండా ఇళ్లలోనే కూర్చుని పత్రాలు చించేసుకుని ఎస్ఈసీ, పోలీసులపై బురదజల్లుతున్నారు. గతంలో తెనాలిలో గంజాయి, మద్యం సీసాలు పెట్టి టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తే సీసీ కెమెరాల్లో ఆధారాలు దొరికినట్లే.. ఇప్పుడు 10 మంది పోలీసులు, మీడియా సాక్షిగా వైసీపీ నేతల బండారం బయటపడింది. 48ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు ఎక్కడ.. హత్యారోపణలు ఎదుర్కొంటున్న రప్పా రప్పా బ్యాచ్ ఎక్కడ? సొంత బాబాయ్‌ను హత్య చేయించి నేడు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. చివరకు సొంత తోబుట్టువు షర్మిల బెంగళూరు ప్యాలెస్‌లో పెళ్లి చేసుకుంటానంటే కూడా కుదరదని వెళ్లగొట్టిన సంకుచిత మనస్తత్వం జగన్‌ది. తోడబుట్టిన చెల్లికే న్యాయం చేయలేని వ్యక్తి ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ఓట్లు అడుగుతున్నారు? ఇలాంటి ఆలోచనలు, కుట్రలు ఉన్న గొడ్డలి పార్టీ, రప్పా రప్పా బ్యాచ్ రాష్ట్రానికి అవసరమా అని వైసీపీ శ్రేణులే ఆలోచించుకోవాలి. చంద్రబాబు పోలవరం నిర్మిస్తున్నారు, పట్టిసీమ ద్వారా డెల్టాను కాపాడారు, పురుషోత్తపట్నంతో విశాఖకు తాగునీరు ఇచ్చారు, భావితరాల భవిష్యత్తు కోసం ప్రపంచ స్థాయి అమరావతి రాజధానిని నిర్మిస్తున్నారు. రూ.1.5 లక్షల కోట్ల సంక్షేమం, రూ.2 లక్షల కోట్ల అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ.. ఒకటో తేదీనే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లిస్తున్నారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు కాపలా పెట్టిన చరిత్ర జగన్‌ది. టీడీపీ నేతలపై అక్రమంగా 90 కేసులు పెట్టి, నన్ను రాజమండ్రి జైల్లో 12 రోజులు నిర్బంధించిన దుర్మార్గాన్ని ఎవరూ మర్చిపోలేదు. జగన్ పెట్టిన అక్రమ కేసులు, వేధింపులు భరించిన ప్రతి కూటమి కార్యకర్త, నాయకుడు నేడు కసితో పనిచేస్తున్నారు. రోజుకు 18 గంటల పాటు శ్రమిస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు. మా నాయకుడి బాటలోనే అందరం బరిలో దిగాం. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో పిచ్చి ఆలోచనలు, కుట్రలు, విధ్వంసాలు మానుకుని ధైర్యముంటే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. కూటమి అభ్యర్థుల భారీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఉమా స్పష్టం చేశారు.

## కూటమి అభ్యర్థులను గెలిపిస్తే విజయనగరం మరింత అభివృద్ధి : ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతిరాజు



విజయనగరం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు కోరారు. బుధవారం విజయనగరం నగరపాలక సంస్థ 46, 47, 48, 49 డివిజన్లలో మేయర్ అభ్యర్థి అవనాపు భార్గవితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని, రౌడీయిజం చేసి ప్రజల్ని భయాందోళనకు గురి చేశారని, గంజాయి అమ్మకాలు చేసి యువత భవిష్యత్తును నాశనం చేశారని ఆరోపించారు. జగన్‌ను ప్రశ్నించే వారిని జైల్లో పెట్టి, వారి కుటుంబ సభ్యులకు రక్షణ లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి పాలనందిస్తున్నారని, కూటమి అభ్యర్థులను గెలిపిస్తే విజయనగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

## మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు బి-ఫామ్ అందజేసిన కిడారి శ్రావణ్ కుమార్



విశాఖపట్నం (చైతన్యరథం): పార్వతీపురం, సాలూరు మున్సిపాలిటీల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయనున్న కౌన్సిలర్ అభ్యర్థులకు ఫామ్-బి పత్రాలను రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కిడారి శ్రావణ్ కుమార్ అందజేశారు. విశాఖపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ అధిష్ఠానం నుంచి ఫామ్-బి పత్రాలను స్వీకరించిన కిడారి శ్రావణ్ కుమార్ పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రతో కలిసి పార్వతీపురం మున్సిపాలిటీకి సంబంధించి పార్టీ తరపున ఎంపికైన కౌన్సిలర్ అభ్యర్థులకు ఫామ్-బి పత్రాలను అందజేశారు. అలాగే సాలూరు మున్సిపాలిటీకి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమన్వయంతో ఎంపికైన కౌన్సిలర్ అభ్యర్థులకు కూడా ఫామ్-బి పత్రాలను అందజేశారు. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన 200 కుటుంబాలు



చీపురుపల్లి (చైతన్యరథం): సీఎం చంద్రబాబునాయుడు పాలన అన్ని వర్గాలను ఆకట్టుకోవడంతోనే పార్టీలకు అతీతంగా అంతా టీడీపీలోకి చేరుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. బుధవారం చీపురుపల్లి మండలం చిననడిపల్లి గ్రామ మాజీ సర్పంచి గడే సత్యవతి, ఉప సర్పంచి వెలిచేటి పద్మ, మాజీ వార్డు సభ్యులు రవితో పాటు 200 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వీరందరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎమ్మెల్యే బేబీ నాయన ఆధ్వర్యంలో భారీ చేరికలు



తెర్లాం (చైతన్యరథం): తెర్లాం మండలం వెలగవలసలో నిర్వహించిన సమావేశంలో 12 గ్రామాలకు చెందిన సుమారు రెండు వేల మంది వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బేబీనాయన, జడ్పీ మాజీ ఛైర్మన్ చిన్నశ్రీను, బుడా ఛైర్మన్ లక్ష్మీనాయుడు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో నలుగురు మాజీ ఎంపీటీసీ సభ్యులు, వెలగవలస, రంగప్పవలస, పనుకువలస, పెరుమాలి, గోపాలవలస, లింగాపురం మాజీ సర్పంచులు ఉన్నారు.

# దేశ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**●నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పోలీసు అమరవీరుల స్మారక స్తూపం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి (చైతన్యరథం): దేశ రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా బుధవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పోలీసు అమరవీరుల స్మారక స్తూపం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు పోలీసులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని మంత్రి పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రత కోసం పోరాడి అమరులైన పోలీసుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజలకు రక్షణ కల్పిస్తూ నేరాల నియంత్రణకు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్న పోలీసుల సేవలు అభినందనీయమని అన్నారు. శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు భద్రతపై భరోసా కల్పించడం ద్వారా పెట్టుబడులు వెల్లువెత్తడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ నేరాల నియంత్రణ, సైబర్ నేరాల కట్టడి, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యమివ్వాలని అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, చట్టం ముందు అందరూ సమానులేననే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని పేర్కొన్నారు.

# బలిజిపేటలో తొలి రోజు మూడు నామినేషన్లు



బలిజిపేట (చైతన్యరథం): బలిజిపేట మండలంలోని 17 ఎంపీటీసీ స్థానాల్లో పోటీచేసేందుకు తొలిరోజు ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లు వేశారు. మండలంలోని అజ్జాడ గ్రామ ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరపున అక్కేన గణేశ్ తమ నామినేషన్‌ను మండల రిటర్నింగ్ అధికారి వెంకటరమణకు అందజేశారు. ఈయనకు మద్దతుగా బలిజిపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు బలిజిపేట బస్టాండు నుంచి ర్యాలీగా వెళ్లి తమ మద్దతు తెలియజేశారు. పెద పెంకి-2 ఎంపీటీసీ స్థానానికి వైకాపా తరపున గుడివాడ కల్యాణి, బలిజిపేట ఎంపీటీసీ స్థానానికి వెలిది తాయారమ్మ తమ నామినేషన్లు వేశారు. ఈ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించేందుకు పార్వతీపురం డీఎస్పీ శేషయ్య బలిజిపేటకు వచ్చి పోలీసులకు కొన్ని సూచనలు చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రతి కదలికపై పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్, సహాయ రిటర్నింగ్ అధికారులు వాణిశ్రీ, బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌వోసీ, నో డ్యూ సర్టిఫికేట్లు అవసరం లేదు : ఎస్ఈసీ




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని 7 జిల్లాల్లోని 19 మున్సిపాలిటీలు మినహా మిగతా అన్ని మున్సిపాలిటీల్లో యథావిధిగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని జిల్లా అధికారులను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల దాఖలుకు ఎన్‌వోసీ, నో డ్యూ సర్టిఫికెట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ఫిర్యాదుతో ఈ సర్టిఫికెట్లపై స్పష్టత ఇస్తున్నట్లు వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల సమయంలో అభ్యర్థులకు తగిన రక్షణ కల్పించాలని అధికారులకు స్పష్టం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో జరిగిన అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకూడదని ఆదేశించారు. అందుకోసం కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీలను ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా రిటర్నింగ్ అధికారులు అదనపు నిబంధనలు విధించకూడదని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిబంధనల ప్రకారం నామినేషన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్ఈసీ ఆదేశించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాలోని 19 పురపాలక సంఘాలు, నగర పంచాయితీల్లో తమను నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకున్నారని అందువలన నామినేషన్ల గడువు పెంచాలంటూ సుప్రీంకోర్టును వైసీపీ ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు.. నామినేషన్ గడువు పెంచేందుకు నిరాకరించింది. అయితే వైసీపీ చేసిన ఫిర్యాదులను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఏడు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో బుధవారం ఎస్ఈసీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా అధికారులకు ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా కీలక ఆదేశాలు జారీ చేశారు.

## స్థానిక ఎన్నికల్లో 90 శాతానికి పైగా స్థానాలు కూటమివే : దేవినేని ఉమా



కొవ్వూరు (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలోని 9వ వార్డులో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఎన్డీఏ కూటమి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి కంతమణి విజయలక్ష్మి, 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మారిశెట్టి సౌజన్యకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ.. లక్షన్నర కోట్ల సంక్షేమం, రెండు లక్షల కోట్ల అభివృద్ధిని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు 90 శాతానికి పైగా స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కొవ్వూరు పట్టణ అభివృద్ధే లక్ష్యంగా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మల సమక్షంలో టీడీపీలోకి భారీ చేరికలు

పాలకొల్లు (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. మంత్రి నిమ్మల రామానాయుడు సమక్షంలో చింతపర్రు గ్రామానికి చెందిన సుమారు 200 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. గ్రామానికి చెందిన పలువురు కీలక వైసీపీ నేతలు కూడా పార్టీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు.. సంక్షేమ పథకాలతో పాటు మంత్రి నిమ్మల రామానాయుడు పనితీరుపై విశ్వాసంతోనే తాము టీడీపీలో చేరినట్లు వారు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో ఆదరణ పొందుతున్నాయని టీడీపీ శ్రేణులు పేర్కొన్నాయి. వైసీపీ నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు.. కీలక నాయకులు టీడీపీలో చేరడం నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత : బొరగం శ్రీనివాసులు

బుట్టాయగూడెం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ట్రైకార్ చైర్మన్, టీడీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం కొవ్వాడలో టీడీపీ మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు ఇంటి వద్ద 'చెప్పాం చేస్తున్నాం' సమస్యల పరిశీలన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నియోజకవర్గం పరిశీలకుడు కోళ్ల నాగేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## శ్యామలాంబ మున్సిపల్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక వివిఎల్ పురంలో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్యామలాంబ మున్సిపల్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు దాతలు ముందుకు రావడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. సి ఎస్ ఆర్ నిధులు సుమారు రూ.75 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న శ్రీ శ్యామలాంబ మున్సిపల్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి తమ వంతు సహకారంగా శ్రీ భక్తాంజనేయా సురుచి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు రూ.3 లక్షల విరాళాన్ని అందించింది. బుధవారం తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ మొత్తాన్ని 11వ డివిజన్ ఇన్‌ఛార్జి కంటిపూడి రాజేంద్ర ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులతో కూడిన తరగతి గదులు, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన నూతన భవన నిర్మాణానికి సంస్థ అందించిన విరాళం తోడ్పడనుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక సంస్థలు భాగస్వాములు కావడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి సహకారం అందించిన శ్రీ భక్తాంజనేయా సురుచి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొయ్యల రమణ, కొమ్మా శ్రీనివాస్, రఫిక్ రాజా పాల్గొన్నారు.

## కూటమి ధర్మానికి కట్టుబడి పనిచేయాలి... తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కోరిన రాష్ట్ర ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని

ఏలూరు (చైతన్యరథం): ఏలూరు కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి నాయకత్వ ఆదేశాల మేరకు అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, దెందులూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకురాలు అంకెం ఇందిరా ప్రియదర్శిని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను కోరారు. ఏలూరు కార్పొరేషన్ 38 డివిజన్ దొండపాడుకి దెందులూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నామినేషన్ దాఖలు చేయగా, కూటమి నాయకత్వం ఆ స్థానాన్ని భారతీయ జనతా పార్టీకి కేటాయించిందని కూటమి నాయకత్వం ఆదేశానుసారం పనిచేయాలని, శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సూచనలతో నామినేషన్ విత్ డ్రా చేసుకుని కూటమి ధర్మాన్ని అనుసరించాలని రాష్ట్ర ఐడిసి డైరెక్టర్ సూచించారు, ఇందిరా సలహాతో తెలుగుదేశం పార్టీ కార్యకర్త నామినేషన్ విత్ డ్రా చేసుకుని పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానని తెలియజేశారు.



## కర్లపాలెం జెడ్పీటీసీ అభ్యర్థిగా నక్కల లక్ష్మీ నామినేషన్... పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన



వేమూరు (చైతన్యరథం): కర్లపాలెం జెడ్పీటీసీ అభ్యర్థిగా నక్కల లక్ష్మీ బుధవారం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు. బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ భావన వశిష్టకి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థికి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొల్లాపల్లి జడ్పీటీసీ అభ్యర్థిగా ఎన్ఆర్ఐ బొట్లగుంట రమేష్ పేరు ఖరారు

బొల్లాపల్లి (చైతన్యరథం): పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం జడ్పీటీసీ అభ్యర్థిగా వెల్లటూరు గ్రామానికి చెందిన ఎన్నారై బొట్లగుంట రమేష్ పేరు ఖరారైనట్లు తెలుస్తోంది. వెల్లటూరు మాజీ ఎంపీటీసీ, టీడీపీ సీనియర్ నాయకుడు బొట్లగుంట నాగేశ్వరరావు కుమారుడు రమేష్.. స్వదేశంలో ఉంటూ ఎన్నారై టీడీపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీకి సేవలందిస్తున్నారు. విద్యావంతుడైన రమేష్కు జడ్పీటీసీగా అవకాశం ఇస్తే, వెనుకబడిన బొల్లాపల్లి మండలం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. తండ్రి వారసత్వం, ఎన్నారైగా ఉన్న అనుభవంతో మండలానికి మంచి భవిష్యత్తు ఉంటుందని స్థానిక క్యాడర్లో ఆశాభావం వ్యక్తం అవుతోంది.

## ప్రజా వ్యతిరేకతకు భయపడే వైసీపీ పోటీకి దూరమైంది

● 1, 2, 3 వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): విజయదశమినాడు మున్సిపాలిటీలో చేపట్టిన ప్రచారం కూటమికి తిరుగులేని విజయాన్ని అందించబోతోందని, ప్రజల ఆదరణ, అభిమానం చూస్తుంటే, అన్నివార్డుల్లో కూటమి అభ్యర్థులు భారీ విజయం సాధిస్తారనే తమ నమ్మకం మరింత బలపడిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నామినేషన్ల ఘట్టం ముగియడంతో విజయదశమిని పురస్కరించుకొని చిలకలూరిపేట పట్టణంలో కూటమి అభ్యర్థులతో కలిసి ప్రత్తిపాటి మంగళవారం సాయంత్రం ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక జనసేన, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కూటమి చైర్ పర్సన్ అభ్యర్థి తోట రాజరాజేశ్వరి, జనసేన ఇన్ చార్జ్ తోట రాజారమేశ్ లతో కలిసి ప్రత్తిపాటి 1, 2, 3 వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి ప్రజలతో మమేకమై, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనా విజయాలను వారికి వివరిస్తూ, తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన 'చెప్పాం.. చేస్తున్నాం' ప్రచార పత్రాలను అందించి వారి అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి తోట రాజరాజేశ్వరి, 1వ వార్డు అభ్యర్థి నంగినేని సుజాత, 2వ వార్డు అభ్యర్థి తుమ్మల బెనర్జీ, 3వ వార్డు అభ్యర్థి శిఖా మరియమ్మలను స్వయంగా పట్టణవాసులకు పరిచయం చేస్తూ, ఆమెను, కూటమి అభ్యర్థుల్ని గెలిపిస్తే పట్టణ ప్రజలకు కలిగే ప్రయోజనాల్ని స్వయంగా వారికి వివరించారు. అనంతరం ప్రత్తిపాటి, కూటమి అభ్యర్థి తోట రాజరాజేశ్వరి విలేకరులతో మాట్లాడారు.

**స్థానిక ఎన్నికల్లో కూటమి విజయంతో.. రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ అభివృద్ధి**

ఎన్నికల బరిలో నిలిచి ప్రజాక్షేత్రంలో పోరాడలేకే వైసీపీ చాపచుట్టేసిందని, ప్రజల స్పందన చూస్తుంటే కూటమి అభ్యర్థుల విజయంపై తమకున్న నమ్మకం మరింత బలపడిందని ప్రత్తిపాటి తెలిపారు. పండుగనాడు ప్రారంభించిన ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన కనిపించిందన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంతో రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ పాలన మొదలు కానుందన్నారు. కేంద్రం.. రాష్ట్రంతో పాటు. ఇకపై స్థానిక ఎన్నికల్లో కూటమి సుపరిపాలన, రెట్టింపు అభివృద్ధి ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రజలు మంచి నమ్మకంతో ఉన్నారని, తమకు కావాల్సినవన్నీ సకాలంలో నెరవేరుస్తూ, సమస్యలు పరిష్కరిస్తున్నారనే అభిప్రాయం వారిలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**పరువు పోకూడదని వైసీపీ బలవతంగా అభ్యర్థుల్ని పోటీకి దింపుతోంది.**

ఎన్నికల్లో పోటీకి వైసీపీ అభ్యర్థులు ఎవరూ సుముఖంగా లేరని, వారిలో ఎక్కడా ఆసక్తి కనిపించడం లేదని ప్రత్తిపాటి చెప్పారు. పరువుకోసం పార్టీ ఒత్తిడికి తలొగ్గి, నిరాసక్తితో అయిష్టంగా పోటీ చేస్తున్నారని, ప్రచారంలో ప్రజాదరణ లేక వెనుదిరుగుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజల్లో పార్టీపై సదభిప్రాయం, సానుకూలత లేనప్పుడు పోటీ చేయడం ఎందుకని స్వయంగా ఆ పార్టీ అభ్యర్థులే ప్రశ్నించుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలనే నిశ్చితాభిప్రాయానికి వచ్చారన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని గట్టిగా కోరుకుంటున్న ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా కూటమినే తిరుగులేని మెజారిటీతో గెలిపించబోతున్నారని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు తమ పక్షాన ఉన్నందునే ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 12 మున్సిపాలిటీలు, 100కు పైగా డివిజన్లు ఏకగ్రీవమయ్యాయని ఆయన తెలిపారు.

**ప్రజలు వైసీపీ ఊసే ఎత్తడం లేదు : తోట రాజరాజేశ్వరి**

పట్టణంలో ఎక్కడ చూసినా కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమంపైనే చర్చ జరుగుతోందని.. ప్రజలు వైసీపీ అభ్యర్థుల ఊసే ఎత్తడం లేదని తోట రాజరాజేశ్వరి తెలిపారు. ప్రత్తిపాటి నాయకత్వంలో పట్టణం అభివృద్ధిలో దూసుకుపోతోందని, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు ఎంతగా మేలు చేస్తున్నాయో ఒకసారి ప్రజలు ఆలోచించాలని ఆమె కోరారు.

## పుర ఎన్నికల్లో నామినేషన్ ఉపసంహరించుకుంటున్నా : రెబల్ అభ్యర్థి



జంగారెడ్డిగూడెం: ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం ఎన్నికల్లో మారిశెట్టి బాల చిట్టెమ్మ టీడీపీ నుంచి చైర్పర్సన్ పదవికి పోటీ చేసేందుకు టికెట్ ఆశించారు. అయితే ఆమెకు టికెట్ రాకపోవడంతో రెబల్ అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం తన నామినేషన్ను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ కేంద్రానికి వెళ్లి తన నామినేషన్ ఉపసంహరణ పత్రాన్ని అందజేశారు. ఆమె వెంట ఎమ్మెల్యే రోషన్ కుమార్, టీడీపీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# ప్రజలే కేంద్రంగా గుంటూరు నగర మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ ప్రచారం

**●విజయపురి కాలనీలో కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు స్థానికుల ఆత్మీయ స్వాగతం**



గుంటూరు (చైతన్యరథం): స్థానికుల ఆత్మీయ స్వాగతం.. ప్రజలతో ముఖాముఖి.. సమస్యలపై చర్చ.. ఇలా విజయపురి కాలనీ 8వ లైనులో ఆత్మీయ వాతావరణంలో కోవెలమూడి లక్ష్మీ అపర్ణ సమావేశం జరిగింది. గుంటూరు నగర కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, కోవెలమూడి నాని ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశంలో స్థానికులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ అపర్ణ స్థానికులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు, కాలనీలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను, సూచనలను ఆమె దృష్టికి తీసుకురాగా, వాటిని శ్రద్ధగా ఆలకిస్తూ ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యమిచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి అవసరాలను తెలుసుకోవడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. నగర సమగ్రాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి కూడా వివరించారు. స్థానికుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ కాలనీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చ సాగింది. లక్ష్మీ అపర్ణతో స్థానికులు తమ అభిప్రాయాలను పంచుకోవడం, ఆమె వారితో ఆత్మీయంగా సంభాషించడం సమావేశానికి ప్రత్యేకతగా నిలిచాయి. ఎన్నికల ప్రచారాన్ని ప్రజలతో ప్రత్యక్ష సంభాషణకు వేదికగా మలుచుకుంటూ నిర్వహించిన ఈ ఆత్మీయ సమావేశం స్థానికుల భాగస్వామ్యంతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో రావిపాటి రామారావు, 62వ డివిజన్ అధ్యక్షుడు చెన్నుపాటి దుర్గాప్రసాద్, రాఘవరావు, జాస్తి శివరాం, నరేష్, 62వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి నూకవరపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో రౌడీయిజానికి చరమగీతం

**◆ గంజాయి, గుట్కా రహిత పట్టణమే లక్ష్యం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ**



వినుకొండ (చైతన్యరథం): వైసీపీ హయాంలో రౌడీ పాలన రాజ్యమేలిందని, కూటమి పాలనలో రౌడీయిజం, గుండాయిజానికి పాల్పడితే తొక్కి నారతీస్తామని ఏపీ ప్రభుత్వ చీఫ్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. గంజాయి, గుట్కా లేని వినుకొండను నిర్మించడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. వినుకొండ పట్టణంలో 26 మరియు 27 వార్డులలో అత్యంత ఉత్సాహంగా కొనసాగింది. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రచారం నిర్వహించారు. 26, 27 వార్డులలో పోటీ చేస్తున్న కూటమి కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు, చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న షమీంఖాన్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. కూటమి అభ్యర్థులందరికీ భారీ మెజారిటీతో ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... వినుకొండలో తాగునీటి కోసం ప్రజలు పడిన ఇబ్బందులను స్వయంగా చూశానని తెలిపారు. ప్రజలు బిందెలు మోసుకుంటూ మంచినీటి కోసం ఎన్నో కష్టాలు పడ్డారని అన్నారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో రూ.160 కోట్ల నిధులు తీసుకొచ్చి, ప్రాజెక్టును టెండర్ల దశకు తీసుకువచ్చామని పేర్కొన్నారు. అయితే మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ఆ ప్రాజెక్టును పక్కన పెట్టి మోసం చేశారని ఆరోపించారు. వైసీపీ నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టు అంచనాలు పెరిగాయని మళ్ళీ రూ.240 కోట్ల నిధులు తీసుకొచ్చి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రూ.20 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని చెప్పారు. మరో 18 నెలల్లో శాశ్వత తాగునీటి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజల కష్టాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. తనను నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఏడాది పొడవునా నీటిని అందించి వారి నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని పేర్కొన్నారు. తాగునీటి చెరువు ఎత్తు పెంచి డబ్బులు దోచుకున్న చరిత్ర బ్రహ్మనాయుడిదని ఆరోపించారు. మసీదు మాన్యంలో ముస్లిం సోదరులకు ఐదు సెంట్ల స్థలం ఇస్తానని చెప్పి మోసం చేసింది మీరు కాదా? అని బ్రహ్మనాయుడిని ప్రశ్నించారు. గత వైసీపీ పాలనలో రౌడీ, గూండా పాలన సాగించిన వారికి ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో గుండాయిజం, రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. వినుకొండ అభివృద్ధికి రూ.25 కోట్లతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడుతున్నామని జీవీ తెలిపారు. వినుకొండ మున్సిపాలిటీకి అద్భుతమైన మాస్టర్ ప్లాన్ రూపొందించామని చెప్పారు. గుర్రం జాషువా కళా ప్రాంగణం, రైతు బజారు నిర్మాణాలకు నిధులు తీసుకొచ్చామని, ఈ పనులను త్వరలో పూర్తి చేసి వినుకొండ ప్రజల రుణం తీర్చుకుంటామని అన్నారు. ఎన్ఎస్‌పీ ప్రాంగణంలో ముస్లిం సోదరులకు ఒక ఎకరం స్థలం కేటాయించామని తెలిపారు. త్వరలో షాదీఖానా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బీసీలకే టీడీపీ పెద్దపీట

**●17 మంది కార్పొరేటర్ అభ్యర్థుల్లో 11 మంది బీసీలకు అవకాశం కల్పించడం సామాజిక న్యాయానికి నిదర్శనం : ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బీసీలకు పెద్దపీట వేస్తూ తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనివ్వడం సంతోషకరమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో 17 మంది కార్పొరేటర్ అభ్యర్థుల్లో 11 మంది బీసీలకు అవకాశం కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులకు ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా బీ-ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ, బీసీలకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించడం ద్వారా తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయం పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని, అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యతనిస్తూ ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో బీసీ అభ్యర్థులకు అధిక సంఖ్యలో అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేస్తామని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

**అభ్యర్థులను విజయం వైపు నడిపిస్తాం**

ప్రజల మద్దతుతో పశ్చిమ నియోజకవర్గంలో వందకు వంద శాతం విజయం సాధించేందుకు కృషి చేస్తామని, ప్రతి డివిజన్‌లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల కృషితో అన్ని డివిజన్లలో కూటమి అభ్యర్థులను ఘన విజయం వైపు నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# పట్టణాభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించండి

**●విధ్వంసక పాలనకు స్వస్తి.. సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టండి : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ**



సత్తెనపల్లి (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరించారని, ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థుల ఎంపిక నుంచి నామినేషన్ల వరకు అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా, పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. సత్తెనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షసాధింపు, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే విధానాలు, అభివృద్ధికి ఆటంకాలు వంటి అంశాలపై ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించాల్సిన రాజకీయ నాయకులు బెదిరింపుల ధోరణిలో మాట్లాడటం సరికాదన్నారు. జగన్‌రెడ్డి హింసాత్మక వ్యాఖ్యలతో సవాళ్లు విసరడం ప్రజాస్వామ్య రాజకీయాలకు తగదన్నారు.

**అమరావతి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమైన రాజధాని అమరావతి అభివృద్ధిని వేగవంతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కన్నా స్పష్టం చేశారు. గతంలో మూడు రాజధానుల ప్రతిపాదనలతో రాష్ట్ర అభివృద్ధి, రాజధాని నిర్మాణంపై అనిశ్చితి నెలకొందని విమర్శించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ పనితీరును, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి, రాజధాని నిర్మాణం సమాంతరంగా ముందుకు సాగాలంటే ప్రజల మద్దతు అవసరమని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**సత్తెనపల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం**

సత్తెనపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గతంలో పేరేచర్ల-కొండమోడు రహదారి, రైల్వే బ్రిడ్జి నిర్మాణం వంటి కీలక పనులకు ప్రాధాన్యత ఇచ్చామని గుర్తుచేశారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.

# ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం ఖాయం

**◆ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని అభ్యర్థులకు బీ ఫారాలు అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో భాగంగా మొగల్రాజపురంలోని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు నివాసం వద్ద సెంట్రల్ నియోజకవర్గంలోని వివిధ 21 డివిజన్ల నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయనున్న అభ్యర్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బి-ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఐక్యంగా ముందుకు సాగుతూ ఘన విజయం సాధించడం ఖాయమని కూటమి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణను లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి విజయపరంపర కొనసాగుతుందని పేర్కొన్నారు.

**వ్యక్తిగత విభేదాలకు తావులేదు**

మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యత కల్పించడంతో పాటు బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం అందించేందుకు ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు గతంలో చేసిన ప్రయత్నాలకు న్యాయపరమైన అడ్డంకులు ఎదురైనప్పటికీ, బీసీలకు మరిన్ని రాజకీయ అవకాశాలు కల్పించే దిశగా కూటమి కృషి చేస్తోందని తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాలను గౌరవించాలని సూచించారు.

# కూటమి అభ్యర్థుల గెలుపుతోనే జగన్ పీడ విరగడ

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. గత ఎన్నికల్లో ప్రజలు కేవలం 11 సీట్లకు పరిమితం చేసినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి మార్పు రాలేదని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో విసిగి వేసారిన ప్రజలు ఒక వెల్లువలా వచ్చి సునామీని సృష్టించి కూటమికి పట్టం కట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికలు జరిగితే కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సంఘం నిధులు వేలకోట్ల రూపాయలను అడ్డుకునేందుకు కోర్టులను ఆశ్రయిస్తూ వైసీపీ పార్టీ కుట్ర చేస్తోందన్నారు. వైసీపీ నాయకులే గొడవలు, దాడులు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏదో ఘోరం జరుగుతుందనే దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డికి గుణపాఠం చెప్పాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మొత్తం నెల్లూరు నగర కార్పొరేషన్ లో 72 డివిజన్‌లలో 8 డివిజన్లు నెల్లూరు రూరల్ నుంచే ఏకగ్రీవం అయ్యాయని వెల్లడించారు. కూటమి మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ లక్ష ఓట్ల మెజారిటీతో గెలవబోతున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# గిద్దలూరులో వైసీపీకి మరో భారీ షాక్!

## టీడీపీలోకి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సమక్షంలో 50 వైసీపీ కుటుంబాలు

గిద్దలూరు (చైతన్యరథం): గిద్దలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల కోసం చేస్తున్న కృషి, ఆయన నాయకత్వంపై విశ్వాసంతో పోతురాజుటూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇది సాధారణ చేరిక కాదని అభివృద్ధి రాజకీయాలకు ప్రజల నుంచి లభిస్తున్న మద్దతుకు నిదర్శనమని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు అభివృద్ధి , గ్రామాలకు ప్రగతి, సమస్యలకు పరిష్కారం కావాలని ఆ దిశగా ముందుకు సాగుతున్న నాయకత్వానికి ప్రజలు అండగా నిలుస్తున్నారనే సందేశాన్ని ఈ చేరికలు ఇస్తున్నాయని అన్నారు.

# మదనపల్లె మునిసిపల్ అభ్యర్థులకు టీడీపీ బీ ఫారాల అందజేత

## పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా, సుగవాసి ప్రసాద్‌బాబు



మదనపల్లె (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు చేతుల మీదుగా మదనపల్లె మున్సిపల్ కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు బీఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగుతూ, ప్రతి వార్డులో ప్రజలతో మమేకమై పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసే నాయకులుగా అభ్యర్థులు ప్రజలకు చేరువ కావాలని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. మదనపల్లె మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, మెరుగైన పట్టణ సదుపాయాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగాలని నాయకులు సూచించారు.



# దర్శిలో వైసీపీ నుండి టీడీపీలోకి భారీగా చేరికలు

## కండువా కప్పి ఆహ్వానించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో దొనకొండ మండలం, చిన్న గుడిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు 30 మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ గొట్టిపాటి పిలుపునిచ్చారు. బక్క గురవయ్య, బక్క చిన్న గురవయ్య, బక్క పెద బాబులు, బక్క చిన్న బాబులు, గుడిమెట్ల ప్రసాద్, గుడిమెట్ల రామయ్య, గుడిమెట్ల జెయిల్, బక్క నాగేశ్వరావు, గుడిమెట్ల చైనా మార్కు, బక్క ఏసేబు, బక్క నాసరయ్య, బక్క ప్రభుదాసు, దారా పిచ్చయ్య, గుడిమెట్ల గాబ్రేల్, గన్నెపల్లి అంకయ్య బక్క కిరణ్, బక్క మరియబాబు, బక్క బాబు, బక్క కోటేశ్వరరావు, బక్క నాసరయ్య, బక్క సాల్మన్, బక్క కోటేష్, గుడిమెట్ల ఏసులు, గన్నెపల్లి వెంకటస్వామి, తంగిరాల కోటయ్య, బక్క మరియబాబు, బక్క ప్రేమ కుమార్ తదితరులు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, దొనకొండ మండల పార్టీ అధ్యక్షుడు మోడి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బి. ఏడుకొండలు, అక్కయ్య, గుమ్మా నాగరాజు, యగ్గోని కొండయ్య తదితరులు ఉన్నారు.

# సర్వేపల్లి టీడీపీలోకి భారీగా చేరికలు

## కండువా కప్పి ఆహ్వానించిన సోమిరెడ్డి

సర్వేపల్లి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు జోరందుకున్నాయి. తోటపల్లిగూడూరు మండలంలోని సౌత్ ఆములూరు, వరకవిపూడి గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అల్లీపురంలో నిర్వహించిన కార్యక్రమంలో సౌత్ ఆములూరుకు చెందిన 14 కుటుంబాలు, వరకవిపూడికి చెందిన 53 కుటుంబాలు టీడీపీలో చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కొత్తగా పార్టీలో చేరిన వారికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పసుపు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ, 2019లో ప్రజలు వైసీపీకి అప్పగించిన అధికారాన్ని ఆ పార్టీ నాయకులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు, భూదోపిడీలు జరిగాయని, అమాయక గిరిజనుల భూములు, ప్రభుత్వ భూముల వ్యవహారాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డితో పాటు పలువురు నాయకుల వ్యవహారశైలిపై వైసీపీ శ్రేణుల్లో అసంతృప్తి ఉందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రజల మద్దతుతో స్థానిక ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సౌత్ ఆములూరు నుంచి గొర్ల నరసింహప్రసాద్, చావా సుందర్, మాదాల వెంకటరమణయ్య, షేక్ రహీం, రఫీ, దాచూరు గురవయ్య, దేవరపాటి హరికృష్ణ, గాలి సాయితేజ, తాండ్ర పెంచలయ్య తదితరులు టీడీపీలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. వరకవిపూడి నుంచి పి. చంద్రయ్య, రమేష్, రవి, ఉప్పల కృష్ణయ్య, వెల్లసిరి చిన్నా, ఉప్పు సుబ్రహ్మణ్యం, ముక్కు వెంకటరమణయ్య, తుపాకుల సునీల్, కోసూరు చెంచయ్య, ఈగా పోలయ్య, పట్రా వాసు, అంబూరి శ్యామ్, కత్తి సుబ్రహ్మణ్యం తదితరులు పార్టీలో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు చోటుచేసుకున్న ఈ చేరికలు సర్వేపల్లి నియోజకవర్గ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.






# టీడీపీలోకి భారీగా చేరికలు

యర్రగొండపాలెం (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో త్రిపురాంతకం మండలం గణపవరం గ్రామం నుండి వైసీపీ నాయకులు యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టీడీపీలో చేరారు. వైసీపీ సీనియర్ నాయకులు మునుకూరి పెద్ద వెంకటేశ్వర రెడ్డి, గుంటక సత్యనారాయణ రెడ్డి, లాగ చిన్న గురవయ్య, పగడాల రాజయ్య, తిరుపతి రమేష్, తిరుపతి శ్రీనును ఎరిక్సన్ బాబు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని చేరినవారు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# జోరుగా నామినేషన్లు... హుషారుగా ప్రచారాలు

## స్వయంగా పర్యవేక్షించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో రాప్తాడు టీడీపీలో మంచి జోష్ కనిపిస్తోంది. నియోజకవర్గంలో నామినేషన్ల పర్వాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా పర్యవేక్షించారు. ఆమె నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి మండల కేంద్రాల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాలను సందర్శించారు. ఎంపీటీసీ నామినేషన్లు వేయడానికి సిద్ధమవుతున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులతో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అభ్యర్థులకు తగిన సూచనలు చేస్తూ.. నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమైనవన్నారు. అభ్యర్థులందరూ ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా, చట్టబద్ధంగా తమ నామినేషన్లను దాఖలు చేయాలని పార్టీ శ్రేణులు అందరూ అభ్యర్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని స్థానిక నాయకులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి, నామినేషన్ల ప్రక్రియ అంతా సజావుగా, శాంతియుతంగా ముగిసేలా చూడాలన్నారు. ప్రజాబలంతో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా కచ్చితంగా రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా క్లీన్ స్వీప్ చేస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.





పెనుకొండ క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత సమక్షంలో పెనుకొండ మున్సిపాలిటీవం చెందిన పలువురు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# గుంతకల్లులో కూటమి విస్తృత ప్రచారం

## పాల్గొన్న చైర్మన్ అభ్యర్థి యశోదాగౌడ్

గుంతకల్లు (చైతన్యరథం): గుంతకల్లు మున్సిపల్ టీడీపీ చైర్మన్ అభ్యర్థి యశోదా గౌడ్ పట్టణంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆర్ పవన్ కుమార్ గౌడ్, ఆర్ అనిల్ కుమార్ గౌడ్‌తో కలిసి పట్టణంలోని బంగారు ఆభరణాల దుకాణాల యజమానులను, స్థానిక వ్యాపారులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 28న జరగనున్న పోలింగ్‌లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని యశోదా గౌడ్ అభ్యర్థించారు. అనంతరం పట్టణంలోని రైల్వే గ్రౌండ్, టీ స్టాళ్లు తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడారు. వ్యాపారులు, పట్టణ నివాసులతో నేరుగా మమేకమై తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలపై ప్రజలతో ముచ్చటిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని యశోదా గౌడ్, పవన్ కుమార్ గౌడ్, అనిల్ కుమార్ గౌడ్ ప్రజలను కోరారు.

# ఉత్సాహంగా బీ ఫారాల అందజేత

కదిరి (చైతన్యరథం): మున్సిపాలిటీలోని 44 వార్డులకు 40 వార్డుల టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారాలను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అందజేశారు. అలాగే కూటమి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియా భానుకి హిందూపురం పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, టీడీపీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా బీ-ఫారం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అభ్యర్థులకు ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతల తీరుపై విమర్శలు చేశారు. కదిరిలో వైసీపీ పార్టీ కార్యాలయం ఏర్పాటుకు మున్సిపాలిటీ నుంచి అనుమతులు తీసుకున్నారా? నిబంధనల ప్రకారం కార్యాలయాన్ని ఏర్పాటు చేశారా? మున్సిపాలిటీకి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించారా? అని ప్రశ్నించారు. మున్సిపాలిటీ అనుమతులు లేకుండా కార్యాలయాన్ని





ఏర్పాటు చేశారన్నది తన అభ్యంతరమని పేర్కొంటూ, నామినేషన్లకు సంబంధించిన సమావేశాలను ఎక్కడ నిర్వహిస్తున్నారో కూడా వైసీపీ నేతలు స్పష్టం చేయాలని అన్నారు. కార్యాలయానికి సంబంధించి మున్సిపాలిటీకి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించి, నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించుకోవాలని సూచించినప్పటికీ, ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఎమ్మెల్యే ఆరోపించారు. వైసీపీ నేతలపై విమర్శలు కొనసాగిస్తూ, తాము కక్షపూరితంగా వ్యవహరించాలని భావించి ఉంటే కార్యాలయాన్ని కూల్చివేసే వాళ్లమని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

**మడకశిర:** మడకశిర నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి పార్టీ తరపున బరిలో నిలిచిన 23 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులకు అధికారికంగా పార్టీ బీఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం అందరూ ఐక్యంగా సమన్వయంతో పనిచేయాలని నాయకులు దిశానిర్దేశం చేశారు.

# కూటమి అభ్యర్థుల విజయం ఖాయం

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ధీమా

మడకశిర (చైతన్యరథం): ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం అమరాపురం ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు కూటమి నాయకుల ప్రత్యేక సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా విచ్చేసి దిశానిర్దేశం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే ధ్యేయంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అమరాపురం మండల కూటమి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.





# కదిరిలో జోరుగా ఎన్నికల ప్రచారం

## పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, కూటమి చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియా భాను

కదిరి (చైతన్యరథం): కదిరి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కదిరి పట్టణంలోని కూటగుళ్ల 1, 2, 44వ వార్డుల్లో కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్, మున్సిపల్ కూటమి చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియా భాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వైసీపీ మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ భాషా తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎమ్మెల్యేగా ప్రజల మద్దతుతో గెలిచిన నాయకులు, ప్రస్తుతం ప్రతిపక్షం తరపున రాజకీయాలు చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందని వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ముఖ్యమని, ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలకంటే ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధి పనులే కీలకమని పేర్కొన్నారు. ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా అభ్యర్థుల పనితీరును పరిశీలించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కదిరి పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కూటమి చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియా భాను మాట్లాడుతూ, కూటగుళ్ల 1, 2, 44వ వార్డుల ప్రజల మద్దతుతో పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని అందుకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. కదిరి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## లివర్ మోర్‌లో 'శ్రీరామ షడాక్షరీ మహాయజ్ఞం'

**లివర్ మోర్ (అమెరికా):** లివర్ మోర్‌లోని హిందూ కమ్యూనిటీ అండ్ కల్చరల్ సెంటర్‌లో వున్న శివ విష్ణు టెంపుల్‌లో 'శ్రీరామ షడాక్షరీ మహాయజ్ఞం, శ్రీరామ పరివార ఉత్సవ మూర్తి సంప్రోక్షణ నిర్వహించనున్నారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భాగంగా నిత్యం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, సంకల్పం, దీక్ష, అజస్ర దీపం, భూమి పూజ, అంకురార్పణ, యాగశాల వస్తు, కళాప్రకర్షణ, హారతి వుంటాయి.




### ఫ్రీమాంట్ వేదికగా 31న

## 'బిజినెస్ ఆపర్చునిటీ ప్రజెంటేషన్'

**కాలిఫోర్నియా:** ఆర్థిక సేవా రంగంలో అద్భుతమైన వ్యాపార అవకాశాలు, నాయకత్వ లక్షణాలు, ఆర్థికంగా మరింత సౌలభ్యం కోసం ఎలాంటి మెళకువలు వుండాలి? ఆర్థికంగా మరింత పరిపుష్టం ఎలా అవ్వాలి? అన్న అంశాలపై కాలిఫోర్నియాలోని ఫ్రీమాంట్‌లో ఈ నెల 31వ తేదీ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. భీమవరమ్ రుచులు 40827 fermont blvd, Fremont CA 94538 వేదికగా జరిగే ఈ బిజినెస్ ఆపర్చునిటీ సదస్సుకి గెస్ట్ స్పీకర్‌గా కుమార్ వూటుకూరి హాజరవుతున్నారు. ఈ సదస్సులో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్-లీడర్‌షిప్ మైండ్‌సెట్, టైమ్-ఫైనాన్షియల్ ఫ్రీడమ్, జనరేషనల్ వెల్త్ బిల్డింగ్, రెసిడ్యువల్/ఓవర్‌రైడ్ ఆదాయం వంటి కీలక విషయాలపై చర్చిస్తారు. 'కలిసికట్టుగా నేర్చుకుందాం, కలిసి పనిచేసి ఎదుగుదాం' (Come Together. Learn Together. Work Together. Grow Together.) నినాదంతో ఈ సదస్సు జరగనుంది. హాజరయ్యే వారందరికీ భోజన వసతి కూడా వుంటుంది. మరిన్ని వివరాల కోసం కింది నిర్వాహకులను సంప్రదించవచ్చు. రమణ సంచులా: 408 464 4788 కిరణ్ యెనుగుతల: 510 366 0931







# మెదడుకు పదును

### తానా మిడ్ అట్లాంటిక్ చెస్ శిక్షణ శిబిరం దిగ్విజయం

### విజేతలకు సర్టిఫికెట్లు, ట్రోఫీల ప్రదానం

**మిడ్ అట్లాంటిక్:** విద్యార్థుల్లో వున్న ప్రతిభను వెలికి తీయడానికి, మెదడుకు పదునుపెట్టడానికి తానా మిడ్ అట్లాంటిక్ ఆధ్వర్యంలో నాలుగు వారాల పాటు చెస్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకంగా చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ట్రోఫీలను అందజేయడంతో పాటు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులందరికీ కోర్సు పూర్తి చేసినట్లుగా సర్టిఫికెట్లు కూడా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ఇంత సక్సెస్ కావడానికి ముందుండి నడిపించి, అద్భుతమైన నాయకత్వ పటిమ, అంకితభావంతో సమన్వయం చేసిన వ్యోమ్ క్రొత్తపల్లి, రోహణ్ గూడూరు, ప్రణవ్ కంతేటిలను నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులకు అమూల్యమైన చెస్ మెళకువలను నేర్పించి మార్గదర్శనం చేసిన జాషువా ఆండర్సన్, ట్రై-బ్రిడ్జెస్ చెస్ క్లబ్‌లకు, యువత విద్యాభివృద్ధికి తోడ్పడే ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం ప్రోత్సహిస్తున్న తానా కేంద్ర నాయకత్వానికి నిర్వాహకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ... ఈ శిక్షణా కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ తానా మిడ్-అట్లాంటిక్ టీమ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.





# ఆస్టిన్‌లో వైభవంగా బతుకమ్మ సంబరాలు




**ఆస్టిన్ (టెక్సాస్):** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్ర రాజధాని ఆస్టిన్ నగరంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం (టీడీఎఫ్) ఆధ్వర్యంలో స్థానిక రియో ర్యాంచ్ క్రికెట్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు 5వేల మందికి పైగా ప్రవాస భారతీయులు హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను తీసుకొచ్చి, సంప్రదాయ దుస్తుల్లో పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆడిన ఆటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ వేడుకల్లో తెలంగాణవారితో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఉత్తర భారత రాష్ట్రాలకు చెందిన కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించిన ఈ సంబరాలు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటాయి. భారతదేశం నుంచి వచ్చిన సీనియర్ సిటిజన్లు, అమెరికాలో స్థిరపడిన ఐటీ ఉద్యోగులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భావితరాలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేలా ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా సాగింది.

పండుగ సందర్భంగా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లు సందర్శకులను ఆకర్షించాయి. రుచికరమైన వంటకాలు, ప్రత్యేక హైదరాబాదీ స్వీట్ పాన్, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన దుస్తులు, ఆభరణాల స్టాళ్లకు విశేష స్పందన లభించింది. స్థానికంగా పేరొందిన 'దేశీ సర్కిల్', 'పులావ్ కంపెనీ' సౌజన్యంతో వేడుకలకు హాజరైన వారందరికీ ఉచిత భోజన సదుపాయం కల్పించారు. స్థానిక మహిళా న్యాయమూర్తి సారా మోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంత పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలను నిర్వహించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రవాస భారతీయులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు దాదాపు నెల రోజుల పాటు కృషి చేసిన తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం నాయకులు, వాలంటీర్లను పాల్గొన్నవారంతా అభినందించారు. కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసి, వేడుకలు సజావుగా జరిగేలా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. ఈ వేడుకలు విజయవంతం కావడంలో కీర్తి, సింధు, ప్రీతి, సుమన, శ్రీని గిల్లిపెల్లి, స్రవంత్ పోరెడ్డి, సుధీర్ జలగం, వెంకట్, శీతల్, ప్రణతి, రాజేందర్, శ్రావణి తదితరులు కీలక పాత్ర పోషించారు.



## ఫ్రిస్కోలో టీప్యాడ్ ఆధ్వర్యంలో...

**డాలస్:** గతంలో పదివేల మందితో బతుకమ్మ పండుగ నిర్వహించి విదేశాల్లో ఉంటున్న తెలుగువారందరినీ ఆకర్షించిన తెలంగాణ పీపుల్స్ అసోసియేషన్ ఆఫ్ డాలస్ (టీప్యాడ్)... ఈ దఫా 15వేల మందితో బతుకమ్మ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించింది. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం ఫ్రిస్కో నగరంలో గల ప్రతిష్ఠాత్మక 'కొమెరికా సెంటర్' వేదికగా నిర్వహించిన ఈ వేడుకలు ఒక భారీ కన్వెన్షన్ తరహాలో సాగాయి. దాదాపు 15వేల మంది హాజరైన ఈ కార్యక్రమానికి వెయ్యి మందికి పైగా మహిళలు, యువతులు బతుకమ్మ ఆటపాటలతో కొమెరికా సెంటర్‌కు తెలంగాణ సంప్రదాయ పరిమళాలద్దారు. అనంతరం శాస్త్రోక్తంగా బతుకమ్మలను నిమజ్జనం చేశారు. స్టేడియంలో భారీ బతుకమ్మను ఏర్పాటు చేయడం ఆకట్టుకుంది. కార్యక్రమంలో భాగంగా మహిషాసురమర్దిని నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. ఈ వేడుకల్లో భాగంగా తెలుగు సినీ కథా నాయకుడు నవీన్ పొలిశెట్టి తనదైన టైమింగ్ పంచులతో అదరగొట్టారు. అమెరికాలో బతుకమ్మను ఘనంగా నిర్వహించడం పట్ల ముగ్ధుడైన ఆయన.. టైమింగ్ పంచులతో, డ్యాన్సులతో ప్రాంగణాన్ని ఉర్రూతలూగించారు. ప్రముఖ గాయకుడు కృష్ణ చైతన్య నేతృత్వంలోని 'ఇన్‌ఫ్యూజన్ బ్యాండ్' సంగీత విభావరి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కార్యక్రమాన్ని 'టీప్యాడ్ ప్రెసిడెంట్ లక్ష్మి పోరెడ్డి, ఫౌండేషన్ కమిటీ చైర్ రఘువీర్ బండారు, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ చైర్ రవికాంత్ మామిడి, కో-ఆర్డినేటర్ లింగారెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. 20 కమిటీలు మూడు నెలలుగా శ్రమించాయని నిర్వాహకులు తెలిపారు.



# భారత్‌తో అసాధారణ ఏకాభిప్రాయం

## అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడి



భారత్, అమెరికా మధ్య కొన్ని అంశాల్లో విభేదాలు ఉన్నప్పటికీ.. రెండు దేశాల జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన కీలక విషయాల్లో అసాధారణ ఏకాభిప్రాయం ఉందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. ప్రపంచ రాజకీయాలు, వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం, భద్రత వంటి అంశాల్లో ఇరు దేశాల భాగస్వామ్యం 21వ శతాబ్దపు ప్రపంచ గతిని ప్రభావితం చేయగలదని పేర్కొన్నారు. ముంబైలో మంగళవారం నిర్వహించిన 'ఫ్రీడమ్ 250' కార్యక్రమంలో పాల్గొన్న రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ వంటి భారీ దేశంతో అమెరికాకు ఉన్న సంబంధాలు ఎంతో కీలకమని, కొన్ని అంశాల్లో విభేదాలు ఉన్నంత మాత్రాన మొత్తం భాగస్వామ్యాన్ని తక్కువగా అంచనా వేయకూడదని రూబియో అభిప్రాయపడ్డారు. భారత్ శక్తిమంతమైన, ప్రభావవంతమైన, అభివృద్ధి చెందిన దేశమని రూబియో ప్రశంసించారు. అమెరికాకు భారత్ బలమైన భౌగోళిక రాజకీయ భాగస్వామి అని పేర్కొన్నారు. వ్యక్తిగత గౌరవం, ప్రజాస్వామ్య సూత్రాలు, చట్టబద్ధ పాలన వంటి అంశాల్లో రెండు దేశాలకు ఉమ్మడి విలువలు ఉన్నాయని చెప్పారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు దగ్గరగా ఉన్నాయని రూబియో తెలిపారు. పరిష్కరించాల్సిన కొన్ని అంశాలు మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు. ఏ రెండు దేశాలూ ప్రతి అంశంలోనూ ఒకే అభిప్రాయంతో ఉండలేవని రూబియో అంగీకరించారు. అయితే, జాతీయ ప్రయోజనాలను ప్రభావితం చేసే ప్రధాన అంశాల్లో భారత్, అమెరికా మధ్య ఉన్న సారూప్యతే తమ సంబంధాలకు బలమని స్పష్టం చేశారు. కాగా, ప్రపంచ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, రక్షణ, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవడం కీలకమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. రాబోయే రోజుల్లో వాణిజ్య ఒప్పందం, వ్యూహాత్మక భాగస్వామ్యంపై జరిగే చర్చలు భారత్ అమెరికా సంబంధాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.



# బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పుల కేసులో మరొకరి అరెస్టు

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పుల ఘటనకు సంబంధించిన కేసులో ముంబై పోలీసులు మరో వ్యక్తిని అరెస్టు చేశారు. అతడిని గుజరాత్‌లోని బరోడాలో అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తిని అంకిత్‌గా గుర్తించారు. అతడిని అరెస్టు చేసిన తర్వాత హర్యానాలోని గోహానా కోర్టులో హాజరుపరిచారు. తర్వాత ట్రాన్సిట్ రిమాండ్‌పై ముంబైకి తరలించారు. గోహానా పోలీసులు, ముంబై పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి అంకిత్‌ను అరెస్టు చేశారు.

### లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలపై ఆరా

లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు సన్నిహితుడిగా పేరున్న అనిల్ పండిట్‌తో అంకిత్‌కు సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. కాల్పుల ఘటనకు సంబంధించిన కుట్రలో అంకిత్ పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంకిత్, నేపాల్, అనిల్ పండిట్‌ల మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు కూడా దర్యాప్తులో గుర్తించినట్లు సమాచారం. ఈ లావాదేవీల వెనుక ఉన్న కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌తో అంకిత్‌కు ఉన్న సంబంధాలు, కుట్రలో అతడి పాత్రపై మరింత లోతుగా విచారణ జరపనున్నారు.

### ముంబైకి ముగ్గురు నిందితులు

టైగర్ ష్రాఫ్ కారుపై కాల్పుల ఘటనలో కీలక నిందితులుగా భావిస్తున్న ముగ్గురిని బుధవారం రాజస్థాన్‌లోని కోటా నుంచి ముంబైకి తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. కోటా నుంచి రోడ్డు మార్గంలో ముంబైకి తరలించిన అనంతరం వైద్య పరీక్షల కోసం వారిని జీటీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తయ్యాక విచారణ కోసం ముంబై క్రైమ్ బ్రాంచ్‌లోని యాంటీ ఎక్స్‌టార్షన్ సెల్ (ఏఈసీ) కార్యాలయానికి తరలించారు. కాగా.. నిందితులను హర్యానాలోని సోనిపట్‌కు చెందిన రెహాన్ అలియాస్ సుక్కా, బిహార్‌లోని బెగుసరాయ్‌కు చెందిన రితిక్ కుర్మీ అలియాస్ రోషన్, హర్యానాకు చెందిన ఫూల్ సింగ్‌గా గుర్తించారు. కోటా నగర పోలీసులు వీరిని ముంబై పోలీసులకు అప్పగించగా, ముంబై పోలీసులు అధికారికంగా అరెస్టు చేసి స్థానిక మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. నిందితులను ముంబైకి తరలించేందుకు కోర్టు ట్రాన్సిట్ రిమాండ్ మంజూరు చేసింది. మరోవైపు నిందితుల తరపున వాదనలు వినిపించేందుకు అజింక్య మిర్గల్ అనే అడ్వొకేట్ బుధవారం ఉదయం ఏఈసీ కార్యాలయానికి చేరుకున్నారు.

# మరింత కఠినంగా కాలుష్య నియంత్రణ చర్యలు

## అధికారులకు వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ ఆదేశం



ఢిల్లీలో గాలి నాణ్యత బుధవారం ఒక్కసారిగా తగ్గిపోయింది. దీంతో ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్‌ఏపీ) స్టేజ్ 1ను అమల్లోకి తెచ్చారు. ఈ విషయాన్ని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి సిర్సా ప్రకటించారు. వాయు కాలుష్యం మరింత పెరగకుండా చర్యలు తీసుకోవాలని వాయు నాణ్యత నిర్వహణ కమిషన్.. సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈ మేరకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ ఉత్తర్వుల ప్రకారం.. ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) ఈనెల 20న 179గా (మోస్తరు స్థాయిలో) నమోదైంది. అయితే ఈనెల 21న మధ్యాహ్నం 2 గంటలకు ఏక్యూఐ ఒక్కసారిగా 244కు పెరిగింది. దీంతో గాలి నాణ్యత 'పూర్' కేటగిరిలోకి వెళ్లింది. రాబోయే రోజుల్లోనూ గాలి నాణ్యత ఇదే స్థాయిలో ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ (ఐఎండీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియోలజీ (ఐఐటీఎం) అంచనా వేశాయి. దీంతో అధికారులు జీఆర్‌ఏఫీ మొదటి దశను అమలు చేయాలని నిర్ణయించారు. జీఆర్‌ఏపీ స్టేజ్-1లో భాగంగా ఇప్పటికే సూచించిన కాలుష్య నియంత్రణ చర్యలను మరింత కఠినంగా అమలు చేయాలని అధికారులను వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ ఆదేశించింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించింది. గాలి నాణ్యత మరింత దిగజారకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. జీఆర్‌ఏపీ స్టేజ్-1లో ప్రజలకు సూచించిన నిబంధనలను ప్రతిఒక్కరూ పాటించేలా చూడాలని ఆదేశించింది.

### గాలి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ

ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో గాలి నాణ్యతను వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఏక్యూఐలో మార్పులు, వాతావరణ శాఖ అంచనాలను పరిశీలించి తదుపరి చర్యలపై కమిషన్ నిర్ణయం తీసుకుంటుంది. ఈనెల 21న సవరించిన జీఆర్‌ఏపీ మార్గదర్శకాలను కూడా కమిషన్ విడుదల చేసింది. వీటిని అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలు అమలు చేయాల్సి ఉంటుంది.

# సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా కేసు ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ

కాక్రోచ్ జనతా పార్టీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకాపై నమోదైన ఓ కేసును ఢిల్లీ పోలీసులు క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుతం వారిద్దరూ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. నిరసన ప్రదేశంగా జంతర్‌మంతర్‌ను కేంద్రం డీనోటిఫై చేసిన తరువాత కూడా వారు అక్కడ నిరసనకు దిగినందుకు ఈ కేసు నమోదైంది. ఇందుకు సంబంధించిన మరో కేసుపై విచారణను ఢిల్లీ పోలీసులు అంతకుముందే క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు. అక్టోబర్ 13న దాస్, రాంకాతో పాటు మరో 11 మంది సీజేపీ సభ్యులు డీనోటిఫైడ్ ప్రాంతమైన జంతర్‌మంతర్ వద్ద నిరసనకు ప్రయత్నించారు. ఈ ఘటనకు సంబంధించి రెండు ఎఫ్‌ఐఆర్‌లు రిజిస్టర్ అయ్యాయి. అంతకుముందు రాసిచ్చిన బాండ్స్‌ను ఉల్లంఘించినందుకు గత 14న స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారికి ఐదో రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. దాస్, రాంకాలకు మద్దతుగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే దసరా నాడు ఎక్స్ వేదికగా ఓ భావోద్వేగపూరిత వీడియోను షేర్ చేశారు. వారిద్దరూ తనకు సోదర సమానులని అన్నారు. సీజేపీలో నిర్ణయాలు తీసుకునేది వారేనని అన్నారు. తానూ వారినే అనుసరిస్తుంటానంటూ ప్రశంసలు కురిపించారు.



# జంతర్‌మంతర్ నిరసనలకు వేదిక కాదన్నాక అక్కడకు వెళ్లడం తప్పే : సుప్రీం కోర్టు

జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపును సవాలు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై నేడు విచారణ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనకు పోలీసు అనుమతుల వెనకున్న ఉద్దేశం నిరసనకారులను అడ్డుకోవడం మాత్రమే కాదని జస్టిస్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. నిరసనల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకూడదన్న లక్ష్యం కూడా ఉందని పేర్కొంది. అక్టోబర్ 13న జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా ప్రయత్నించడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ సందర్భంగా సోమవారం వరకూ తమకు విధించిన జ్యుడీషియల్ కస్టడీని బుధవారం వరకూ మళ్లీ పొడిగించడాన్ని దాస్, రాంకా కోర్టులో సవాలు చేశారు. పిటిషన్లపై విచారణ సమయంలో న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. జంతర్‌మంతర్ నిరసనలకు వేదిక కాదని ప్రభుత్వం ప్రకటించాక అక్కడకు దాస్, రాంకా ఎందుకు వెళ్లాల్సి వచ్చిందని కోర్టు ప్రశ్నించింది. 'బారికేడ్ల ఏర్పాటు వెనుక ఒక లక్ష్యం ఉంది. మీరు వాటిని లెక్కచేయక ముందుకు వెళితే మిగతా వారూ అలాగే చేసే అవకాశం ఉంది. అలాంటి వారిని మీరు అదుపు చేయలేకపోవచ్చు' అని పేర్కొంది. 'ఇలాంటి పరిస్థితులను మనం విదేశాల్లో చూస్తున్నాము. మొదట విద్యార్థుల సారథ్యంలో మొదలైన నిరసనలు చివరకు తీవ్ర రూపం దాల్చాయి. భవనాలకు నిప్పు పెట్టడాలు, షాపుల్లో లూటీలు జరుగుతున్నాయి. ఇలాంటివి జరగకుండా ఉండేందుకే పోలీసు అనుమతులు ఉన్నాయి. వేరెవరైనా ఈ నిరసనల్లో చేరి మీ పేరు చెడగొట్టకుండా ఉండేందుకు పోలీసుల అనుమతులు ఉపయోగపడతాయి' అని కోర్టు పేర్కొంది. ఇక డీనోటిఫై చేసిన ప్రాంతంలో నిరసన చేపట్టిన వారిపై ఏ స్థాయిలో చర్యలు తీసుకోవాలనే అంశాన్ని తదుపరి పరిశీలిస్తామని కూడా కోర్టు తెలిపింది. ఈ సందర్భంగా దాస్, రాంకాల వయస్సులను అడిగి తెలుసుకున్న న్యాయస్థానం ఏయే వయసుల వారిని జెన్ జీ, మిలీనియర్స్‌గా పిలుస్తారని సరదాగా ప్రశ్నించింది.

# తొందరలో భారత్‌తో ట్రేడ్ డీల్ ఖరారు!

## అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడి



అతి త్వరలో భారత్‌తో ట్రేడ్ డీల్ ఖరారయ్యే అవకాశం ఉందని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో తెలిపారు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు సుంకాల నుంచి మినహాయింపులు ఇచ్చినట్టు తెలిపారు. ట్రేడ్ డీల్‌తో పాటూ పలు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని ట్రంప్ మినహాయింపులు ఇచ్చారని చెప్పారు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై 100 శాతం వరకూ సుంకాలు విధించేందుకు యూఎస్ ఇటీవల లిండ్సే ఓ గ్రాహం చట్టాన్ని తెచ్చిన విషయం తెలిసిందే. రష్యాను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ఈ చట్టాన్ని రూపొందించింది. ఈ సుంకాల నుంచి భారత్, చైనాలకు 60 రోజుల పాటు ట్రంప్ ఇటీవల మినహాయింపును ఇచ్చారు. ఈ అంశంపై మార్కో రూబియో తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఒక్కో దేశాన్ని పలు రకాల సంక్లిష్ట అంశాలు ప్రభావితం చేస్తుంటాయి. భౌగోళిక అంశాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. కొన్ని దేశాలకు వివిధ మార్గాల్లో చమురు సేకరణ సాధ్యం కాకపోవచ్చు. అంతమాత్రానికే మినహాయింపు ఇవ్వాలని కాదు కానీ విదేశాంగ విధానంలో ఇలాంటి అనేక అంశాల మధ్య సమతౌల్యం ఉండేలా నిర్ణయాలు తీసుకోవాలి. భారత్‌తో ట్రేడ్ డీల్‌ను ఖరారు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాము. ఇది చివరి దశలో ఉంది. ఈ అంశాన్నీ పరిగణనలోకి తీసుకునే అధ్యక్షుడు జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారు' అని మంత్రి రూబియో వివరణ ఇచ్చారు. ఈ అంశంపై అంతకుముందు కూడా మంత్రి రూబియో మాట్లాడుతూ రష్యా చమురు దిగుమతులను తగ్గించేందుకు భారత్ ఇప్పటికే స్వచ్ఛందంగా చర్యలు తీసుకుందని అన్నారు. ఇతర వనరుల వైపు మళ్లుతోందని చెప్పారు. కానీ ఒక్క రోజులో రష్యా చమురు దిగుమతులకు ఫుల్ స్టాప్ పెట్టడం సాధ్యం కాదని అన్నారు.





# బంగారు గని కూలి 14 మంది దుర్మరణం

## నైరుతి కొలంబియాలో విషాదం

నైరుతి కొలంబియాలో విషాదం చోటుచేసుకుంది. శాంటా బార్బరా డి ఇస్కువాండే మునిసిపాలిటీ పరిధిలోని చంబేరో సెక్టార్‌లో బంగారు గని కూలిపోయి 14 మంది చనిపోయారు. ఈ విషయాన్ని స్థానిక అధికారులు సోమవారం తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని అధికారులు, పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గనిలో ఇరుక్కున్న వారిని బయటకు తీశారు. గాయపడిన ఏడుగురిని ఆసుపత్రికి తరలించారు. 12 నుంచి 15 మంది ఆచూకీ తెలియరాలేదని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. శాంటా బార్బరా డి ఇస్కువాండే దట్టమైన అడవుల్లో ఉండడంతో కమ్యూనికేషన్‌కు ఇబ్బంది కలుగుతోందని చెప్పారు. బంగారు గనిని అక్రమంగా నిర్వహిస్తున్నారని, కొలంబియాలోని గ్రామీణ ప్రాంతాల్లో అనుమతులు లేకుండా గనులు నిర్వహించడం సర్వసాధారణంగా మారిందని వెల్లడించారు. అలాంటి చోట్ల సరైన భద్రతాపరమైన మౌలిక సౌకర్యాలు ఉండవని, దీంతో తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రమాదం జరిగినా కూడా ప్రాణాలు కాపాడేందుకే ప్రాధాన్యం ఇస్తామని అధికారులు చెప్పారు. కాగా.. నారినో కొలంబియాలోని పోలికార్పా మునిసిపాలిటీలో ఈ ఏడాది ఆగస్టు 13వ తేదీన కూడా ఇలాంటి ప్రమాదమే సంభవించింది. ఆ ప్రమాదంలో 13 మంది చనిపోయారు.

# అమెరికాలోని ఇద్దరు భారతీయులపై కేసులు

## గరిష్ఠంగా 5 ఏళ్ల వరకూ జైలు శిక్ష పడే అవకాశం

ఎన్నికల్లో మోసాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో అమెరికాలోని ఇద్దరు భారతీయులపై కేసులు నమోదయ్యాయి. కాలిఫోర్నియాలో తాజాగా ఈ ఘటన వెలుగు చూసింది. గ్రీన్‌కార్డుదారులైన అమన్‌దీప్ కౌర్ (30), కమలేశ్ నవనీత్‌లాల్ షా (63)లపై ఈ కేసులు నమోదు చేశారు. రాంచో పాలోస్ వెర్డీస్‌కు చెందిన అమన్‌దీప్ కౌర్, శాక్రమెంటోలో ఉంటున్న కమలేశ్ యూఎస్ పౌరులు కాకపోయినప్పటికీ నిబంధనలను ఉల్లంఘించి తమ పేర్లను నమోదు చేసుకుని ఓటు వేశారని అధికారులు చెప్పారు. అమెరికా న్యాయ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, అమన్‌దీప్ కౌర్ పౌరసత్వం కోసం ప్రయత్నిస్తున్నారు. 2022 డిసెంబర్‌లో ఆమె తన పేరును ఓటర్‌గా నమోదు చేసుకున్నారు. 2024 నవంబర్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఓటు వేశారు. కమలేశ్ కూడా 2024 నవంబర్‌లో తన పేరు రిజిస్టర్ చేసుకుని అధ్యక్ష ఎన్నికల్లో ఓటు వేశారు. కాలిఫోర్నియాలో సోమవారం ఉదయం పోలీసులు రెయిడ్స్ నిర్వహించి 11 మంది విదేశీయులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన వారిలో అమన్‌దీప్, కమలేశ్ ఉన్నారా? లేదా? అనేది ఇంకా తెలియరాలేదు. ఈ కేసుల్లో గరిష్ఠంగా 5 ఏళ్ల వరకూ జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

# యుద్ధం ముగింపునకు జెలెన్‌స్కీతో సంధి పొసగదు

## ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు




అమెరికా ఉక్రెయిన్‌కు చాలా సహాయం చేసిందని, ప్రతిగా తమకు ఏమీ లభించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే విషయంలో ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీపై విమర్శలు చేశారు. యుద్ధాన్ని ముగించేందుకు జెలెన్‌స్కీ కాకుండా మరొకరు చర్చలు జరిపితే బాగుంటుందని వ్యాఖ్యానించారు. రష్యాతో యుద్ధాన్ని ముగించే విషయంలో జెలెన్‌స్కీ వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఎప్పుడో ముగిసి ఉండాల్సిందని, తన సూచనలను జెలెన్‌స్కీ వినివుంటే మరింత మెరుగైన ఒప్పందం కుదిరేదని ట్రంప్ అన్నారు. 'ఉక్రెయిన్ తరపున చర్చలు జరిపేందుకు మరొకరు ముందుకు రావాల్సిన సమయం వచ్చిందని నేను భావిస్తున్నాను. యుద్ధం కారణంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఉక్రెయిన్ తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటోంది' అని ట్రంప్ పేర్కొన్నారు. జెలెన్‌స్కీ యుద్ధాన్ని ఆపేందుకు తగిన విధంగా వ్యవహరించడం లేదని ట్రంప్ ఆరోపించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో కలిసి చర్చలు జరిపే అంశంపైనా ట్రంప్ స్పందించారు. అలాంటి సమావేశానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధంతో పాటు అణ్వాయుధాల నియంత్రణ, అణ్వాయుధ నిరాయుధీకరణ వంటి అంశాలపై చర్చించవచ్చని సూచించారు. జెలెన్‌స్కీ హాజరుకాకపోయినా యుద్ధాన్ని ముగించేందుకు తాను చేయగలిగిన ప్రయత్నాలన్నీ చేస్తానని ట్రంప్ పేర్కొన్నారు.

# మా దేశ భద్రత కోసమే వీసాల రద్దు

## అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ పైగట్ వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచీ ఇప్పటివరకూ దాదాపు 3 లక్షల వీసాలను రద్దు చేశామని ప్రభుత్వం తాజాగా ఓ ప్రకటనలో తెలిపింది. 2025 జనవరిలో ట్రంప్ రెండోసారి పాలనా పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. అయితే, వీసాల రద్దుపై ఈ ఏడాది ఆగస్టు 10న విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 2025 జనవరి, 2026 ఆగస్టు మధ్య కాలంలో 1.75 లక్షల వీసాలు రద్దైనట్టు అప్పట్లో పేర్కొంది. ఆ తరువాత రెండు మూడు నెలల వ్యవధిలోనే రద్దైన వీసాల సంఖ్య అమాంతం పెరిగి 3 లక్షలకు చేరుకుంది. అమెరికా చరిత్రలో మునుపెన్నడూ చూడని విధంగా ట్రంప్ సర్కారు వీసాల రద్దు వేగాన్ని పెంచిందని విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ పైగట్ అన్నారు. అమెరికాలో చట్టాలు ఉల్లంఘించే వారు, జాతీయ భద్రతకు ముప్పుగా మారిన వారు, మోసాలకు పాల్పడే విదేశీయులను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వలసల కట్టడికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ట్రంప్ ఇప్పటికే పలుమార్లు సమర్థించుకున్నారు. దేశ భద్రతకోసమే ఈ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.



# భారతీయులను బాధించడం నా అభిమతం కాదు

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వివరణ

హెచ్-1బీ వీసాలపై తాను చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మరోసారి సమర్థించుకున్నారు. అమెరికాలో పనిచేస్తున్న విదేశీ ఉద్యోగులను 'విదేశీ ఒప్పంద బానిసలు'గా అభివర్ణించిన వాన్స్ వివాదానికి తెరతీశారు. అయితే తన విమర్శలు ఉద్యోగులపై కాదని, వారిని నియమించుకుంటున్న కంపెనీలు, వీసా విధానంపైనేనని స్పష్టం చేశారు. తన వ్యాఖ్యల తీరు సరిగా లేకపోవచ్చు గానీ, ఉద్దేశం సరైనదేనని అన్నారు. తన భార్య ఉషా వాన్స్ తల్లిదండ్రులు దక్షిణ భారతదేశం నుంచి అమెరికాకు వలస వచ్చారని, వారంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు. అమెరికాలో జరిగిన ఓ టెలివిజన్ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వాన్స్ గత వ్యాఖ్యలపై ప్రశ్న ఎదురైంది. హెచ్-1బీ వీసాలపై పనిచేస్తున్న వారిని ఒప్పంద బానిసలుగా అభివర్ణించడం ద్వారా వలసదారులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఓ మహిళ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ మహిళ వ్యాఖ్యలపై వాన్స్ స్పందించారు. తన భార్య తల్లిదండ్రులు కూడా దక్షిణ భారత దేశం నుంచి వలస వచ్చిన వారేనని వాన్స్ తెలిపారు. తన వ్యాఖ్యల తీరు సరైన విధంగా లేకపోయి ఉండవచ్చని వాన్స్ అంగీకరించారు. హెచ్-1బీ వీసాదారులను అవమానించడం తన ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. అమెరికాలోని కొన్ని కంపెనీలు స్థానికులను తొలగించి, విదేశీ ఉద్యోగులను నియమించుకుంటున్నాయని వాన్స్ ఆరోపించారు. అయితే దీనికి విదేశీ ఉద్యోగులు కారణం కాదని వాన్స్ అన్నారు. హెచ్-1బీ కార్యక్రమాన్ని దుర్వినియోగం చేసే కంపెనీలు, వీసా వ్యవస్థలోని లోపాలే స్థానికులకు ఉద్యోగులు రాకపోవడానికి కారణమని వాన్స్ వాదించారు.

## మెన్స్ షాట్‌పుట్‌లో సచిన్‌కు గోల్డ్




నగోయా: ఏషియన్ పారా గేమ్స్‌లో భారత్ విజృంభిస్తోంది. మెన్స్ షాట్‌పుట్ ఎఫ్46 ఈవెంట్‌లో ఇండియా పోడియం స్వీప్ చేసింది. ఆ ఈవెంట్‌కు చెందిన మూడు మెడల్స్ ఇండియన్ అథ్లెట్లకే దక్కాయి. మెన్స్ షాట్‌ఫుట్‌లో సచిన్ ఖిలారి, మొహమ్మద్ యాసిర్, పర్వీన్ .. వరుసగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. పారాలింపిక్ మెడలిస్ట్ సచిన్ ఏషియన్ గేమ్స్‌లో కొత్త రికార్డు క్రియేట్ చేశారు. షాట్‌ఫుట్‌ను 15.87 మీటర్ల దూరం విసిరి గేమ్స్‌లో కొత్త రికార్డు స్థాపించాడు. యాసిర్ 15.06 మీటర్లు, పర్వీన్ 14.94 మీటర్ల దూరం విసిరారు. పారిస్ పారాలింపిక్స్‌లో ఖిలారి సిల్వర్ మెడల్ గెలిచాడు. అయితే చైనాలో జరిగిన గత ఏషియన్ గేమ్స్‌లో గోల్డ్ కొట్టిన సచిన్ ఈసారి ఆ మెడల్‌ను డిఫెండ్ చేసుకున్నాడు. ఆరవ, ఏడవ అటెంప్ట్‌లో సచిన్ 15.87మీటర్ల దూరం విసిరి గేమ్స్ రికార్డు క్రియేట్ చేశాడు.

## ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి అమిత్ మిశ్రా




ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ మరో భారత మాజీ క్రికెటర్‌కు కీలక బాధ్యతలు అప్పగించింది. టీమిండియా మాజీ లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రాను జట్టు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమించింది. దీంతో ఐపీఎల్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఢిల్లీ జట్టుతోనే మిశ్రా కొత్త ఇన్నింగ్స్ మొదలుపెట్టనున్నాడు. 43 ఏళ్ల మిశ్రా 2025 సెప్టెంబర్‌లో అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. కోచ్‌గా ఐపీఎల్‌లో బాధ్యతలు చేపట్టడం అతడికి ఇదే తొలిసారి. ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేసిన వీడియోలో మిశ్రా మాట్లాడుతూ.. ఢిల్లీ జట్టుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు. 'ఐపీఎల్ తొలి సీజన్‌లో నేను ఢిల్లీ జట్టులోనే ఉన్నాను. ఇప్పుడు నా కోచింగ్ ప్రయాణాన్ని కూడా ఇదే జట్టుతో ప్రారంభిస్తుండటం చాలా సంతోషంగా ఉంది. ఇన్నేళ్లుగా ఎదురుచూస్తున్న విజయాన్ని ఢిల్లీ అభిమానులకు అందించేందుకు ప్రయత్నిస్తాం' అని మిశ్రా పేర్కొన్నాడు.

### కోచింగ్ బృందంలో కీలక మార్పులు

ఢిల్లీ క్యాపిటల్స్ కోచింగ్ బృందంలో ఇప్పటికే పలువురు మాజీ భారత క్రికెటర్లు చేరిన సంగతి తెలిసిందే. ప్రధాన కోచ్‌గా సౌరభ్ గంగూలీ బాధ్యతలు చేపట్టగా యువరాజ్ సింగ్ అసిస్టెంట్ కోచ్‌గాను, బ్యాటింగ్ కోచ్‌గాను వ్యవహరించనున్నాడు. ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా చమిందా వాస్ కూడా జట్టుతో కలిసి పనిచేయనున్నాడు.

# టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్ విడుదల..



క్రికెట్ ప్రియులకు అదిరిపోయ్ గుడ్ న్యూస్ ఒకటి వచ్చింది. మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్-2027కు సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ బుధవారం ప్రకటించింది. 2027 జనవరి 21 నుంచి ఫిబ్రవరి 6 వరకు బంగ్లాదేశ్, నేపాల్ వేదికలుగా ఈ మెగా టోర్నీ జరగనుంది. భారత్, పాకిస్థాన్ జట్లు వేర్వేరు గ్రూపుల్లో పోటీ పడుతున్నాయి. ఈ టోర్నీలో మొత్తం 16 జట్లు 41 మ్యాచ్‌ల్లో తలపడనున్నాయి.

టీమిండియా జనవరి 22న వెస్టిండీస్ మ్యాచ్‌తో టోర్నీని ప్రారంభించనుంది. ఆ తర్వాత జనవరి 24న నేపాల్‌తో, జనవరి 26న ఐర్లాండ్‌తో తలపడనుంది. మరోవైపు జనవరి 22న పాకిస్థాన్ తమ తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో ఆడనుంది. జనవరి 24న న్యూజిలాండ్‌తో, జనవరి 26న సమోవాను ఢీకొట్టనుంది. గ్రూప్ దశ మ్యాచ్‌లు జనవరి 26తో ముగుస్తాయి. అర్హత సాధించిన జట్లు సూపర్-6కు చేరుకుంటాయి. అక్కడి నుంచి రెండు గ్రూపుల్లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. ఫిబ్రవరి 4న చటోగ్రామ్‌లో సెమీ ఫైనల్స్ జరగనున్నాయి. సెమీఫైనల్స్‌కు ఫిబ్రవరి 5న, ఫైనల్‌కు ఫిబ్రవరి 7న రిజర్వ్ డే కేటాయించారు. ఫిబ్రవరి 6న తుది పోరు జరగనుంది. అలానే వచ్చే ఏడాది పురుషుల వన్డే ప్రపంచ కప్ కూడా జరగనుంది. సౌతాఫ్రికా, జింబాబ్వే సంయుక్తంగా ఈ మెగా టోర్నీని నిర్వహించున్నాయి.

# ఇండియాలో వరల్డ్ కప్ టోర్నీకి పాకిస్తాన్ దూరం

### జట్టు పర్యటనకు అనుతివ్వని పీసీబీ





ఇండియాలో జరగబోయే క్రికెట్ వరల్డ్ కప్ టోర్నీకి పాకిస్తాన్ జట్టు దూరంగా ఉండనుంది. ఈ టోర్నీలో పాకిస్తాన్ పాల్గొనడం లేదని ఆ దేశానికి చెందిన పీవీసీఏ (పాకిస్తాన్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్) వెల్లడించింది. ఈ మేరకు టోర్నీ నిర్వాహకులకు సమాచారం అందించింది. పాకిస్తాన్ క్రికెట్ జట్టు ఇండియాలో పాల్గొనేందుకు అనుమతి కోరుతూ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ).. ఆ దేశ విదేశాంగ శాఖకు విజ్ఞప్తి చేసింది. అయితే ఇండియాలో జరిగే టోర్నీలో పాల్గొనేందుకు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కి అనుమతివ్వడం లేదని పాక్ విదేశాంగ శాఖ మంత్రి, పీసీబీ చైర్మన్ మోసిన్ నక్వీ తెలిపారు. దీంతో పాక్ జట్టు ఈ పర్యటనకు రావడం లేదు. ఇండియాలో ఇంటర్నేషనల్ మాస్టర్స్ క్రికెట్ వరల్డ్ కప్ వచ్చే జనవరిలో జరగాల్సి ఉంది. ఇది 50 ఓవర్ల క్రికెట్. రెండేళ్లకోసారి ఈ టోర్నీ జరుగుతుంది. చివరగా గత ఏడాది శ్రీలంకలో ఈ టోర్నీ జరిగింది. ఈసారి ఇండియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఇండియా-పాకిస్తాన్ మధ్య క్రికెట్ మ్యాచుల నిర్వహణ అంశం ఇంకా సందిగ్ధంగానే ఉంది.

పాకిస్తాన్‌లో పర్యటించేందుకు భారత్ ఏమాత్రం సుముఖంగా లేదు. ఇదే సమయంలో పాకిస్తాన్ కూడా ఇండియా రావడానికి సిద్ధంగా లేదు. ఇరు జట్లూ తటస్థ వేదికలపై మాత్రమే మ్యాచ్‌లు ఆడుతున్నాయి. రాబోయే టోర్నీకి సంబంధించి పాకిస్తాన్ పర్యటించడం లేదని పీవీసీఏ చీఫ్ ఫవాద్ ఇజాజ్ తెలిపారు. ఇజాజ్ మాట్లాడుతూ.. ఈ టోర్నీలో పాల్గొనేందుకు పాకిస్తాన్ జట్టుకు వీసాలు మంజూరు చేస్తామని, ఉన్నతస్థాయి అదనపు భద్రత కల్పిస్తామని ఇండియా హామీ ఇచ్చిందని వెల్లడించారు. అయితే, తమ జట్టు ఇండియాలో పర్యటించేందుకు పాక్ ప్రభుత్వం అనుమతివ్వలేదని తెలిపారు.

దీంతో తమ జట్టు స్థానంలో మరో జట్టును తీసుకోవాల్సిందిగా టోర్నీ నిర్వాహకులకు సూచించినట్లు వివరించారు. క్రికెట్ టీంతోపాటు పాక్ హాకీ టీం కూడా ఇండియాలో పర్యటించేందుకు విముఖత వ్యక్తం చేసింది. హాకీకి సంబంధించి ఆసియన్ ఛాంపియన్స్ ట్రోఫీ ఇండియాలో జరగాల్సి ఉంది. ఈ నెల 27 నుంచి టోర్నీ ప్రారంభం కావాలి. అయితే, ఈ టోర్నీలో పాల్గొనడం లేదని పాకిస్తాన్ హాకీ సమాఖ్య తెలిపింది. దీంతో పాక్ స్థానంలో బంగ్లాదేశ్ జట్టుకు స్థానం కల్పిస్తూ టోర్నీ నిర్వహించేందుకు ఇండియా సిద్ధమైంది.

# నాలుగేళ్ల తర్వాత టీమిండియాలోకి భువనేశ్వర్





టీమిండియా సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను నాలుగేళ్ల తర్వాత మళ్లీ జట్టులోకి తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. భువనేశ్వర్ కుమార్ చివరిసారిగా 2022 నవంబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 అంత ర్జాతీయ మ్యాచ్‌లో భారత్ తరఫున ఆడాడు. ఆ తర్వాత జాతీయ జట్టుకు దూరమయ్యాడు. అయితే ఐపీఎల్‌లో నిలకడైన ప్రదర్శనతో మరోసారి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు అతడిని ఎంపిక చేశారు.

దాదాపు నాలుగేళ్ల తర్వాత భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకోవడంపై టీమిండియా టీ-20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పందించాడు. 'భువనేశ్వర్ కుమార్ జట్టుకు ఎంతో అనుభవాన్ని తీసుకొస్తాడు. ఇటీవల జట్టులోకి వచ్చిన బౌలర్లందరూ కొత్తవాళ్లే. ఒత్తిడి సమయంలో రాణించడం ఎలాగో వారికి పూర్తిగా తెలియదు. భువి వంటి సీనియర్ బౌలర్ జట్టులో ఉండటం ఎంతో ఉపయోగకరం. కొత్త బంతితో స్వింగ్ రాబట్టడంతో పాటు ఒత్తిడిలోనూ భువి అద్భుతంగా బౌలింగ్ చేయగలడు' అని అయ్యర్ పేర్కొన్నాడు.

భువనేశ్వర్ తిరిగి జట్టులోకి రావడంతో పోటీ పెరుగుతుందని శ్రేయస్ అయ్యర్ అన్నాడు. తుది జట్టులో ఎవరిని ఎంపిక చేయాలనే విషయంలో జట్టు యాజమాన్యానికి కొంత తలనొప్పి తప్పదన్నాడు. 'గత సీజన్లలో ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన జట్టులో అతడు కీలక ఆటగాడిగా ఉన్నాడు. టీ-20 ఫార్మాట్‌లో ఎలా ఆధిపత్యం ప్రదర్శించాలో భువనేశ్వర్‌కు మంచి అవగాహన ఉంది. అనుభవం, నైపుణ్యం కలిగిన బౌలర్ తిరిగి జట్టులోకి రావడం భారత బౌలింగ్ విభాగానికి బలాన్నిస్తుంది. అదే సమయంలో ఇతర బౌలర్లు కూడా తమ స్థానాలను నిలబెట్టుకోవాలంటే నిలకడగా రాణించాల్సి ఉంటుంది' అని అయ్యర్ సూచించాడు.

## వచ్చే ఏడాది వన్డే ప్రపంచ కప్‌లో రోహిత్-విరాట్ ఆడతారు



వచ్చే ఏడాది వన్డే ప్రపంచ కప్‌లో సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడటంపై స్పష్టత వచ్చేసింది. ఇప్పట వరకు "వారి ద్దరికి వయసు అడ్డంకిగా మారుతుందా?" అనే అను మానాలు ఉండేవి. అయితే తాజాగా బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ చేసిన వ్యాఖ్యలతో రో-కో ఆడటం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ స్టార్ ప్లేయర్లు ప్రస్తుతం న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ కోసం సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో మిథున్ మన్హాస్ మాట్లాడుతూ.. "నా ఉద్దేశం ప్రకారం ఏ ఆటగాడినైనా ఎంపిక చేసేందుకు ఫిట్‌నెస్, ఆట ప్రామాణికం. అంతే కానీ ఇక్కడ వయసుతో సంబంధమే లేదు. ఎవరైనా పూర్తిస్థాయిలో ఫిట్‌గా ఉండి, అద్భుతంగా ఆడుతూ భారత జట్టుకు విజయాలు అందిస్తుంటే వారిపై తప్పకుండా ఫోకస్ ఉంటుంది. ఆ ఆటగాళ్లను పక్కన పెట్టాలని ఎవరూ అనుకోరు" అని తెలిపారు.

**గిల్ కెప్టెన్సీకి సీనియర్ల అనుభవం అండ:** శుభ్‌మన్ గిల్‌కు నాయకత్వపరంగా అనుభవం ఉందని, ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌ను నడిపించాడని మిథున్ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత జట్టు సారథిగా ఉన్న గిల్‌కు వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అనుభవం తప్పకుండా హెల్ప్ అవుతుంది. జస్ప్రీత్ బుమ్రాను బౌలింగ్ కెప్టెన్‌గా అనుకుంటే, మరోకరు ఫీల్డింగ్‌ను ముందుండి నడిపిస్తారు. వారందరి సహకారంతోనే జట్టును గిల్ సమర్థంగా నడుపగలరని, చుట్టూ సీనియర్లు ఉండటం అతడికి కలిసొచ్చే అంశమని ఆయన వివరించారు.

## స్ప్రింటర్ సిమ్రన్ శర్మకు రెండో గోల్డ్ మెడల్




నగోయా: స్ప్రింటర్ సిమ్రన్ శర్మ... ఏషియన్ పారా గేమ్స్‌లో చరిత్ర సృష్టించింది. 100 మీటర్ల టీ12 ఈవెంట్‌లో స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. సిమ్రన్ కేవలం 12.02 సెకన్లలో టార్గెట్‌ను ఫినిష్ చేసింది. ప్రస్తుత ఏషియన్ గేమ్స్‌లో సిమ్రన్‌కు ఇది రెండో గోల్డ్ మెడల్. మంగళవారం 200 మీటర్ల టీ12 స్ప్రింట్ ఈవెంట్‌లోనూ సిమ్రన్‌కు స్వర్ణం దక్కిన విషయం తెలిసిందే. పారిస్‌లో జరిగిన పారాలింపిక్స్‌లో 100 మీటర్ల ఈవెంట్‌లో స్ప్రింటర్ సిమ్రన్ శర్మ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. బుధవారం జరిగిన ఈవెంట్‌లో ఇరానీ అథ్లెట్ హజర్ సఫర్‌జాదే కన్నా బెటర్‌గా పర్ఫార్మ్ చేసింది. ఇరానీ అథ్లెట్ 12.30 సెకన్లలో టార్గెట్ ఫినిష్ చేసింది. ఇండోనేషియాకు చెందిన నీ పుత్రి 12.51 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్యం గెలిచిన సిమ్రన్ ప్రస్తుతం కొత్త ట్రైనర్ శివం వద్ద శిక్షణ పొందుతోంది. డోపింగ్ ఉల్లంఘన కేసులో మాజీ కోచ్ ఉమర్ సైఫీని బ్యాన్ చేసిన విషయం తెలిసిందే.

# చైతన్య రథం సినిమా

గురువారం 22 అక్టోబరు 2026




## రజినీ సార్ వీరాభిమాని

**'జైలర్ 2' కోసం థియేటర్ మొత్తం బుక్ చేసుకున్న టీమిండియా ఓపెనర్ సంజు శాంసన్**



టీమిండియా ఓపెనర్ సంజు శాంసన్... తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కు వీరాభిమాని. తాజాగా 'జైలర్ 2' సినిమా చూసేందుకు ఆయన ఏకంగా థియేటర్ మొత్తాన్ని బుక్ చేసుకున్నారు. ఈ విషయాన్ని స్వయంగా సంజునే వెల్లడించారు. ఈ చిత్రం రిలీజ్ నాడు తాను సినిమా చూడలేకపోయానని ఆయన తెలిపారు. “నాకు రజినీ సర్ మూవీస్ చూడటం అంటే ఇష్టం. ఆయన తర్వాత ఏ సినిమా చేస్తారని ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తాను.

ఈసారి 'జైలర్ 2' చిత్రాన్ని చూడడంలో ఒక రోజు ఆలస్యమైంది. ఆయన సినిమాలను తొలిరోజే చూడటానికి వీలైనంత వరకు ప్రయత్నిస్తాను. నిన్న దిల్లీలో ఒక ఈవెంట్ కారణంగా చిత్రాన్ని చూడలేకపోయాను” అని సంజు వివరించారు. అయితే అదృష్టవశాత్తూ థియేటర్ మొత్తం బుక్ చేసుకొని తన భార్య, కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి చూసే అవకాశం దక్కిందని తెలిపారు. బిగ్‌స్క్రీన్‌పై రజినీ సర్‌ని చూసి చాలా సంబరపడ్డానని, తమ జట్టులో తమిళం వచ్చిన ప్రతి సపోర్టింగ్ స్టాఫ్ కూడా సినిమా చూసేందుకు వచ్చారని తన సంతోషాన్ని ఏమాత్రం దాచుకోకుండా పంచుకున్నారు. రజినీ ఫ్యాన్స్ ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా తమ ఆరాధ్య నటుడిపై అభిమానం వ్యక్తం చేయడంలో మాత్రం ఏమాత్రం వెనుకాడరని సంజు ఈ సంఘటన ద్వారా నిరూపించారు.

## ప్రియాంకా చోప్రా దసరా సంబరాలు



ప్రముఖ నటి ప్రియాంకా చోప్రా విజయదశమి పర్వదినాన్ని లాస్ ఎంజెల్స్‌లోని తన నివాసంలో సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. తన భర్త, హాలీవుడ్ నటుడు నిక్ జోనాస్, కుమార్తె మాలతీ మేరీ చోప్రా జోనాస్‌లతో కలిసి ఆమె పూజలు నిర్వహించారు. 'జై మాతా దీ' అని రాసి ఉన్న కండువాను ధరించిన చిన్నారి మాలతీ ఫొటోలను ప్రియాంకా చోప్రా ఇన్‌స్టాలో పంచుకున్నారు. దీనిపై అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ.. పండగ శుభాకాంక్షలు చెప్పారు.

## నయనతార 'మహాశక్తి' ట్రైలర్ విడుదల




లేడీ సూపర్‌స్టార్ నయనతార ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా భారీ చిత్రానికి సంబంధించి మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. సుందర్ సి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'మహాశక్తి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ సినిమాకు సంబంధించిన తెలుగు ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ పతాకంపై డాక్టర్ ఇషారి కె.గణేష్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా హిప్ హాప్ తమిళా సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో నయనతార అత్యంత శక్తివంతమైన, పవర్‌ఫుల్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను కట్టిపడేశారు. అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాపై భారీ అంచనాలను పెంచేలా ఉన్నాయి. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

## రావణుడిగా యశ్ శివ తాండవ సోత్రంతో బీభత్సం




నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'రామాయణం' నుంచి మేకర్స్ దసరా పర్వదినం సందర్భంగా ఒక పవర్‌ఫుల్ మ్యూజికల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో రాక్‌స్టార్ యశ్ అత్యంత శక్తివంతమైన రావణాసురుడి పాత్రలో నటిస్తుండగా... రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. తాజాగా విడుదలైన ఈ వీడియోలో యశ్ రావణుడి గెటప్‌లో కనిపిస్తూ తన ఇంటెన్స్ లుక్, భీకరమైన అభినయంతో అంచనాలను తారాస్థాయికి చేర్చారు. సుమారు రెండు నిమిషాల నిడివి గల ఈ వీడియోలో రావణుడి భక్తి, శివుడిపై అతనికి ఉన్న నిబద్ధతను ఎంతో గ్రాండ్‌గా చూపించారు. చేతిని కోసుకుని నుదుట త్రిపుండ్ర ధారణ చేయడం, శివుడి విగ్రహం ముందు హారతి ఇవ్వడం, ఆపై 'శివ తాండవస్తోత్రం' బ్యాక్‌గ్రౌండ్‌లో రావణుడు చేసే ఉగ్ర తాండవం ప్రేక్షకులను రోమాలు నిక్కబొడుచుకునేలా చేస్తున్నాయి. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా డాక్టర్ కుమార్స్ విశ్వాస్ సాహిత్యం సమకూర్చారు. హిందీ వెర్షన్‌కు విశాల్ దద్లానీ అద్భుతమైన గాత్రం అందించారు. రవి దూబే లక్ష్మణుడిగా నటిస్తున్న ఈ భారీ పౌరాణిక చిత్రం నవంబరు 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

## వైద్యులు రెస్ట్ తీసుకోమన్నారు: అమితాబ్



ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ 84 ఏళ్ల వయసులోనూ అలుపు లేకుండా శ్రమిస్తున్నారు. 'కౌన్ బనేగా కరోడ్‌పతి' తాజా సీజన్‌తో ప్రేక్షకులను అలరిస్తున్నారు. మరోవైపు 'ఎక్స్'లోనూ చురుగ్గా ఉంటూ తన భావాలను అభిమానులతో పంచుకుంటుంటారు. అయితే ఆయన తాజాగా తన ఆరోగ్యం గురించి చేసిన ఓ పోస్ట్ చర్చనీయాంశమైంది.

“నేను కోలుకోవడానికి కొన్ని రోజుల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. కాబట్టి నేను ఇక్కడ ఏమీ రాయలేకపోతున్నాను. అందుకు నన్ను క్షమించమని కోరుతున్నాను” అని అమితాబ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. దీంతో ఆయనకు ఏమైంది అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. కొంతకాలం క్రితం అమితాబ్ చేసిన కొన్ని పోస్టులను చూసి ఆయన ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతు న్నట్టు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది.

దీనికితోడు ఇటీవల 'కౌన్ బనేగా కరోడ్‌పతి' షూటింగ్‌లో కిందపడటంతో తన మోకాలికి గాయమైనట్లు ఆయన వెల్లడించారు. ఆ ఎపిసోడ్‌లో సీట్లో కూర్చొనే హోస్టింగ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించడానికి మోకాలి గాయమే కారణమన్న చర్చ జరుగుతోంది.

## దసరా కానుకగా కూతురి ఫొటో షేర్ చేసిన దీపికా-రణవీర్



బాలీవుడ్ స్టార్‌కపుల్ దీపికా పదుకొనే – రణవీర్ సింగ్ తమ అభిమానులకు దసరా పర్వదినం సందర్భంగా అదిరిపోయే సర్ప్రైజ్ ఇచ్చారు. తమ చిన్నారి రెండో కూతురి ఫొటోను షేర్ చేయడంతో పాటు ఆ పాప పేరు'దేవి' అని అధికారికంగా ప్రకటించారు. ఇప్పటికే ఈ దంపతులకు 'దువా' అనే మరో కూతురు ఉన్న విషయం తెలిసిందే. ప్రొఫెషనల్ లైఫ్ విష యానికి వస్తే దీపిక... షారుఖ్ ఖాన్ 'కింగ్' సినిమాతోపాటు అల్లు అర్జున్ సరసన 'రాకా' చిత్రంలో నటిస్తుండగా, రణవీర్ సింగ్ 'ధురంధర్' విజయాల జోరుతోపాటు కొత్తగా 'ప్రళయ్'అనే భారీయాక్షన్ ప్రాజెక్ట్‌ను లైన్‌లోపెట్టారు. అటు పర్సనల్ లైఫ్, ఇటు కెరీర్‌పరంగా ఈ టాలెంటెడ్ కపుల్ ఫుల్ హ్యాపీ మూమెంట్స్‌ను ఎంజాయ్ చేస్తున్నారు.